జాతీయ తెలుగు దినపత్రిక
# ప్రజాజ్యోతి
ప్రతి అక్షరం ప్రజల కోసం

WANTED
గత 15 సంవత్సరాలుగా ప్రజల మన్ననలు పొందుతూ ప్రజల సమస్యలే ధ్యేయంగా పోరాడుతున్న "ప్రజాజ్యోతి" జాతీయ దినపత్రికకు తెలంగాణ మరియు ఆంధ్రప్రదేశ్ వ్యాప్తంగా జిల్లా స్టాఫ్ రిపోర్టర్, నియోజకవర్గ ఇంఛార్జీలు మరియు మండల రిపోర్టర్లు కావలెను.
అనుభవం కలిగిన రిపోర్టర్లు మరియు చక్కటి వార్తలు రాయగలిగే కొత్తవారికి కూడా అవకాశం కల్పించబడును.
ప్రజాజ్యోతి
సంప్రదించవలసిన నెంబర్లు
9440231967, 7989694528

కృష్ణ మంగళవారం 19 మే 2026 సంపుటి : 01 సంచిక : 116 పేజీలు : 12 వెల : 4/- PRGI No. APTEL/26/A0119,
విక్రం సంవత్సరం - పింగళ 2081, ఆషాఢము 3 ఇండియన్ సివిల్ క్యాలెండర్ - 1946, ఆషాఢము 17 పూర్ణిమంతా - 2081, ఆషాఢము 16 అమాంత - 2081, ఆషాఢము 3 తిథి శుక్లపక్షం తదియ నక్షత్రం పుష్యమి
Published from KRISHNA, GUNTOORU, VIJAYAWADA, VISHAKAPATANAM, TIRUPATHI http://www.prajajyothinews.com Mail: prajajyothidaily@gmail.com

## సీజన్ ఆలస్యం కాకుండా కాల్వలకు
# నీటి విడుదల



- 2027 ఏప్రిల్ నాటికి పోలవరం నిర్వాసితుల తరలింపు పూర్తి
- ఇరిగేషన్ క్యాలెండర్ లో మరో 11 ప్రాజెక్టులకు ప్రాధాన్యత
- గత పాలకుల నిర్వాకం వల్ల నిర్వీర్యమైన లిఫ్ట్ స్కీంలు
- జలవనరుల శాఖపై సమీక్షలో సీఎం చంద్రబాబు

**అమరావతి**

సీజన్ ఆలస్యం కాకుండా కాల్వలకు వెంటనే నీటిని విడుదల చేయాలని సీఎం చంద్రబాబు నాయుడు అధికారులను ఆదేశించారు. సోమవారం రాష్ట్ర సచివాలయంలో పోలవరం సహా రాష్ట్రంలోని సాగునీటి ప్రాజెక్టులపై ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు సమీక్షించారు. దీంట్లో భాగంగా ఇరిగేషన్ క్యాలెండర్ అంశంపై చర్చించారు. ఈ సందర్భంగా సీఎం చంద్రబాబు మాట్లాడుతూ.. ఇరిగేషన్ క్యాలెండర్ ప్రకారం ప్రాజెక్టుల నిర్మాణం, శంకుస్థాపనలు చేపట్టేలా చూడాలి. ఇటీవల జరిగిన కలెక్టర్ల కాన్ఫరెన్సులో 25 ఇరిగేషన్ ప్రాజెక్టులతో ఇరిగేషన్ క్యాలెండర్ ను సీఎం చంద్రబాబు - మిగతా3లో



## పశ్చిమ బెంగాల్ సీఎం సువేందు కీలక నిర్ణయం

- ఇకపై ఇమామ్‌లు, ముయజ్జిన్‌లు, ఆలయ పూజారులకు ఇచ్చే నెలవారీ గౌరవ వేతనం నిలిపివేయాలని కేబినెట్ మీటింగ్‌లో నిర్ణయం
- రాష్ట్రంలో మతపరమైన ప్రోత్సాహకాల్ని నిలిపివేస్తున్నట్లు ప్రకటన



## ఇంధనం మంటలు..
# రోడ్డెక్కిన వైసీపీ శ్రేణులు

- మోసకారి చంద్రబాబు
- పెట్రోల్, డీజిల్ ధరల పెంపుపై రాష్ట్ర వ్యాప్తంగా నిరసన

**అమరావతి**

పెట్రోల్, డీజిల్ ధరల పెంపును నిరసిస్తూ వైస్సార్‌సీపీ శ్రేణులు సోమవారం రాష్ట్ర వ్యాప్తంగా భగ్గుమన్నారు. అన్ని జిల్లాలు, మండల కేంద్రాల్లో పెద్ద ఎత్తున వైసీసీ నాయకులు, కార్యకర్తలు రోడ్డుపైకి వచ్చి భారీ నిరసన కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ ఎన్నికల ముందు సూపర్ సిక్స్ హామీలతో పాటు పెట్రోల్, - మిగతా3లో



## రోడ్లపై నమాజ్ వద్దు..

- ముస్లింలు జనాభాను నియంత్రించుకోవాలి..
- రోడ్లపై ప్రజలు వెళ్లకుండా అడ్డుకునే హక్కు ఎవరికైనా ఉందా..?
- ప్రభుత్వ నిబంధన అంటే.. అది చట్టమే.
- యూపీ సీఎం యోగి సంచలన వ్యాఖ్యలు



## అంతర్జాతీయ తీవ్రవాదాన్ని అంతం చేయాలి

- సైనిక ఘర్షణలతో యుద్ధాలకు పరిష్కారం లభించదు
- చర్చలతోనే శాంతి స్థాపన.. నార్వేలో ప్రధాని మోదీ వ్యాఖ్య
- రష్యా-ఉక్రెయిన్, మిడిల్ ఈస్ట్ యుద్ధాల్ని చర్చలు, దౌత్యమార్గాల ద్వారా ఆపాలి

## సింహాల రక్షణకూ 'ఏఐ'




- గిర్ అడవుల్లో పైలట్ ప్రాజెక్టు
- ఏఐ కమాండ్ కంట్రోల్ సెంటర్ ఎలా పనిచేస్తుంది
- ఎక్కడికక్కడ సీసీటీవీ కెమెరాలు, స్పీడ్ డిస్‌ప్లేల ఏర్పాటు
- వాహనాల వేగ పరిమితి గంటకు 30 కి.మీ మాత్రమే
- అతివేగంతో దూసుకెళ్తే, కమాండ్ కంట్రోల్ సెంటరుకు అలర్ట్
- రైల్వే ట్రాక్‌పై సింహం అడుగుపెట్టగానే అలర్ట్

## వేటకు విరామం..
# గంగపుత్రులకు సర్కారు సాయం

- ఒక్కో కుటుంబానికి రూ. 20 వేలు
- కావాలిలో రేపు 1.30 లక్షల కుటుంబాలకు నిధులు విడుదల చేయనున్న సీఎం చంద్రబాబు



**అమరావతి**

వేట నిషేధ కాలంలో ఇబ్బందులు ఎదుర్కోకుండా మత్స్యకారులను ఆదుకునేందుకు అమలు చేస్తోన్న 'మత్స్యకారుల సేవలో' పథకం కింద రెండో ఏడాది ఆర్థిక సాయం అందించేందుకు ప్రభుత్వం అన్ని చర్యలు తీసుకుంది. ఇందులో భాగంగానే - మిగతా3లో

## కేరళ సీఎంగా వీడీ సతీశన్ ప్రమాణ స్వీకారం

- ఖర్గే, రాహుల్, రేవంత్ హాజరు
- కేరళలో కొలువుదీరిన యూడీఎఫ్ ప్రభుత్వం
- ముఖ్యమంత్రిగా వీడీ సతీశన్ ప్రమాణ స్వీకారం
- 20మంది మంత్రులతో ప్రమాణ స్వీకారం చేయించిన గవర్నర్





## చైనాలో భూకంపం..

- రిక్టర్ స్కేలుపై 5.2 తీవ్రత నమోదు
- ఈ భూకంపం మూలంగా జరిగిన ప్రమాదాల్లో ఇద్దరు మృతి
- భూకంపం నేపథ్యంలో రవాణాకు అంతరాయం

# ఎల్‌నినో ప్రభావాన్ని ఎదుర్కొంటాం!

- ఖరీఫ్‌కు వ్యవసాయ పూర్తి సన్నద్ధత
- రైతులకు ప్రత్యేక యూరియా కార్డుల విధానం
- వ్యవసాయ శాఖ మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు



**అమరావతి**

ఎల్‌నినో ప్రభావాన్ని ఎందుర్కొనేందుకు వ్యవసాయ శాఖ పూర్తి సన్నద్ధంగా ఉందని ఆ శాఖ మంత్రి కిజరాపు అచ్చెన్నాయుడు వెల్లడించారు. ఖరీఫ్--2026 సీజన్‌ను సమర్థవంతంగా ఎదుర్కొనేందుకు అన్ని చర్యలు తీసుకున్నట్లు వెల్లడించారు. సోమవారం అమరావతిలోని సచివాలయంలో వ్యవసాయ శాఖ ఉన్నతాధికారులు, జేడీలు, జిల్లా వ్యవసాయ అధికారులతో మంత్రి వర్చువల్ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ.. ఎల్‌నినో పరిస్థితుల ప్రభావాన్ని దష్టిలో ఉంచుకుని రైతులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా సమగ్ర ముందస్తు ప్రణాళికలను అమలు చేస్తున్నట్లు ఆయన పేర్కొన్నారు. ఈ సందర్భంగా విత్తనాలు, ఎరువులు, పంటల వ్యూహంపై కీలక సూచనలు చేశారు. రాష్ట్రవ్యాప్తంగా విత్తనాలు, ఎరువులు పూర్తి స్థాయిలో అందుబాటులో ఉన్నాయని - మిగతా3లో

## నీట్ పేపర్ లీక్‌పై పార్లమెంటరీ కమిటీ కీలక నిర్ణయం

- నేషనల్ టెస్టింగ్ ఏజెన్సీలో సంస్కరణల అమలుతో పాటు పేపర్ లీక్ కేసును సమీక్షించాలని నిర్ణయం
- నీట్ ప్రశ్నపత్రం లీక్, కేసు దర్యాప్తు వివరాలు ఇవ్వాలన్న కమిటీ,
- ఛైర్‌పర్సన్ ప్రదీప్ కుమార్ జోషి సహా ఇతర ఉన్నతాధికారులకు కమిటీ నోటీసులు జారీ



# నీట్ పేపర్ లీక్‌పై పార్లమెంటరీ కమిటీ కీలక నిర్ణయం

నీట్ యూజీ 2026 పేపర్ లీక్‌పై పార్లమెంటరీ కమిటీ కీలక నిర్ణయం తీసుకుంది. నేషనల్ టెస్టింగ్ ఏజెన్సీ లో సంస్కరణల అమలుతో పాటు పేపర్ లీక్ కేసును సమీక్షించాలని పార్లమెంటరీ కమిటీ నిర్ణయించింది. ఈ మేరకు చర్చల కోసం నీట్ ఛైర్‌పర్సన్ ప్రదీప్ కుమార్ జోషి సహా ఇతర ఉన్నతాధికారులకు కమిటీ నోటీసులు జారీ చేసింది. నీట్ ప్రశ్నపత్రం లీక్, కేసు దర్యాప్తు వివరాలు ఇవ్వాలన్న కమిటీ, ఈనెల 21న కమిటీ ముందు విచారణకు హాజరుకావాలని ఆదేశించింది. విద్య, మహిళలు, పిల్లలు, యువత, క్రీడలకు సంబంధించిన పార్లమెంటరీ స్థాయీ సంఘం ఈ నిర్ణయం తీసుకుంది. నీట్ పేపర్ లీక్, చీూ సంస్కరణలపై మే 21న విద్యా మంత్రిత్వ శాఖలోని ఉన్నత అధికారుల నుంచి అభిప్రాయాలను సేకరించనున్నట్లు రాజ్యసభ ఒక ప్రకటన విడుదల చేసింది. చీూ సంస్కరణలపై కె. రాధాకృష్ణన్ కమిటీ నివేదిక అమలును సమీక్షించడం, అలాగే నీట్ యూజీ పేపర్ లీక్ కేసు దర్యాప్తు పురోగతిని తెలుసుకోవడం ఈ సమావేశ అజెండాలో ఉన్నాయి. ఇంకా విద్యారంగంపై కృత్రిమ మేధస్సు ప్రభావం, విద్యార్థుల ఉపాధి అవకాశాలను మెరుగుపరిచే వ్యూహాలపై కూడా ఈ కమిటీ చర్చించనుంది. ఈ చర్చల కోసం ఆంత్రోపిక్ ఇండియా, ప్రథమ్, ఐఐటీ కాన్పుర్, ఇన్ఫోసిస్, ఐఐటీ మద్రాస్‌కు చెందిన ప్రతినిధులు ఉన్నారు. కాగా, ఈ కమిటీకి కాంగ్రెస్ నేత దిగ్విజయ్ సింగ్ నేతృత్వం వహిస్తున్నారు.




### ఇతర అంశాలపైనా చర్చించనున్న కమిటీ

ఇదిలా ఉండగా, మరొక ప్రత్యేక సమావేశంలో అలీగఢ్ ముస్లిం యూనివర్సిటీ ఉపకులపతి, మైనారిటీ విద్యా సంస్థల జాతీయ కమిషన్ ఛైర్‌పర్సన్‌తోనూ కమిటీ చర్చలు జరపనుంది. రిజర్వేషన్ల అమలు, ఖాళీలు, జాతీయ విద్యా విధానం వంటి వివిధ అంశాలపై ఈ చర్చలు సాగనున్నాయి. ఈ కమిటీ తన 379వ నివేదికపైనా చర్చించనుంది. ఇందులో మహిళా, శిశు అభివృద్ధి మంత్రిత్వ శాఖకు సంబంధించిన 365వ నివేదికలోని సిఫార్సుల అమలుకు సంబంధించి ప్రభుత్వం తీసుకున్న చర్యలు ఉన్నాయి. అంతేకాకుండా, 'జాతీయ ఉపాధ్యాయ విద్యా మండలి' పనితీరు సమీక్ష, చీజ్రూ 2020 కింద చేపట్టిన ఉపాధ్యాయ శిక్షణ కార్యక్రమాలపై రూపొందించిన 368వ నివేదికలోని సిఫార్సుల అమలుకు సంబంధించి తీసుకున్న చర్యలపై రూపొందించిన 380వ నివేదికను కూడా ఈ కమిటీ పరిశీలించనుంది.

### మరో నిందితుడు అరెస్టు

మరోవైపు నీట్ పేపర్ లీక్ వ్యవహారంలో మరొకరిని అరెస్టు చేశారు. మహారాష్ట్రలోని లాతూర్‌లో రేణుకై కెమిస్ట్రీ క్లాసెస్ ఫౌండర్ శివరాజ్ రఘునాథ్‌ను సీబీఐ అధికారులు అరెస్టు చేశారు. ప్రశ్నపత్రం లీకేజీ, దానిని ఇతరులకు చేరవేసిన ముఠాలో శివరాజ్ సభ్యుడని దర్యాప్తులో భాగంగా అధికారులు గుర్తించారు. ఈ క్రమంలో జరిపిన సోదాల్లో భాగంగా అతడి ఫోన్‌లో లీక్ అయిన ప్రశ్నపత్రం కనిపించడంతో అతడిని అరెస్టు చేసినట్లు చెప్పారు. అనంతరం అతడిని కోర్టులో హాజరుపర్చగా 9 రోజుల కస్టడీ విధించింది. నీట్ యూజీ పరీక్ష నిర్వహణలో అవకతవకలు జరిగాయన్న ఆరోపణల నేపథ్యంలో మే 3న జరిగిన ఎగ్జామ్‌ను చీూ రద్దు చేసింది. ఈ క్రమంలోనే నీట్ యూజీ రీ ఎగ్జామ్‌ను జూన్ 21న నిర్వహిస్తామని కేంద్ర విద్యా శాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ వెల్లడించారు. వచ్చే ఏడాది నుంచి ఈ వైద్య ప్రవేశ పరీక్ష కంప్యూటర్ ఆధారిత విధానంలో జరుగుతుందని చెప్పారు. దాదాపు 23 లక్షల మంది అభ్యర్థులు ఈ పరీక్షకు నమోదు చేసుకున్నారు.

# కేరళ సీఎంగా వీడీ సతీశన్ ప్రమాణ స్వీకారం

కేరళలో కాంగ్రెస్ సారథ్యంలోని యూడీఎఫ్ ప్రభుత్వం కొలువుదీరింది. తిరువనంతపురంలోని సెంట్రల్ స్టేడియంలో కేరళ 13వ సీఎంగా వీడీ సతీశన్? సోమవారం ప్రమాణం స్వీకారం చేశారు. ఆయనతో గవర్నర్ ఆర్లేకర్ ప్రమాణం చేయించారు. అయితే సతీశన్ ప్రమాణ స్వీకారోత్సవానికి ఏఐసీసీ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే, రాహుల్ గాంధీ, ప్రియాంకాగాంధీ, కాంగ్రెస్ సీనియర్ నేతలు హాజరయ్యారు. కేరళ మాజీ ముఖ్యమంత్రి పినరయి విజయన్ కూడా వచ్చారు. కర్ణాటక సీఎం సిద్ధరామయ్య, డిప్యూటీ సీఎం డీకే శివకుమార్, తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డి, హిమాచల్ ప్రదేశ్ ముఖ్యమంత్రి సుఖ్విందర్ సింగ్ హాజరయ్యారు.



### 20 మంది మంత్రులు ప్రమాణం

సతీశన్‌తో పాటు 20 మంది ఎమ్మెల్యేలను గవర్నర్ రాజేంద్ర ఆర్లేకర్ మంత్రులుగా ప్రమాణం చేయించారు. వారిలో 14 మంది తొలిసారిగా మంత్రులుగా బాధ్యతలు చేపట్టారు. ఆదివారం యూడీఎఫ్ కూటమి పార్టీలతో చర్చల అనంతరం 20 మందికి మంత్రి పదవులను ఖరారు చేశారు. కాంగ్రెస్ సీనియర్ నేతలు రమేశ్ చెన్నితాల, కే మురళీధరన్, ఎపీ అనిల్ కుమార్, సన్నీ జోసెఫ్‌తో పాటు ఐయూఎంఎల్‌కు చెందిన పీకే కున్హాల్ కుట్టి, ఎన్ శంషుద్దీన్, కట్టుఎం షాజీ, పీకట్టు బషీర్, వీఇ అబ్దుల్ గఫూర్ ఉన్నారు. టీ రాధాకృష్ణన్ స్పీకర్‌గా, షనిమోల్ ఉస్మాన్ (మహిళ) డిప్యూటీ స్పీకర్‌గా వ్యవహరించనున్నారు.

### 11 రోజుల తర్వాత సీఎంగా సతీశన్ పేరు

అసెంబ్లీ ఎన్నికల ఫలితాలు వచ్చిన తర్వాత కేరళ ముఖ్యమంత్రి ఎవరనే దానిపై ఉత్కంఠ నడిచింది. కేసీ వేణుగోపాల్, సతీశన్ మధ్య హోరాహోరీ పోటీ నెలకొంది. దాదాపు 10 రోజులు పాటు మల్లగుల్లాలు, చర్చలు జరిగాయి. మే 14న కాంగ్రెస్ అధిష్ఠానం కేరళ ముఖ్యమంత్రిగా వీడీ సతీశన్ పేరును అధికారికంగా ప్రకటించింది. మే 7న తిరువనంతపురంలో జరిగిన కాంగ్రెస్ శాసనసభ పక్ష సమావేశంలో రాష్ట్రంలో సీఎల్పీకి కొత్త నాయకుడిని నియమించేందుకు కాంగ్రెస్ అధ్యక్షుడు మల్లిఖార్జున ఖర్గేకు పూర్తి అధికారం ఇవ్వాలని ఏకగ్రీవంగా తీర్మానించింది. దీనికి అనుగుణంగా కొత్తగా ఎన్నికైన ఎమ్మెల్యేలు, ఎంపీలతో సహా అనేక ఇతర నాయకులతో సమావేశమైన ఏఐసీసీ పరిశీలకులతో కాంగ్రెస్ అధ్యక్షుడు, సోనియా గాంధీ, లోక్‌సభ ప్రతిపక్ష నాయకుడు రాహుల్ గాంధీ విస్తృత చర్చలు జరిపారు. ఈ చర్చలన్నింటి ఆధారంగా వీడీ సతీశన్‌ను సీఎల్పీ నాయకుడిగా నియమించాలని నిర్ణయించారు.

### న్యాయవాది టు సీఎం

కొచ్చి సమీప నెట్టూర్‌లో 1964లో వీడీ సతీశన్ జన్మించారు. వృత్తిరీత్యా న్యాయవాది. పదేళ్లు కేరళ హైకోర్టులో న్యాయవాదిగా ప్రాక్టీస్ చేశారు. సామాజిక కార్యకర్తగానూ పేరొందారు. కేరళ విద్యార్థి విభాగం కేఎస్‌యూతో ఆయన రాజకీయ ప్రస్థానం మొదలైంది. 2001 నుంచి పరావుర్ అసెంబ్లీ నియోజకవర్గానికి ఎమ్మెల్యేగా ప్రాతినిధ్యం వహిస్తున్నారు. గత ఐదేళ్లుగా కేరళ అసెంబ్లీలో ప్రతిపక్ష నేతగా ఉన్నారు. ప్రతిపక్ష నేతగా పినరయి విజయన్ ప్రభుత్వంపై రాజీలేని పోరాటం చేశారు. కేరళ ముఖ్యమంత్రి పదవికి ముగ్గురు సీనియర్ నేతలు తీవ్రంగా పోటీ పడినప్పటికీ చివరకు సతీశన్ వైపే కాంగ్రెస్ అధిష్ఠానం మొగ్గుచూపింది. పదేళ్లుగా కేరళలో అధికారానికి దూరమైన పార్టీని విస్తృత ప్రజాబాహుళ్యం మద్దతుతో గెలిపించడంలో సతీశన్ కీలక పాత్ర పోషించారు. విపక్షనేతగా సమర్థంగా పనిచేయడంతో పాటు వామపక్షాల ఆధిపత్యానికి గండికొట్టారు. ఇటీవల జరిగిన కేరళ అసెంబ్లీ ఎన్నికల్లో కాంగ్రెస్ నేతృత్వంలోని యూడీఎఫ్ కూటమి 140 స్థానాలకు గాను 102 స్థానాల్లో అఖండ విజయం సాధించి, మూడింట రెండు వంతుల మెజారిటీని సొంతం చేసుకుంది. ఇందులో కాంగ్రెస్ 63 స్థానాలు గెలుచుకోగా, మిత్రపక్షాలైన ఇండియన్ యూనియన్ ముస్లిం లీగ్ ఐయూఎంఎల్ 22, కేరళ కాంగ్రెస్ 8, ఆర్ఎస్‌పీ 3 స్థానాల్లో విజయం సాధించాయి.

## అంతర్జాతీయ తీవ్రవాదాన్ని అంతం చేయాలి

సైనిక ఘర్షణలతో యుద్ధాలకు పరిష్కారం లభించదని, శాంతి ఏర్పడబోదని ప్రధాని మోదీ అన్నారు. చర్చల ద్వారానే శాంతిస్థాపన సాధ్యమవుతుందని సూచించారు. రష్యా--ఉక్రెయిన్, మిడిల్ ఈస్ట్ యుద్ధాల్ని చర్చలు, దౌత్యమార్గాల ద్వారా ఆపాలని ప్రధాని సూచించారు. నార్వే పర్యటనలో ఉన్న ప్రధాని మోదీ.. ఆ దేశ ప్రధాని జోనాస్ గర్ స్టోర్‌తో కలిసి మీడియా సమావేశంలో పాల్గొన్నారు. అ సందర్భంగా మోదీ తాజా అంతర్జాతీయ పరిణామాలపై కీలక వ్యాఖ్యలు చేశారు. అంతర్జాతీయ తీవ్రవాదాన్ని అంతం చేయాలని సూచించారు. "ప్రస్తుతం ప్రపంచం అస్థిరత, అనిశ్చితిలో ఉంది. పశ్చిమాసియా అయినా, ఉక్రెయిన్ అయినా.. ప్రపంచం అంతా సంఘర్షణ ఎదుర్కొంటున్నాయి. ఇలాంటి సమయంలో ఇండియా, యూరప్.. సత్సంబంధాల్లో కీలక దశకు చేరుకున్నాయి" అని మోదీ అన్నారు. తీవ్రవాదంపై పోరులో ఇండియాకు మద్దతుగా నిలిచినందుకు నార్వేకు మోదీ ధన్యవాదాలు తెలిపారు. ఇండియా--యూరప్ మధ్య గతంలో కుదిరిన స్వేచ్ఛా వాణిజ్య ఒప్పందంపై మోదీ మాట్లాడారు. ఈ నిర్ణయం చారిత్రాత్మకమైందన్నారు. రెండు దేశాల మధ్య ప్రగతికి, ఆర్థిక వృద్ధికి ఇది ఉపయోగపడుతుందని మోదీ వ్యాఖ్యానించారు. ఎఫ్‌టీయే ద్వారా 100 బిలియన్ అమెరికన్ డాలర్ల పెట్టుబడులు ఇండియాకు వచ్చే అవకాశం ఉంది. అలాగే, ఇండియాలో భారీ ఉపాధి కల్పనకు అవకాశం దొరుకుతుంది. ఇండియా, నార్వే మధ్య గ్రీన్ ఎనర్జీ, సీఫుడ్, ఇన్నోవేషన్ వంటి అంశాల్లో ఒప్పందాలున్నాయి. రెండు దేశాల మధ్య వ్యాపారం పదేళ్లలో రెండింతలు పెరిగింది. మోదీ తాజా నార్వే పర్యటనలో ఇరు దేశాల మధ్య డిజిటల్ హెల్త్, రీసర్చ్, ఏఐ, హెల్త్, టెక్నాలజీ వంటి అంశాల్లో ప్రాథమిక అవగాహనా ఒప్పందం కుదిరింది. ప్రస్తుతం మోదీ ఐదు దేశాల పర్యటనలో ఉన్న సంగతి తెలిసిందే. స్వీడన్‌లో పర్యటన పూర్తి చేసుకున్న మోదీ.. తాజాగా నార్వేలో పర్యటిస్తున్నారు.

## చైనాలో భూకంపం..



చైనాలోని గ్వాంగ్జీలో భూకంపం సంభవించింది. ఆ భూకంప తీవ్రత రిక్టర్ స్కేలుపై 5.2 గా నమోదైంది. ఈ భూకంపం మూలంగా జరిగిన ప్రమాదాల్లో ఇద్దరు మృతి చెందారు. లియుజౌ నగరంలో 7,000 మందికిపైగా నివాసితులను సురక్షిత ప్రాంతాలకు తరలించారు. భూకంప ప్రభావిత నైరుతి ప్రాంతంలో గాలింపు, సహాయక చర్యలు ముగిశాయి. భూకంపం నేపథ్యంలో రవాణాకు అంతరాయం కలుగుతోందని అధికారులు ఆందోళన వ్యక్తంచేశారు. అధికారులను ఉటంకిస్తూ ప్రభుత్వ మీడియా జిన్హువా తెలిపిన వివరాల ప్రకారం.. శిథిలాల కింద చిక్కుకున్న 91 ఏళ్ళ వృద్ధుడిని అధికారులు కాపాడారు. ఈ భూకంపం కారణంగా మరణించిన ఇద్దరిలో 63 ఏళ్ళ పురుషుడు, 53 ఏళ్ళ మహిళ ఉన్నారు. వీరు దంపతులని అధికారులు తెలిపారు. గల్లంతైన వారి కోసం గాలింపు, సహాయక చర్యలు కొనసాగుతున్నాయని ప్రభుత్వ వార్తా సంస్థ తెలిపింది. గాయపడిన నలుగురిని ఆస్పత్రికి తరలించారు. వారిలో ఎవరికీ ఎలాంటి ప్రాణాపాయం లేదని జిన్హువా వెల్లడించింది. భూకంపం కారణంగా సోమవారం తెల్లవారుజామున లియుజైలో పదమూడంతస్తుల భవనాలు కూలిపోయాయి. కొండచరియలు విరిగిపడటంతో పలు ప్రాంతాలకు వెళ్ళే దారులు మూసుకుపోయాయి. ఎత్తైన భవనాల నుంచి ప్రజలు భయంతో బయటకు పరుగు తీశారు. వందల ఇళ్ళు కూలిపోయాయి.

## పశ్చిమ బెంగాల్ సీఎం సువేందు కీలక నిర్ణయం

**కోల్‌కతా:** పశ్చిమ బెంగాల్ ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది. రాష్ట్రంలో మతపరమైన ప్రోత్సాహకాల్ని నిలిపివేస్తున్నట్లు ప్రకటించారు. ఇకపై ఇమామ్‌లు, ముయజ్జిన్‌లు, ఆలయ పూజారులకు ఇచ్చే నెలవారీ గౌరవ వేతనం నిలిపివేయాలని కేబినెట్ మీటింగ్‌లో నిర్ణయం తీసుకున్నారు. మతపరమైన గుర్తింపుల ఆధారంగా సంక్షేమ పథకాలు ఉండకూడదని సువేందు అధికారి నేతృత్వంలోని ప్రభుత్వం స్పష్టం చేసింది. జూన్ ఒకటి నుండి మతపరమైన వర్గీకరణ ఆధారంగా ఇచ్చే గౌరవ వేతనాల్ని నిలిపివేస్తున్నట్లు ప్రకటించింది. ఇప్పటివరకు సమాచార, సాంస్కృతిక వ్యవహారాలు, మైనారిటీ వ్యవహారాలు, మదర్సా విద్యా శాఖల ద్వారా ఈ పథకాలు అమలులో ఉన్నాయి. అవి వచ్చేలా మొదటి తేదీ నుంచి నిలిచిపోనున్నాయి. 2012లో తృణమూల్ కాంగ్రెస్ ప్రభుత్వం తొలిసారి ఇమామ్‌లకు నెలకు రూ. 2,500 గౌరవ వేతనం ప్రకటించింది. ఆ తర్వాత ముయజ్జిన్‌లకు కూడా ఆర్థిక సహాయం అందించారు. 2020లో హిందూ పూజారులకు కూడా గౌరవ వేతనం ఇచ్చే పథకం ప్రారంభమైంది. మొదట రూ.1,000గా నిర్ణయించిన ఈ వేతనం 2026 ఎన్నికల ముందు రూ.2,000కి పెంచారు. అయితే, ఇటీవల అసెంబ్లీ ఎన్నికల్లో అధికారంలోకి వచ్చిన బీజేపీ ప్రభుత్వం సంక్షేమ పథకాలు మతపరమైన గుర్తింపులపై ఆధారపడకూడదని స్పష్టం చేసింది. అందుకే ఈ పథకాలను నిలిపివేస్తూ, కోటా అర్హతను నిర్ణయించడానికి ప్రత్యేక కమిటీ ఏర్పాటు చేయనుంది. కోల్‌కత్తా హైకోర్టు ఆదేశాలకు అనుగుణంగా నిర్ణయం తీసుకుంది. మమతా బెనర్జీ ప్రభుత్వ కాలంలో నిధుల పంపిణీలో జరిగిన అవకతవకలపై దర్యాప్తు చేయడానికి రిటైర్డ్ జస్టిస్ బిశ్వజిత్ దాస్ ఆధ్వర్యంలో కమిషన్ ఏర్పాటు చేశారు. అలాగే, మహిళలపై జరిగిన దాడుల కేసులను పరిశీలించడానికి ప్రత్యేక కమిటీ ఏర్పాటు చేశారు. ఒక నెలలో నివేదిక ఇవ్వాలని ప్రభుత్వం ఆశిస్తోంది.

## రోడ్లపై నమాజ్ వద్దు..



రోడ్లపై నమాజ్ చేసే విషయంలో ముస్లింలకు ఉత్తర ప్రదేశ్ సీఎం యోగి ఆదిత్యనాథ్ కీలక హెచ్చరిక జారీ చేశారు. యూపీలో ఇకపై రోడ్లపై నమాజ్ చేస్తే చర్యలు తప్పవని హెచ్చరించారు. లక్నోలో సోమవారం జరిగిన ఒక కార్యక్రమంలో సీఎం యోగి పాల్గొన్నారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ.. రోడ్లను బ్లాక్ చేసి, నమాజ్ చేయడం సరికాదని సూచించారు. చట్టం అందరికీ సమానమే అన్నారు. "అందరూ నన్ను అడుగుతుంటారు. ఉత్తర ప్రదేశ్‌లో ప్రజలు రోడ్లపై నమాజ్ చేయరా అని. అలాంటిది ఇక్కడ ఉండదని చెబుతుంటా. కావాలంటే వెళ్లి చూడమని చెబుతా. రోడ్లు ఉన్నవి రవాణా కోసం. ఎవరైనా రోడ్ల మీదకు వచ్చి ట్రాఫిక్ అడ్డుకోవాలని చూశారా..? ఇబ్బంది పెట్టారా..? రోడ్లపై ప్రజలు వెళ్లకుండా అడ్డుకునే హక్కు ఎవరికైనా ఉందా..? కొంతమంది అడుగుతుంటారు.. తాము ఎక్కువ మంది ఉన్నప్పుడు ఇలా నమాజ్ చేయకుండా ఉండటం సాధ్యం కాదు కదా అని. మీ ఇంట్లో అంత స్థలం లేకపోతే.. దానికి అనుగుణంగా జనాభా తగ్గించుకోండి. అనవసరంగా జనాభా పెరగడాన్ని తగ్గించుకోవాలి. ప్రభుత్వ నిబంధన అంటే.. అది చట్టమే. అది అందరికీ సమానంగా వర్తిస్తుంది. నమాజ్ తప్పనిసరి. కానీ, మీ షిఫ్టుకు అనుగుణంగా చేసుకోండి. మేం ఆపం. కానీ, రోడ్లపై నమాజ్ చేయొద్దు" అంటూ యోగి వ్యాఖ్యానించారు. ముస్లింలు జనాభాను నియంత్రించుకోవాలని సూచించారు. ఇటీవల పశ్చిమ బెంగాల్‌లో పర్యటన సందర్భంగా కూడా యోగి ఆదిత్యనాథ్ ఇలాంటి వ్యాఖ్యలే చేశారు. కానీ, వాటిని టీఎంసీ పార్టీ ఖండించింది. ఇక, సీఎం యోగి తాజా వ్యాఖ్యలకు సంబంధించిన వీడియో సోషల్ మీడియాలో వైరల్‌గా మారింది.

## సింహాల రక్షణకూ 'ఏఐ'

"ఇందుగలదు అందులేదు" అన్న చందంగా ప్రతీచోటకూ ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ (ఏఐ) టెక్నాలజీ వేగంగా విస్తరిస్తోంది. చివరకు సింహాల పరిరక్షణకూ ఏఐ సాంకేతికతను వినియోగిస్తున్నారు. మనదేశంలో ఆసియా సింహాలు సహజసిద్ధంగా జీవిస్తున్న ఏకైక ప్రాంతమైన గుజరాత్‌లోని గిర్ అడవుల్లో ఈ పైలట్ ప్రాజెక్టు ప్రారంభమైంది. గిర్ అడవుల్లో నుంచి అకస్మాత్తుగా రోడ్లపైకి, రైల్వే ట్రాక్‌లపైకి వచ్చే సింహాలను వాహన ప్రమాదాలు, రైలు ప్రమాదాల బారిన పడకుండా కాపాడటమే దీని లక్ష్యం. ఇంతకీ ఈ సెక్యూరిటీ టాస్క్‌ను ఏఐ ఎలా పూర్తి చేస్తుంది ఓ వైపు సింహాల కదలికలను, మరోవైపు అడవుల సమీపంలోని రోడ్లపై, రైల్వే ట్రాక్‌లపై వాహనాలు, రైళ్ల కదలికలను ఎలా పర్యవేక్షిస్తుంది డేంజర్ జోన్లలోకి ప్రవేశించే సింహాలను ఏఐ ఎలా కాపాడుతుంది ఈ కథనంలో తెలుసుకుందాం.

### సింహాలకు ఆ ప్రమాదాల గండం

గిర్ అడవులు ప్రధానంగా గుజరాత్‌లోని జునాగఢ్, గిర్ సోమనాథ్, అమ్రేలి జిల్లాల్లో విస్తరించి ఉన్నాయి. ఈ అడవుల ప్రధాన పరిపాలనా కేంద్రం, పర్యాటక ప్రవేశ ద్వారం సాసన్ గిర్ అనే గ్రామంలో ఉంది. ఈ ఊరు జునాగఢ్ జిల్లాలోని తలాలా తాలూకాలో ఉంది. గిర్ అడవుల్లోని ఆసియా సింహాల సంఖ్య గత ఐదేళ్లలో 32.2 శాతం పెరిగి 674 నుంచి 891కి చేరింది. అయితే ఇదే రేంజులో వాటికి రోడ్డు ప్రమాదాలు, రైలు ప్రమాదాల ముప్పు పెరిగింది. సింహాలు సాధారణంగా రాత్రి వేళల్లోనే సంచరిస్తాయి. చీకటి, పొగమంచు, వర్షం ఉన్నప్పుడు దూసుకొచ్చే రైళ్లు, వాహనాల వేగాన్ని సరిగ్గా అంచనా వేయలేక అవి ప్రమాదాల బారిన పడుతుంటాయి. ఆసియా సింహాలకు పొంచి ఉన్న ఈ ముప్పును తగ్గించే దిశగా గుజరాత్ అటవీ, పర్యావరణ శాఖ మంత్రి అర్జున్ మోఢ్వాదియా కీలక ముందడుగు వేశారు.

### ఏఐ కమాండ్ అండ్ కంట్రోల్ వ్యవస్థ

అంతర్జాతీయ బిగ్ క్యాట్ అలయన్స్ (ఐబీసీఏ) ప్రధాన సదస్సు జూన్ 1, 2 తేదీల్లో దిల్లీలో జరగనుంది. దీనికి సంబంధించిన ముందస్తు సమావేశం మే 14న గుజరాత్‌లోని సాసన్ గిర్‌లో జరిగింది. ఈ సందర్భంగా గుజరాత్ అటవీ, పర్యావరణ శాఖ మంత్రి అర్జున్ మోఢ్వాదియా ముఖ్య ప్రకటన చేశారు. గిర్ అడవుల్లోని ఆసియా సింహాల పరిరక్షణ కోసం అధునాతన ఏఐ కమాండ్ అండ్ కంట్రోల్ వ్యవస్థను అందుబాటులోకి తెస్తామని ఆయన వెల్లడించారు. సింహాలను వాహన, రైలు ప్రమాదాల బారి నుంచి కాపాడటానికి ఈ సాంకేతికతను వివిధ దశల్లో గిర్ ప్రాంతమంతటా అందుబాటులోకి తెస్తామన్నారు. ఇందుకోసం అటవీ శాఖ పూర్తిస్థాయి సన్నాహాలను ప్రారంభించిందని అర్జున్ మోఢ్వాదియా చెప్పారు.

### ఏఐతో సింహాలను ఎలా కాపాడుతారు?

ఈ హైటెక్ ప్రాజెక్టు కోసం గిర్ అడవుల్లోని పలు సున్నితమైన ప్రాంతాలను గుజరాత్ అటవీ శాఖ ఎంపిక చేసింది. ప్రత్యేక పైలట్ ప్రాజెక్ట్‌లో భాగంగా ఆయా చోట్ల పర్యాటకులు అధికంగా రాకపోకలు సాగించే మార్గాల్లో వాహనాల వేగంపై పరిమితులను అమల్లోకి తెచ్చారు. సింహాలు ఎక్కువగా సంచరించే వానియవావ్ నాకా ఏరియా నుంచి సాసన్ గిర్ ఏరియా వరకు ఎక్కడికక్కడ ఆధునిక సీసీటీవీ కెమెరాలను, స్పీడ్ డిస్‌ప్లేలను ఏర్పాటు చేశారు. ఈ ఏరియాల మీదుగా రాకపోకలు సాగించే వాహనాల వేగం గంటకు 30 కిలోమీటర్లకు మించొద్దనే సూచనలను జారీ చేస్తున్నారు. కెమెరాలు, స్పీడ్ డిస్‌ప్లేలను ఒక కమాండ్ అండ్ కంట్రోల్ సెంటర్‌తో అనుసంధానించారు. ఈ కమాండ్ కంట్రోల్ సెంటర్ సాసన్ గిర్‌లోని డిప్యూటీ కన్జర్వేటర్ ఆఫ్ ఫారెస్ట్స్ (డీసీఎఫ్), వైల్డ్‌లైఫ్ డివిజన్ ఆధ్వర్యంలో 24 గంటలూ (24ఇ7) పనిచేస్తోంది. అతివేగంతో దూసుకెళ్లే వాహనాల వల్లే సింహాలు ప్రమాదాల బారిన పడుతుంటాయి. అలా జరగకుండా ఆపేందుకే ఈ ఏర్పాట్లన్నీ. ఒకవేళ ఈ మార్గాల్లో ఎవరైనా వాహనదారులు గంటకు 30 కిలోమీటర్లకు మించిన స్పీడుతో డ్రైవ్ చేస్తే, స్పీడ్ డిస్‌ప్లేలపై వాహన వేగం నమోదవుతుంది. ఈవివరాలు లైవ్‌లో సీసీటీవీ కెమెరాల్లో రికార్డ్ అవుతాయి. ఏఐ సాఫ్ట్‌వేర్ ట్రాకింగ్ వ్యవస్థ ఈ వివరాలన్నీ కలిపి తక్షణమే కమాండ్ కంట్రోల్ సెంటర్‌కు చేరవేస్తుంది.

# శ్రీశ్రీశ్రీ నీలమణి దుర్గ అమ్మవారి హుండీ లెక్కింపు






**ప్రజాజ్యోతి రిపోర్టర్ :- యం. నరేష్. పాతపట్నం** శ్రీశ్రీశ్రీ నీలమణి దుర్గ అమ్మవారు దేవస్థానం లో ఈ రోజు హుండీ లెక్కింపు పాలకమండలి సభ్యులు భక్తుల సమక్షంలో జరిగింది 53 రోజులుగాను రూ 7,98,629 వచ్చింది సోంపేట ఈవో ౼ా నాగేశ్వరరావు ఆధ్వర్యంలో జరిగింది కార్యక్రమంలో ఈఓ వాసుదేవరావు కమిటీ సభ్యులు ఉమాశంకర్ మిశ్రో ణ వెంకటరమణ, శాసనపురి బుల్లిబాబు, ప్రసాదు దీ గోపాల్ పోలీస్ వారు౼ా చంద్ర శ్రీ వెంకటేశ్వర సేవాసమితి భక్తులు ఆలయ సిబ్బంది పాల్గొన్నారు. ఇట్లు అక్కంద్ర సన్యాసిరావు చైర్మన్ మరియు కమిటీ సభ్యులు శ్రీ నీలమణి దుర్గ అమ్మవారు దేవస్థానం పాతపట్నం.

# జిల్లావ్యాప్తంగా పండ్ల మొక్కలు ఉచితంగా పంపిణీ చేయాలి

**-భాస్కర్ నాయుడు**

**శ్రీ సత్య సాయి జిల్లా: ప్రజా జ్యోతి న్యూస్: మే 18:** శ్రీ సత్యసాయి జిల్లా బ్యూరో అంజి:శ్రీ సత్య సాయి జిల్లా ఫారెస్ట్రీ డీఎఫ్ఓ ను కోరిన ఎన్ హెచ్ ఆర్ సి అండ్ ఎన్ డి టి సంస్థ చైర్మన్ ప్రముఖ పర్యావరణ వేత్త రజయోగి భాస్కర్ నాయుడు. శ్రీ సత్య సాయి జిల్లా జిల్లాలో గల ప్రతి గ్రామానికీ పండ్ల మొక్కల పంపిణీ వాటిని సంరక్షించు కార్యక్రమం చేపట్టాలని వారిని కోరారు. దేశంలోని రెండవ కరువు జిల్లా ఉమ్మడి అనంతపురం జిల్లా ఈ జిల్లాలో కరువు నివారణ చర్యల కొరకు ప్రభుత్వం వందల కోట్లు ప్రజాధనాన్ని వెచ్చిస్తుంది దాన్ని సరైన మార్గంలో సమస్త జీవరాసులకు ఉపయోగపడేలాగా వాడితే అందరికీ మేలు జరుగుతుందన్నది నా భావన అందులో భాగంగా ప్రతి మనిషి జీవించడానికి 10 వృక్షాలు అవసరమవుతాయి ఈ విషయాన్ని జిల్లా ప్రజలందరికీ తెలియ చేయకపోవడం వల్ల నిర్లక్ష్యం వహిస్తున్నారు ఒక మనిషి జీవించడానికి సంవత్సరానికి దాదాపు 300 కేజీల ఆక్సిజన్ అవసరమవుతుంది అలాగే వారు వదిలే కార్బన్డయాక్సైడ్ శుద్ధి చేయడానికి కూడా చెట్లు కావాలి అలా ప్రతి మనిషి కనీసం 10 మొక్కలు నాటి పెంచాలి ఈ విషయాన్ని ప్రజలందరికీ తెలియజేస్తూ ఇంటింటికి పండ్ల మొక్కలు పంపిణీ అన్న కార్యక్రమాన్ని నిర్వహిస్తూ గ్రామ గ్రామంలోనూ అవగాహన సదస్సులు నిర్వహించి మొక్కలు పంపిణీ కార్యక్రమం నిర్వహించడానికి మొక్కలను అంద జేయమని కోదారు. గత పది సంవత్సరాల నుండి పర్యా వరణ పరిరక్షణ కోసం ప్రాణాలు సైతం తెగించి అనునిత్యం పాటుపడుతున్నాను అందులో భాగంగా రోజు రెండువేల పైచిలుకు మహావృ క్షాలు నర కకుండా కాపాడు గలుగుతున్నాం అంతేకాకుండా ప్రతి సంవత్సరం ఐదు నుండి ఆరు లక్షల మొక్కలు పంపిణీ చేసి విద్యార్థుల చేత గ్రామస్తుల చేత నాటిస్తున్నాం. మరియు అడవులు కాలిపోకుండా శక్తి వంచన లేకుండా కాపాడటమే కాకుండా గ్రామాలలో చైతన్యం కలిగించడానికి ప్రయత్నిస్తామని తెలియజేశారు



ఈ కార్యక్రమంలో ఎన్ హెచ్ ఆర్ సి ఎన్ డి టి జిల్లా ఉపాధ్యక్షులు నరేష్ సభ్యులు బాలసాయి ఎం నరేష్ ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు

# తనిఖీలు నిర్వహించిన కొనసాగుతున్న మోసాలు

## 77.5 కేజీలకు పైగా ధాన్యం తూసుకొంటున్న మిల్లర్లు

## మండిపడుతున్న రైతులు





**కాకినాడ జిల్లా సాఫ్ట్ రిపోర్టర్ (ప్రజా జ్యోతి)** పిఠాపురం ఏరియా పరిధిలో మూడు రోజుల పాటు అధికారులు తనిఖీలు నిర్వహించి అధికంగా ధాన్యం తూసుకో వద్దని హెచ్చరించిన మిల్లర్లలో ఎటువంటి మార్పు రాలేదని రైతులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు.బస్తా ధాన్యం 76.2 కేజీలకు మించి తూకాలు నిర్వహిస్తే చర్యలు తప్పవని అధికారులు స్పష్టం చేసిన రైస్ మిల్లర్లు పట్టించుకోకపోవడంపై పలువురు అనుమానాలు వ్యక్తం చేస్తున్నారు.జిల్లా రెవెన్యూ అధికారులు,లీగల్ మెట్రాలజీ అధికారుల ఆదేశాలను బేకాతర్ చేస్తూ గతంలో వలె కమిషన్ దారులతో 77.5 కేజీలు పట్టుబడి చేయించి రైస్ మిల్లులకు తరలిస్తున్నారు. దీంతో రైతులు ఒక ధాన్యం బస్తా వద్ద కేజీ నుండి కేజీన్నర వరకు నష్టపోతున్నారు.జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు లీగల్ మెట్రాలజీ అధికారులు ధాన్యం కళ్ళాలు,రైస్ మిల్లులలో వే బ్రిడ్జి కాటాలను తనిఖీ చేయడమే కాకుండా రైతులు వద్ద ధాన్యం 76.2 మించి అధికంగా తూకాలు తూసుకోవద్దని రైస్ మిల్లుల యజమానులకు తెలిపినా ఫలితం లేకుండా పోయిందన్న గుసగుసలు వినిపిస్తున్నాయి.అధికారులు తనిఖీలు ముగించుకుని ఇలా వెళ్లిన వెంటనే యధా ప్రకారం మిల్లర్లు ధాన్యం దోపిడి మొదలుపెట్టారన్న ఆరోపణలు గుప్పుమంటున్నాయి.ధాన్యం అధికంగా తూసుకోవడమే కాకుండ రైస్ మిల్లర్లు సిండికేట్ గా ఏర్పడి రైతులు పండించిన ధాన్యం మొత్తం (మిషన్ కటింగ్) క్వింటాకు సుమారు 1800 రూపాయల లోపే కొనుగోలు చేసినట్లు తెలియ వచ్చింది. రైతుల వద్ద కొనుగోలు చేసిన దాన్యంలో 2 కేజీలు వరకు అధికంగా తూసుకోగా, మిల్లర్లు విక్రయించే బియ్యం ప్యాకెట్లు మాత్రం 25 కేజీలకి బదులు 24 కేజీలే ప్యాకింగ్ చేసి ప్రజలకు అంటగడుతున్నట్లు పలువురు తెలిపారు. అన్నదా తలను మోసం చేసి క్వింటాకి 2 కేజీలు పైగా సేకరిస్తున్న మిల్లర్లు ప్రజలకు విక్రయించే బియ్యం ప్యాకెట్లలో మాత్రం క్వింటాకు 5 కేజీల నుండి 6 కేజీల వరకు తరుగు చూపించి మాసాలకు పాల్పడటంపై రైతులు మండిపడు తున్నారు. ధాన్యం సీజన్ ప్రారంభంలో నామ మాత్రం దరకే కొనుగోలు చేసిన రైస్ మిల్లర్లు సీజన్ చివరిలో (రైతుల వద్ద ధాన్యం అయిపోయిన తర్వాత) ఒక్కసారిగా మార్కెట్లో ధాన్యం ధరను పెంచేశారు. దీంతో అకస్మాత్తుగా బియ్యం ధరకు డిమాండ్ ఏర్పడేలా చేస్తున్నారు. గొల్లప్రోలు మార్కెట్లో గడచిన 20 రోజుల క్రితం బిపిటి కొత్తవి క్వింటా బియ్యం ధర రూ.4500 పలకగా ప్రస్తుతం మిల్లర్లు క్వింటాకు 400 పెంచడంతో బియ్యం బహిరంగ మార్కెట్లో 4900 రూపాయల వరకు చేరుతుంది.

**కోట్లకు పడగలెత్తిన మిల్లర్లు**

రైతుల వద్ద నామ మాత్రం ధరకే ధాన్యం కొనుగోలు చేసి నిల్వ చేసుకుంటున్నా మిల్లర్లు సీజన్ ఆఖరిలో అమాంతంగా ధాన్యంకు గిరాకీ సృష్టించి అధిక ధరలకు బియ్యం విక్రయిస్తూ కోట్లాది రూపాయల ఆర్జిస్తున్నట్లు తెలుస్తోంది. దీనికి తోడు గొల్లప్రోలు, పిఠాపురం పట్టణ,రూరల్ కు చెందిన కొంత మంది రైస్ మిల్లర్లు పిడిఎస్ బియ్యం కొనుగోలు చేస్తూ సంచులు మార్చి సీఎంఆర్ కు తరలిస్తూ కోట్లకు పడగలెత్తినట్లు పలువురు తెలిపారు. బియ్యం కృత్రిమ కొడత, పిడిఎస్ బియ్యంలో వచ్చే అక్రమ లాభాలతో మిల్లర్లు ప్రతి సంవత్సరం 10 ఎకరాలకు పైగా భూములు కొనుగోలు చేస్తున్నట్లు వినికిడి. ప్రధానంగా గొల్లప్రోలు,బి. ప్రత్తిపాడుకు చెందిన మిల్లర్లు పిడిఎస్ బియ్యం కొనుగోలు చేయడం ద్వారా కేజీకి 20 రూపాయలకు పైగా లాభం ఆర్జిస్తూ విలాసవంతమైన భవనాలు నిర్మించుకొని ఖుషి జీవితం గడుపుతుండగా మరి కొంతమంది మిల్లర్లు రాజకీయ నాయకులతో భుజం,భుజం రాసుకుని తిరుగుతూ పైరవీలు సాగిస్తున్నారన్న ఆరోపణలు బలంగా వినిపిస్తున్నాయి.

# చీడిగా రోడ్డు ప్రమాద మృతుల కుటుంబాలకు కూటమి ప్రభుత్వం అండ

**కుడుపూడి సత్తిబాబు**



**కాకినాడ రూరల్ (చీడిగా): (ప్రజా జ్యోతి)** కాకినాడ రూరల్ నియోజకవర్గం చీడిగా గ్రామంలో మే 18న జరిగిన ఘోర రోడ్డు ప్రమాదంపై కూటమి ప్రభుత్వం తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేసింది. ఈ ప్రమాదంలో ఒక ఎస్సీ మాదిగ సోదరుడు, నలుగురు శెట్టిబలిజ సామాజిక వర్గానికి చెందిన వారు మృతి చెందడం అత్యంత బాధాకరమని రాష్ట్ర శెట్టిబలిజ కార్పొరేషన్ చైర్మన్, కాకినాడ రూరల్ నియోజకవర్గ టీడీపీ అబ్జర్వర్ శ్రీ కుడుపూడి సత్తిబాబు ఆవేదన వ్యక్తం చేశారు.బాధిత కుటుంబాలకు ఆర్థిక సాయం:విషయం తెలిసిన వెంటనే స్పందించిన కుడుపూడి సత్తిబాబు బాధిత కుటుంబ సభ్యులను పరామర్శించి, వారిని ఓదార్చారు. ప్రభుత్వం మరియు పార్టీ తరపున వారికి అన్ని విధాలా అండగా ఉంటామని హామీ ఇచ్చారు. ఈ సందర్భంగా ఆయన వ్యక్తిగత సామర్థ్యంతో మృతి చెందిన ఐదుగురి కుటుంబాలకు ఒక్కొక్కరికి రూ.10,000 చొప్పున, మొత్తం రూ.50,000 తక్షణ ఆర్థిక సహాయాన్ని అందజేశారు.మెరుగైన వైద్యం అందించాలని ఆదేశం:ఈ ప్రమాదంలో తీవ్రంగా గాయపడి, ప్రాణాపాయ స్థితిలో ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న మరో శెట్టిబలిజ మహిళ ఆరోగ్య పరిస్థితిపై ఆయన వైద్యులను అడిగి తెలుసుకున్నారు. బాధితురాలికి అత్యంత మెరుగైన వైద్య సేవలు అందించాలని, ప్రాణాలను కాపాడటానికి శాయశక్తులా కృషి చేయాలని వైద్యులను ఆదేశించారు.కూటమి ప్రభుత్వం కట్టుబడి ఉంది:ఈ సందర్భంగా కుడుపూడి సత్తిబాబు మాట్లాడుతూ, ప్రజల కష్టసుఖాల్లో తోడుగా నిలవడమే టీడీపీ--జనసేన కూటమి ప్రభుత్వ ఏకైక ధ్యేయమని స్పష్టం చేశారు. ప్రమాదానికి గురైన కుటుంబాలను ప్రభుత్వం అన్ని విధాలుగా ఆదుకుంటుందని భరోసా ఇచ్చారు.ఈ పరామర్శ కార్యక్రమంలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర శెట్టిబలిజ కార్పొరేషన్ డైరెక్టర్లు చెప్పిడి వెంకటేశ్వరరావు, పెంకే జగదీష్, స్థానిక శెట్టిబలిజ సామాజికవర్గ నేతలు మరియు కూటమి ప్రభుత్వ ముఖ్య నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# పెట్రోల్ డిజిల్ ధరల పెంపు పై నిరసన కార్యక్రమం

**పిఠాపురం వైస్సార్సీపీ**

**ఇంచార్జ్ వంగా గీత అధ్యర్యంలో**




**కినాడ జిల్లా (ప్రజా జ్యోతి)** పిఠాపురంలో వైఎస్సార్‌సీపీ ఆధ్వర్యంలో పెట్రోలు డీజిల్ ధరల పెంపుపై నిరసన.. ఎంఆర్‌ఓకు వినతిపత్రం అందజేతపిఠాపురం,:వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు, మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి ఆదేశాల మేరకు, పిఠాపురం నియోజకవర్గ వైఎస్సార్‌సీపీ ఇన్‌ఛార్జ్ శ్రీమతి వంగా గీతా విశ్వనాథ్ ఆధ్వర్యంలో సోమవారం పిఠాపురంలో భారీ నిరసన కార్యక్రమం నిర్వహించారు. రాష్ట్రంలో పెరిగిన పెట్రోల్, డీజిల్ ధరలకు నిరసనగా ఉదయం 9:00 గంటలకు పిఠాపురం పట్టణంలోని ప్రముఖ బంగారమ్మ రావి చెట్టు సెంటర్ వద్ద పార్టీ శ్రేణులు పెద్ద ఎత్తున మోహరించి ధర్నా చేపట్టారు . ధరల పెరుగుదల వల్ల సామాన్య ప్రజలపై పడుతున్న ఆర్థిక భారాన్ని నిరసిస్తూ ప్రభుత్వానికి వ్యతిరేకంగా పెద్ద పెద్ద నినాదాలు చేశారు.అనంతరం బంగారమ్మ రావి చెట్టు సెంటర్ నుండి స్థానిక ఎంఆర్‌ఓ (తాహసిల్దార్) కార్యాలయం వరకు వైఎస్సార్‌సీపీ నాయకులు, కార్యకర్తలు భారీ ర్యాలీగా వెళ్లారు. ఈ సందర్భంగా ఇన్‌ఛార్జ్ వంగా గీత మాట్లాడుతూ.. ఇంధన ధరల పెంపుదల వల్ల రవాణా రంగా తీవ్రంగా దెబ్బతింటుందని, నిత్యావసర వస్తువుల ధరలు ఆకాశాన్నంటి సామాన్యుడు బ్రతికే పరిస్థితి లేకుండా పోతోందని ఆవేదన వ్యక్తం చేశారు. రాష్ట్రంలో ప్రజలు పడుతున్న ఇబ్బందులను ప్రభుత్వం వెంటనే గుర్తించి, పెంచిన ధరలను తగ్గించాలని డిమాండ్ చేశారు.అనంతరం సమస్యలతో కూడిన వినతిపత్రాన్ని ఎంఆర్‌ఓ అందజేశారు. ఈ కార్యక్రమంలో వైఎస్సార్‌సీపీ ముఖ్య నాయకులు, అనుబంధ సంఘాల ప్రతినిధులు, పెద్ద సంఖ్యలో కార్యకర్తలు, వైఎస్సార్ అభిమానులు మరియు స్థానిక ప్రజలు పాల్గొని నిరసనకు మద్దతు తెలిపారు.

# లేగ దూడల ప్రదర్శన



**ప్రజా జ్యోతి చెన్నూరు మే 18:** నరసారెడ్డిపల్లి గ్రామంం, ఉప్పరపల్లిపంచాయతీ, చెన్నూరు మండలం నందు పశుగణభివృద్ధి సంస్థ. వారి సౌజన్యంతో. లేగదూడల ప్రదర్శన కార్యక్రమం నిర్వహించడమైనది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా డాక్టర్ రాజా తిమ్మారెడ్డి కార్యనిర్వహణ అధికారి, పశు గనాభావృద్ధి సంస్థ కడప వారు పాల్గొని వేసవిలో లేగదూడల వ్యాధి బారిన పడకుండా తీసుకోవలసిన మెలుకువలు గురించి వివరించడమైనది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, దూడలకు నట్టల నివారణ మందులు త్రాపించడం వలన ఆరోగ్యంగా ఎదుగుతాయని పేర్కొన్నారు. అనంతరం, ప్రదర్శనలో గెలుపొందిన వాటి యజమానులకు బహుమతులు ఆయన ప్రధానం చేశారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ కే సుధాకర్ రెడ్డి, డాక్టర్ జె ఎర్రపరెడ్డి, డాక్టర్ కే ప్రవీణ్ కుమార్ రెడ్డి, మరియు పశు వైద్య సిబ్బంది చెన్నూరు మండలం వారు పాల్గొనడమైనది.

# గొల్లప్రోలులో (32)అక్రమ పశువుల రవాణా కంటైనర్ పట్టివేత

**ముగ్గురిపై కేసు నమోదు**






**కాకినాడ జిల్లా (ప్రజా జ్యోతి)** గొల్లప్రోలు:విజయనగరం జిల్లా నుండి కృష్ణా జిల్లాకు అక్రమంగా తరలిస్తున్న 32 ఎద్దులను గొల్లప్రోలు పోలీసులు సోమవారం తెల్లవారుజామున స్వాధీనం చేసుకున్నారు. పోలీసుల కథనం ప్రకారం మే 17, 18 తేదీల మధ్య రాత్రి సుమారు రెండు గంటల సమయంలో గొల్లప్రోలు పోలీస్ స్టేషన్ సబ్ ఇన్స్పెక్టర్‌కు అక్రమ పశువుల రవాణాపై నమ్మకమైన సమాచారం అందింది. దీంతో ఎస్ఐ నౌడ్ రామకృష్ణ తన సిబ్బందితో కలిసి జాతీయ రహదారి (చీఎ 16) చెందుర్తి జంక్షన్ వద్ద వాహన తనిఖీలు చేపట్టారు.ఆ సమయంలో విజయనగరం జిల్లా, గజపతినగరం మండలం మానవపురం గ్రామం నుండి అశోక్ లేలాండ్ కంటైనర్ లారీలో పశువులను తరలిస్తూ కనిపించారు. పోలీసులు వాహనాన్ని ఆపి తనిఖీ చేయగా, అందులో 32 ఎద్దులను అక్రమంగా, క్రూరంగా కృష్ణా జిల్లా హనుమాన్ జంక్షన్ మార్కెట్‌కు తరలిస్తున్నట్లు గుర్తించారు.లారీలో ప్రయాణిస్తున్న కాకినాడ జిల్లా శంఖవరం మండలానికి చెందిన డ్రైవర్ కొల్ల నరసింహ మూర్తి (తండ్రి సూర్యరావు), తొండంగి మండలం ఏ.వి.నగరం గ్రామానికి చెందిన నక్క రాజేష్ (తండ్రి ధారకొండ)లను పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. లారీతో సహా వారిని పోలీస్ స్టేషన్‌కు తరలించారు. వాహన యజమాని అయిన విజయనగరం జిల్లా, కొత్తవలస మండలం సంతపాలెం గ్రామానికి చెందిన గొట్టివాడ నవీన్ బాబు (తండ్రి జోగారావు)తో పాటు పట్టుబడిన ఇద్దరు డ్రైవర్లపై పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు. స్వాధీనం చేసుకున్న 32 ఎద్దులను సంరక్షణ నిమిత్తం గోసంరక్షణ కేంద్రానికి తరలించినట్లు పోలీసులు తెలిపారు.

## రైతు భూమి నుంచి గణాంకాల దాకా ఖచ్చితత్వమే లక్ష్యం ఆర్డీవో గ్లోరియ





**బాపట్ల మే 18 (ప్రజా జ్యోతి జిల్లా ప్రతినిధి)** ఒకవైపు రైతుల భూ హక్కులకు సంబంధించిన పట్టాదారు పాస్ పుస్తకాల వెరిఫికేషన్. మరోవైపు ప్రభుత్వ భవిష్యత్ ప్రణాళికలకు పునాదిగా నిలిచే సెన్సస్ గణన.ఈ రెండు కీలక కార్యక్రమాలపై బాపట్ల ఆర్డీవో గ్లోరియ ప్రత్యేక దృష్టి సారించారు. సోమవారం మార్టూరు, పర్చూరు ప్రాంతాల్లో పర్యటించిన ఆమె అధికారులతో సమీక్షలు నిర్వహిస్తూ పనుల పురోగతిని ప్రత్యక్షంగా పరిశీలించారు. ముందుగా మార్టూరు, పర్చూరు తహసీల్దార్ కార్యాలయాలను సందర్శించిన ఆర్డీవో డ్రాఫ్ట్ పట్టాదార్ పాస్ పుస్తకాల పరిశీలన ప్రక్రియపై ఆరా తీశారు. రైతులకు అందజేసే పాస్ పుస్తకాలలో ఎలాంటి పొరపాట్లు లేకుండా ప్రతి వివరాన్ని జాగ్రత్తగా పరిశీలించాలని అధికారులను ఆదేశించారు. రీసర్వే ప్రక్రియలో పారదర్శకత పాటిస్తూ గ్రామ స్థాయిలో వచ్చిన అభ్యంతరాలను ఆలస్యం చేయకుండా పరిష్కరించాలని సూచించారు. భూసంబంధిత సమస్యలు రైతులకు ఇబ్బందులు కలిగించకుండా అధికారులు అప్రమత్తంగా వ్యవహరించాలని తెలిపారు. అనంతరం బొల్లాపల్లి గ్రామంలో కొనసాగుతున్న నివాస, నివాసేతర ఇండ్ల గణన కార్యక్రమాన్ని ఆమె పరిశీలించారు. ఎన్యూమరేటర్లు ఇంటింటికీ వెళ్లి సేకరిస్తున్న వివరాలను పరిశీలించి, ఒక్క గృహం కూడా గణనకు దూరం కాకూడదని స్పష్టం చేశారు. ప్రభుత్వ సంక్షేమ పథకాల రూపకల్పనలో సెన్సస్ గణాంకాలు కీలకమవుతాయని, అందువల్ల ప్రజలు కూడా పూర్తి సహకారం అందించాలని కోరారు.ఈ నెల 20వ తేదీలోపు గణన ప్రక్రియ పూర్తి చేయాలని అధికారులకు ఆదేశించిన ఆర్డీవో ప్రజలకు సంబంధించిన ప్రతి ప్రభుత్వ కార్యక్రమంలో ఖచ్చితత్వం, పారదర్శకతే ప్రధాన లక్ష్యమని పేర్కొన్నారు.ఈ కార్యక్రమాల్లో తహశీల్దార్లు ప్రశాంతి, బ్రహ్మయ్య, బొల్లాపల్లి విఆర్వో ఆంజనేయులు, ఎన్యూమరేటర్ సరోజిని, సంబంధిత విఆర్వోలు, గ్రామ పెద్దలు పాల్గొన్నారు.

## పి. ఏ.సి.ఎస్ ఉద్యోగులకు అన్యాయం చేస్తున్న కూటమి ప్రభుత్వం



- జీవో 322 ను తక్షణమే రద్దు చేయాలి
- లాభనష్టాలతో సంబంధం లేదు
- ఇచ్చిన మాట ప్రకారం 20 % ఐ.ఆర్ అమలు చేయాలి
- లేని యెడల సమ్మెకు సిద్ధం అవుతాం
- ఉమ్మడి శ్రీకాకుళం జిల్లా పి. ఎ.సి.ఎస్ ఎంప్లాయిస్ యూనియన్ అధ్యక్షులు ఎర్నేన పాపినాయుడు

**పొందూరు ,ప్రజా జ్యోతి న్యూస్ :** రాష్ట్రంలో పి. ఏ.సి.ఎస్ ఉద్యోగులకు కూటమి ప్రభుత్వం అన్యాయం చేస్తుందని ఉమ్మడి శ్రీకాకుళం జిల్లా పి. ఎ.సి.ఎస్ ఎంప్లాయిస్ యూనియన్ అధ్యక్షులు ఎర్నేన పాపినాయుడు రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. పొందూరు మండల కేంద్రంలో స్థానిక పి. ఎ.సి.ఎస్ కార్యాలయం వద్ద నల్ల బ్యాడ్జీలతో నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ నెల 8 వ తేదీన విడుదల చేసిన జీవో 322 ను తక్షణమే రద్దు చేయాలని డిమాండ్ చేశారు.గత ఏడాది డిసెంబర్ 5 నుండి అంచెలంచెలుగా ధర్నాలు ,సమ్మె చేస్తే ఫిబ్రవరి 24 వ తేదీన సహకార శాఖా మంత్రి అచ్చెన్నాయుడు హామీతో సమ్మె విరమించామన్నారు. కానీ 20 % ఐ.ఆర్ ఇస్తామని హామీ ఇచ్చి, పి. ఎ.సి.ఎస్ లాభాలు ఉంటేనే ఐ.ఆర్ ఇవ్వమని జీవో ప్రకటించడం సమంజసం కాదని తెలిపారు. లాభ నష్టాలతో ఎటువంటి సంబంధం లేకుండా జీవో 322 ను రద్దు చేసి మరలా కొత్త జీవో ఇవ్వాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. జిల్లాలో ఉన్న 250 మంది ఉద్యోగులు వారి వారి కార్యాలయాల్లో నల్ల బ్యాడ్జీలతో నిరసన వ్యక్తం చేశారు. 2,3 రోజుల్లో జీవో ను రద్దు చేయని యెడల మరలా సమ్మెకు సిద్ధమవుతామని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో సీపాన కామేశ్వర రావు ,ధనలక్ష్మి , కళ్యాణ్ పాల్గొన్నారు.

# రైల్వే స్టేషన్లో ప్లాస్టిక్ నిషేధంపై ప్రయాణికులకు అవగాహన కల్పించిన సి హెచ్ ఐ శివన్న






**గుంతకల్లు మే 18 (ప్రజాజ్యోతి):** ప్లాస్టిక్ వాడకాన్ని తగ్గించడానికి మరియు పర్యావరణ పరిరక్షణపై రైల్లో ప్రయాణించే ప్రయాణికులకు నిరంతర అవగాహన కార్యక్రమాలను నిర్వహిస్తు న్నాయి. ఇందులో భాగంగా సోమవారం గుంతకల్లు రైల్వే స్టేషన్ లో రైల్వే హెల్త్ ఇన్స్పెక్టర్ (సిహెచ్ఐ) కే. శివన్న స్టేషన్లలో మరియు రైళ్లలో సింగిల్ యూజ్ ప్లాస్టిక్ వాడకంపై అవగాహన కల్పించారు. ఈ అవగాహన కార్యక్రమంలో భాగంగా శివన్న మాట్లాడుతూ ప్రయాణికులకు ప్రయాణంలో ప్లాస్టిక్ వాటర్ బాటిళ్లకు బదులుగా, సొంతం గా స్టీల్ లేదా గాజు రూపంలో ఉండే పునర్వినియోగ బాటిళ్లు ఉపయోగించాలని దీనివల్ల ప్లాస్టిక్ వ్యర్థాలు తగ్గడంతో పాటు మంచి ఆరోగ్యం కూడా లభిస్తుంది అన్నారు. ప్లాస్టిక్ బాటిల్ క్రషింగ్ మిషన్లు ప్లాస్టిక్ బాటిళ్లను రీసైకిల్ చేయడానికి వీలుగా రైల్వే స్టేషన్లలో బాటిల్ క్రషింగ్ యంత్రాంను ఏర్పాటు చేయడం జరిగిందని, ప్రయాణికులు ఖాళీ బాటిళ్లు ప్లాట్‌ఫారమ్‌లపై, రైలు పట్టాల పక్కన విసిరి వెయ్యకుండా బాధ్యతాయుతంగా బాటిల్ క్రషింగ్ యంత్రంలో వెయ్యాలని, ప్లాస్టిక్ వాడకాన్ని స్వచ్ఛందంగా తగ్గించి, పర్యావరణ పరిరక్షణలో భారతీయ రైల్వేలకు సహకరించాలని, అలాగే ఇంటిలోని పిల్లలు కూడా స్కూల్ లకు ప్లాస్టిక్ బాటిల్ ఇవ్వకుండా స్టీల్, రాగి, గాజు బాటల్స్ ను ఇస్తే క్యాన్సర్ నుండి మన పిల్లలను కాపాడుగలుగుతామని, అలాగే టిఫిన్, టీ, కాఫీ లను ప్లాస్టిక్ కవర్లలో వాడకుండా స్టీల్ గిన్నెలు వాడాలని చీఫ్ హెల్త్ ఇన్స్పెక్టర్ శివన్న ప్రయాణికులకు సూచించారు. అనంతరం రైల్వే స్టేషన్లో ఏర్పాటుచేసిన ప్లాస్టిక్ బాటిల్ క్రషింగ్ యంత్రం గురించి ప్రయాణికులకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో స్టేషన్ మాస్టర్ మురారిలాల్ మీనా, అసిస్టెంట్ సిహెచ్ఐ అఖిలేంద్ర కుమార్, హౌస్ కీపింగ్ కార్మికులు, ప్రయాణికులు పాల్గొన్నారు.

## జిన్నూరు లో 100 కె.వి విద్యుత ట్రాన్స్ఫార్మర్ ప్రారంభం.




**పాలకొల్లు. ప్రజాజ్యోతి రిపోర్టర్ కొట్టి రామం. మే 18.** పోడూరు మండలం జిన్నూరు పెదపేటలో రూ. 5.70 లక్షల విలువగల విద్యుత్ ట్రాన్స్ఫార్మర్ ను సోమవారం జిన్నూరు కూటమి నాయకులు ప్రారంభించారు. దీర్ఘకాలికంగా విద్యుత్ లో వోల్టేజి సమస్య తో ఆ ప్రాంత ప్రజలు ఇబ్బంది పడుతున్నందున మంత్రి నిమ్మల రామానాయుడు దృష్టికి తీసుకువెళ్లగా విద్యుత్ ట్రాన్స్ఫార్మర్లు మంజూరు చేశారు. ట్రాన్స్ఫారం ఏర్పాటుతో ఆ ప్రాంత ప్రజలు హర్షం వ్యక్తపరిచారు. ఈ సందర్భంగా మంత్రి నిమ్మల రామానాయుడుకు వారు కృతజ్ఞతలు తెలిపారు. కూటమి నాయకులు దేవళ్ళ రామకోటి, దేవళ్ళ ప్రసాద్ పాలవలస తులసిరావు గుబ్బల శ్రీరామ్ యలకల శ్రీను చింతపల్లి శ్రీను ఆచంట సాయిరాం బూడి కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

## నాపై తప్పుడు ఆరోపణలు చేయడం సరికాదు

**టిడిపి నాయకులు నాగిరెడ్డి సుబ్బారెడ్డి**



**బద్వేల్ స్టాప్ రిపోర్టర్ మే 18 (ప్రజా జ్యోతి)** నాపై వ్యక్తిగతంగా కక్ష సాధింపుతోనే కొందరు తప్పుడు ఆరోపణలు చేస్తున్నారని నాగిరెడ్డి సుబ్బారెడ్డి ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా విలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతూ నా స్థిరాస్తులకు సంబంధించి తప్పుడు ఆరోపణలు చేస్తున్న వారికి సవాలు విసురుతున్నానని ఎవరైతే నాపై తప్పుడు ఆరోపణలు చేస్తున్నారో వారి దగ్గర ఏమి డాక్యుమెంట్లు ఉన్నాయో తీసుకురావాలని వారన్నారు. బయనపల్లి వద్ద రెండు ఎకరాల 34 సెంట్లు భూమి రిజిస్ట్రేషన్ అయి ఉందని 2003లో రెండెకరాల 34సెంట్లు భూమికి చలానా కట్టాలని చూస్తే అది రెండు ఎకరాల 20 సెంట్లు చలానా సరిపోయిందని అప్పట్లో రిజిస్ట్రేషన్ చేయడం జరిగిందని, అయితే మిగిలిన 14 సెంట్లు భూమికి రిజిస్ట్రేషన్ చేయాలని చూస్తే అప్పుడు కుదరలేదని ఆ భూమి కూడా నా అనుభవంలోనే ఉందని వారు తెలిపారు. నాపై ఆరోపణలు చేయాలనుకున్నవారు మీ వద్ద ఎలాంటి డాక్యుమెంట్లు ఉన్న ముఖాముఖిగా అధికారుల వద్ద కూర్చుని తేల్చుకునేందుకు నేను ఎల్లప్పుడూ సిద్ధంగా ఉంటానన్నారు.

## షేక్ మహబూబ్ బాషా మానవతా దృక్పథం

**రాజకీయాలకు అతీతంగా మానవతా సేవలు**

**ఎస్సీ కాలనీల్లో నిరంతర సేవలతో ప్రశంసలు పొందుతున్న టీడీపీ నాయకుడు**

**"మానవత్వమే ముఖ్యం" అంటున్న షేక్ మహబూబ్ బాషా**



**మే 18 ప్రజా జ్యోతి న్యూస్ పెద్దముడియం** కష్టాల్లో ఉన్నవారిని ఆదుకోవడమే పరమావధిగా భావిస్తూ, పెద్దముడియం మండలం సుద్దపల్లె గ్రామానికి చెందిన మండల టీడీపీ క్లస్టర్ ఇంచార్జ్ షేక్ మహబూబ్ బాషా తన మానవతా దృక్పథాన్ని చాటుకుంటున్నారు. సుద్దపల్లె గ్రామంలోని ఎస్సీ కాలనీలలో గత ఐదు సంవత్సరాలుగా ఆయన అందిస్తున్న నిరంతర సేవలు స్థానికంగా ప్రశంసలు అందుకుంటున్నాయి.గ్రామంలోని ఎస్సీ కాలనీలలో అనారోగ్యం లేదా ఇతర కారణాల రీత్యా ఎవరైనా మరణిస్తే, ఆయా పేద కుటుంబాలు అంత్యక్రియల నిర్వహణకు ఇబ్బంది పడకూడదనే ఉద్దేశంతో మహబూబ్ బాషా ముందుకు వస్తున్నారు. గత ఐదేళ్లుగా మరణించిన వ్యక్తుల కుటుంబాలకు ఆయన స్వచ్ఛందంగా ఉచితంగా శవపేటిక అందిస్తూ వారి అండగా నిలుస్తున్నారు. రాజకీయాలకు అతీతంగా, కేవలం మానవత్వంతోనే గత ఐదేళ్లుగా ఈ సేవలను కొనసాగించడం పట్ల సుద్దపల్లె గ్రామస్థులు మరియు ఎస్సీ కాలనీ నివాసితులు షేక్ మహబూబ్ బాషాపై హర్షం వ్యక్తం చేస్తున్నారు. కష్ట కాలంలో కుటుంబ సభ్యుడిలా వచ్చి ఆదుకుంటున్న ఆయన సేవా నిరతిని పలువురు కొనియాడుతున్నారు.

## నాగలకట్టలో షాకింగ్ ఘటన.. భార్యపై భర్త హత్యాయత్నం



**మే 18 జమ్మలమడుగు టౌన్ ప్రజా జ్యోతి న్యూస్** జమ్మలమడుగులో దారుణం చోటుచేసుకుంది. స్థానికుల వివరాల మేరకు.. లక్ష్మీదేవి, వెంకటేశ్వర్ రెడ్డి నాగలకట్టలో నివాసం ఉంటున్నారు. సోమవారం కుటుంబంలో గొడవలు జరగడంతో మాట మాట పెరిగి భార్య లక్ష్మిదేవి వయసు(55 )మెడపై ఆమె భర్త గొడ్డలితో దాడి చేశాడు. తీవ్రంగా గాయపడ్డ ఆమెను జమ్మలమడుగు ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. పరిస్థితి విషమించడంతో కడప రిమ్స్ కు తరలించారు. భర్త వెంకటేశ్వర్ రెడ్డి పోలీస్ స్టేషన్లో లొంగిపోయినట్లు సమాచారం. పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నామని సీఐ నరేష్ బాబు తెలిపారు.

# తాడిగోట్ల గ్రామంలో రైతు సదస్సు





-- వ్యవసాయ ప్రదర్శన ఘనంగా

**చింతకొమ్మ దిన్నె ప్రజాజ్యోతి శ్రీరామ్ మే 18** సి.కే. దిన్నె మండలంలోని తాడిగోట్ల గ్రామంలో సోమవారం కృషి విజ్ఞాన కేంద్రం, ఊటుకూరు ఆధ్వర్యంలో వ్యవసాయ కళాశాల, మహానందికి చెందిన నాల్గవ సంవత్సరం విద్యార్థులు రైతు సదస్సు మరియు వ్యవసాయ ప్రదర్శనను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కృషి విజ్ఞాన కేంద్రం సీనియర్ శాస్త్రవేత్త మరియు అధిపతి డా. వి. శిల్పకళ మాట్లాడుతూ, వ్యవసాయ విద్యార్థులు గత మూడు సంవత్సరాలుగా తరగతి గదిలో అభ్యసించిన అంశాలను ప్రత్యక్షంగా రైతుల పొలాల్లో పరిశీలించి రైతులతో ఆచరణలో పెట్టేందుకు ఈ కార్యక్రమం ఎంతో ఉపయోగకరమని తెలిపారు. అలాగే కృషి విజ్ఞాన కేంద్రం రైతులకు అందిస్తున్న సేవలను వివరించారు. రైతు--శాస్త్రవేత్తల ముఖాముఖీ కార్యక్రమంలో రైతులు అడిగిన ప్రశ్నలకు సమాధానంగా భూసార పరీక్షల ఆధారంగా సమతుల్య ఎరువుల వాడకం చేపట్టాలని, సమగ్ర సస్యరక్షణ చర్యల ద్వారా పంట ఖర్చును తగ్గించుకోవచ్చని సూచించారు. వ్యవసాయ కళాశాల, మహానంది అసోసియేట్ డీన్ ప్రతినిధి డా. ఎ. వీరయ్య మాట్లాడుతూ, వరి పంటలో ఖరీఫ్ సీజన్‌లో ఒక చరపు మీటరుకు 33 కుదుళ్లు, రబీ సీజన్‌లో 44 కుదుళు ఉండేలా మొక్కల సాంద్రతను నిర్వహిస్తే అధిక దిగుబడి సాధించవచ్చని తెలిపారు. చీడపీడలను సమయానికి గుర్తించి తగిన సస్యరక్షణ చర్యలు చేపడితే పంట ఖర్చు తగ్గడమే కాకుండా అధిక ఆదాయం పొందవచ్చన్నారు. నువ్వుల పంటలో సరైన విత్తన రేటు, మొక్కల సాంద్రత పాటిస్తే ఎకరానికి ఆరు క్వింటాళ్లకు పైగా దిగుబడి సాధ్యమని తెలిపారు. ఏరువాక కేంద్రం, ఊటుకూరు సమన్వయకర్త డా. యన్. కృష్ణప్రియ మాట్లాడుతూ, భూసార పరీక్షల ఆధారంగా ఎరువుల వాడకం చేపట్టాలని సూచించారు. నేల అమ్లత్వాన్ని తగ్గించేందుకు సేంద్రియ మరియు పచ్చిరొట్టె ఎరువుల వినియోగం పెంచాలని, 75 శాతం రసాయన ఎరువులతో పాటు 25 శాతం జీవన ఎరువులు, సేంద్రియ ఎరువులు ఉపయోగించాలని రైతులకు అవగాహన కల్పించారు. జిల్లా ప్రకృతి వ్యవసాయ పథక అధికారి డా. యస్. ప్రవీణ్ కుమార్ మాట్లాడుతూ, నవధాన్య పంటల ద్వారా సేంద్రియ కర్బనం పెరుగుతుందని, ప్రకృతి వ్యవసాయం ఆరోగ్యానికి మరియు వాతావరణ పరిరక్షణకు ఎంతగానో దోహదపడుతుందని వివరించారు. జిల్లా వనరుల కేంద్రం వ్యవసాయాధికారి డా. పి. పద్మజ భూసార పరీక్షల ప్రాముఖ్యత, ఎ.పి.ఎయిమ్స్ యాప్, విత్తన శుద్ధి మరియు వ్యవసాయ యాంత్రీకరణపై సమగ్రంగా వివరించారు. సహాయ ఆచార్యులు (మృత్తికా విభాగం) డా. పి.వి. గీత శిరీష మాట్లాడుతూ, వ్యవసాయ మరియు ఉద్యాన పంటలలో భూసార నమూనాల సేకరణలో పాటించాల్సిన జాగ్రత్తలు, పచ్చిరొట్టె ఎరువుల యాజమాన్యంపై అవగాహన కల్పించారు. విస్తరణ శాస్త్రవేత్త డా. టి. మహేష్ బాబు మాట్లాడుతూ, గత మూడు నెలలుగా విద్యార్థులకు సహకరించి రైతుల వద్ద నేర్చుకునే అవకాశాన్ని కల్పించిన రైతులకు కృతజ్ఞతలు తెలిపారు. పశువిజ్ఞాన శాస్త్రవేత్త డా. ఐ. సురేష్ కుమార్ రెడ్డి పశుపోషణలో సమతుల్య దాణా ప్రాముఖ్యత, అధిక పాల ఉత్పత్తికి అవసరమైన పోషకాలపై వివరించారు. ఈ సందర్భంగా విద్యార్థులు సమీకృత వ్యవసాయ పద్ధతులు, నేల--నీటి సంరక్షణ, సోలార్ ఫెన్సింగ్ తదితర అంశాలపై ప్రతిమలు, చార్టులు, విత్తన నమూనాలు మరియు మోడళ్లను ప్రదర్శించారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ విస్తరణ అధికారి ఇందిర, యువ నిపుణులు డా. గిరీష్ కుమార్, వ్యవసాయ కళాశాల మహానందికి చెందిన 13 మంది విద్యార్థులు, తాడిగోట్ల, అప్పరాజుపల్లె, కోలుములపల్లె గ్రామాలకు చెందిన 70 మంది రైతులు పాల్గొన్నారు.

# పాడేరు జి.జి.హెచ్ వైద్యుల నిర్లక్ష్యం వల్లే గిరిజన మహిళ మృతి

అనంతగిరి మండల జడ్పి.టి.సి ఆరోపణ.

మృతికి నిరసనగా ధర్నా.





**అనంతగిరి మండలం. మే 18. ప్రజా జ్యోతి న్యూస్.** రిపోర్టర్ శంకర్. అల్లూరి సీతారామరాజు జిల్లా. అనంతగిరి మండలం. పైనంపాడు పంచాయతీ కాకరపాడు గ్రామానికి చెందిన నందుల కరుణమ్మకు ఆదివారంరోజు సుమారు మూడు గంటల సమయంలో ఆకస్మికంగా ముఖం తిరగడంతో కుటుంబ సభ్యులు డుంబ్రిగూడ మండలం ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి తరలించారు పరిస్థితి ఆందోళనకరంగా ఉండడంతో అక్కడినుండి అరకు వెళ్లి ఆసుపత్రికి వైద్యులు తరలించారు.పరిస్థితి మరీ విషమించడంతో పాడేరు జి.జి.హెచ్ ఆసుపత్రికి తరలించాలని వైద్యులు చెప్పడంతో కుటుంబ సభ్యులు పాడేరు ఆసుపత్రిలో చేర్చారు. కొన్ని గంటల తర్వాత వైద్యులు విశాఖ కేజీ.హెచ్ కు తరలించాలని సూచించారు. అప్పటికి రాత్రి ఒంటిగంట సమయం అవుతుంది ఒంటి గంట సమయం నుండి తెల్లవారుజాము వరకు అంబులెన్స్ కోసం ఎదురు చూశారు. ఎంతకిఅంబులెన్స్ రాకపోవడం. స్థానిక వైద్యులు పట్టించుకోకపోవడం.నిర్లక్ష్యంగా విడిచిపెట్టడం వలన నందుల కరుణమ్మఅనే గిరిజన మహిళ మృతి చెందిందని మండల జడ్పిటిసి సభ్యుడు తీసరి గంగరాజు తీవ్ర ఆవేదన వ్యక్తం చేస్తూ వైద్యుల నిర్లక్ష్యం పై మండిపడ్డారు. ఆసుపత్రి సూపర్డెంట్ శ్రీనివాసరావు తగినచర్యలు తీసుకోనిఉంటే గిరిజన మహిళ బ్రతికే ఉండేదని నేడు వైద్యుల నిర్లక్ష్యానికి ఒక గిరిజన మహిళ మృతి చెందడం విచారించదగ్గ విషయమని అయినా అన్నారు వైద్యుల నిర్లక్ష్యం అశ్రద్ధ కు నిరసనగా జడ్పిటిసి ఆధ్వర్యంలో సోమవారం నాడు అనంతగిరి మండల కేంద్రంలో ధర్నా కార్యక్రమం నిర్వహించారు గిరిజన మహిళ మృతికి కారకులైన వైద్యులను సస్పెండ్ చేసి కేసులు నమోదు చేయాలని డిమాండ్ చేస్తూ నినాదాలు చేశారు. గిరిజన ప్రాణాలపట్ల జిల్లా వైద్య యంత్రాంగం ఎంత సిద్ధ శుద్ధితో ఉన్నారో ప్రజా ప్రతినిధులు. ప్రజానీకంగమనించాలని పాడేరులో జరుగు ధర్నా.నిరసన కార్యక్రమానికి జడ్పిటిసి సభ్యులు ఎంపీటీసీ సభ్యులు తరలిరావాలని కోరారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ మండల క్లస్టర్ ఇంచార్జ్ బాబి. నాయకులు ధర్మన్న భీమన్న తదితరులు పాల్గొన్నారు.

# పెట్రోల్ డీజిల్ ధరలు వెంటనే తగ్గించాలి

ఎమ్మెల్యే డా.దాసరి సుధ







**బద్వేల్ స్టాఫ్ రిపోర్టర్ మే 18 (ప్రజా జ్యోతి)** మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి గారి ఆదేశాలు మేరకు నేడు పెరిగిన పెట్రోల్, డీజిల్ ధరలను వెంటనే తగ్గించాలని కోరుతూ బద్వేల్ ఆర్డీవో చంద్రమోహన్ గారికి వైసిపి నాయకులతో కలిసి ఎమ్మెల్యే డా.దాసరి సుధ వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే డాక్టర్ దాసరి సుధా మీడియాతో మాట్లాడుతూ ఈ రోజు దేశం లో ఎక్కడా లేని విధంగా ఒక ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం లోనే పెట్రోల్,డీజిల్ అధిక ధరలకు విక్రయించడం జరుగుతుందన్నారు ఇప్పటికే నిత్యావసర సరుకులు ధరలు పెరిగి అధిక ధరలతో అల్లాడుతున్న ప్రజలపై ఇది ఒక పెను పెనుభారంగా కాబోతోంది అని తెలిపారు ఎన్నికల సమయంలో కూటమి ప్రభుత్వం అధికారం లోకి వస్తే పెట్రోల్, డీజిల్ ధరలను తగ్గిస్తామని చెప్పి ఈ రోజు ధరలను పెంచి ప్రజలను మోసం చేయడం సరికాదన్నారు ఈ ధరలు పెరగడం వలన రైతాంగం పై తీవ్ర ప్రభావం పడుతుందని తెలిపారు అంతేకాకుండా ఈ పెట్రోల్ ,డీజిల్ పెంపు వలన రవాణా ఖర్చులు పెరిగి, మార్కెట్ లో ప్రతి ఒక్క వస్తువు యొక్క ధర పెరుగుతుంది అని ఈ ప్రభావం పేద,సామాన్య మరియు మధ్య తరగతులు కుటుంబాలు పైన తీవ్ర ప్రభావం చూపుతుంది అని తెలిపారు. కావున వెంటనే రాష్ట్ర ప్రభుత్వం పెరిగిన పెట్రోల్ డీజిల్ ధరలను వెంటనే తగ్గించాలని లేకపోతే ప్రజల పక్షాన వైస్సార్సీపీ పోరాడుతుంది అని తెలిపారు. ఈ కార్యక్రమం లో వైసిపి నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## సైబర్ మోసాలపై అవగాహన

ఎస్ ఐ శ్యామ్ సుందర్ రెడ్డి



**మే 18 ప్రజా జ్యోతి న్యూస్ మైలవరం** మైలవరం మండలంలోని కరమలవారిపల్లి క్రాస్ రోడ్ వద్ద ఆదివారం మైలవరం ఎస్ఐ సిబ్బందితో కలిసి వాహన తనిఖీలు నిర్వహించారు. ట్రాఫిక్ నిబంధనలు ఉల్లంఘించిన వాహనదారులకు జరిమానాలు విధించి, హెల్మెట్ ధరించడం, వాహన పత్రాలు వెంట ఉంచుకోవడం వంటి రోడ్డు భద్రతా నియమాలపై అవగాహన కల్పించారు. అనంతరం మహిళా అవగాహన కార్యక్రమంలో భాగంగా కరమలవారిపల్లి గ్రామ మహిళలతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మహిళల భద్రతకు సంబంధించిన చట్టాలు, నూతన క్రిమినల్ చట్టాలు, సైబర్ నేరాలపై అవగాహన కల్పించారు. ముఖ్యంగా నకిలీ లోన్ యాప్‌లు, బెదిరింపు కాల్స్, ఆన్‌లైన్ మోసాల పట్ల అప్రమత్తంగా ఉండాలని సూచించారు. ఎలాంటి అనుమానాస్పద కాల్స్ లేదా మోసపూరిత ఘటనలు ఎదురైనా వెంటనే పోలీసులకు సమాచారం అందించాలని తెలిపారు.

## గ్రామ రైతులతో కలిసి ఎమ్మార్వో ని కలిసిన రాష్ట్ర ఐడిసి డైరెక్టర్ అంకెం ఇందిరా ప్రియదర్శిని...!!



**జి.కొండూరు :(మే 18,ప్రజా జ్యోతి బ్యూరో భట్టిప్రోలు నాగేశ్వరరావు):** జి.కొండూరు మండలం, చిన నందిగామ గ్రామంలోని కొత్తుల వాగు కింద ఉన్న అయుకట్టు సుమారు 1000 ఎకరాలకు సంబంధించిన రైతులు కొత్త సప్లిమెంటేషన్ లిఫ్ట్ ఇరిగేషన్ పథకం కోసం మైలవరం నియోజకవర్గ శాసనసభ్యులు వసంత వెంకట కృష్ణ ప్రసాద్ ని కలిసి వినతిపత్రం సమర్పించగా వారు రాష్ట్ర ఇరిగేషన్ డెవెలప్మెంట్ కార్పొరేషన్ ఎండీ కి గతంలో ఐడిసి డైరెక్టర్ అంకెం ఇందిరా ద్వారా అందజేయగా రెండు రోజుల క్రితం ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ ఎ.పి.ఎస్.ఐ.డి.సి వారి నుంచి తహశీల్దార్ గారికి ప్రతిపాదిత ఎల్ ఐ పథకం కోసం సమాచారం కోరగా సంబంధిత సమాచారం వెంటనే అందజేయాలని చిన నందిగామ గ్రామ రైతులతో కలిసి రాష్ట్ర ఇరిగేషన్ డెవెలప్మెంట్ కార్పొరేషన్ డైరెక్టర్ అంకెం ఇందిరా ప్రియదర్శిని ఇంచార్జ్ తహశీల్దార్ గారిని వారి కార్యాలయం నందు మర్యాదపూర్వకంగా కలిసి కోరారు. ఈ కార్యక్రమంలో నీటి సంఘం అధ్యక్షులు, కార్యదర్శులు ఉప్పు వెంకటేశ్వరరావు, కోయ పాపారావు పాల్గొన్నారు.

## 20న మెడికల్ షాపుల బంద్..

చింతూరులో అధికారులకు ముందస్తు సమాచారం



**చింతూరు మే 18 ప్రజాజ్యోతి** దేశవ్యాప్తంగా ఈ నెల 20వ తేదీ బుధవారం నిర్వహించనున్న అఖిల భారత కెమిస్టుల సమ్మె నేపథ్యంలో మండల కేంద్రంలోని మెడికల్ షాపుల నిర్వాహకులు ముందస్తుగా అధికారులకు సమాచారం అందజేశారు.ఆన్‌లైన్‌లో మందుల అమ్మకాలను నిలిపివేయాలని, కార్పొరేట్ సంస్థల అధిక డిస్కౌంట్లను అరికట్టాలని, నకిలీ మందుల విక్రయాలను నియంత్రించాలని కోరుతూ అఖిల భారత కెమిస్టులు,డ్రగ్గిస్టుల సంఘం దేశవ్యాప్తంగా సమ్మెకు పిలుపునిచ్చిన నేపథ్యంలో చింతూరు మండల కేంద్రంలోని మెడికల్ షాపుల యజమానులు సమ్మె నిర్వహణపై ఐటిడిఎ ప్రాజెక్టు అధికారి, సబ్ కలెక్టర్ శుభం నొక్వాల్, చింతూరు సర్కిల్ ఇన్స్పెక్టర్ గోపాల్ కృష్ణ కు ముందస్తు సమాచారం అందజేశారు. అత్యవసరంగా దీర్ఘకాలిక వ్యాధులతో బాధపడుతున్న రోగులు ముందుగానే అవసరమైన మందులను అందుబాటులో ఉంచుకోవాలని మెడికల్ షాపుల నిర్వాహకులు సూచించారు. సమ్మె కారణంగా వినియోగదారులకు కలిగే అసౌకర్యానికి చింతిస్తున్నామని తెలిపారు.ఈ కార్యక్రమంలో అహ్మద్ అలీ ,హాసన్ అలీ, నాని, వెంకట రమణ, వెంకన్న, , సాయి ,మనోహర్, సుబ్రమణ్యం తదితరులు పాల్గొన్నారు.

## ఎటపాక నూతన సీఐగా వి. కృష్ణ బాధ్యతలు స్వీకరణ

రంపచోడవరం మహిళా పోలీస్ స్టేషన్‌కు బదిలీ అయిన ఎం. కన్నపరాజు



ఎటపాక, మే 18 (ప్రజాజ్యోతి): ఎటపాక నూతన పోలీస్ సర్కిల్ ఇన్‌స్పెక్టర్‌గా వి. కృష్ణ సోమవారం బాధ్యతలు స్వీకరించారు. కాకినాడ జిల్లా, కాకినాడ పట్టణ క్రైమ్ ఇన్‌స్పెక్టర్‌గా విధులు నిర్వహించిన ఆయన బదిలీపై ఇక్కడికి వచ్చారు. పోలీస్ స్టేషన్‌కు చేరుకున్న ఆయనకు సిబ్బంది ఘన స్వాగతం పలికారు.బాధ్యతలు స్వీకరించిన అనంతరం సీఐ వి. కృష్ణ మాట్లాడుతూ, సర్కిల్ పరిధిలో శాంతిభద్రతల పరిరక్షణకు ప్రత్యేక శ్రద్ధ వహిస్తానని, చట్టవ్యతిరేక కార్యకలాపాలపై కఠినంగా వ్యవహరిస్తానని స్పష్టం చేశారు. ప్రజలకు అందుబాటులో ఉండే విధంగా పోలీసింగ్‌ను మరింత బలోపేతం చేస్తానన్నారు.ఇదిలా ఉండగా, ఇప్పటివరకు ఎటపాక సర్కిల్ ఇన్‌స్పెక్టర్‌గా సేవలందించిన ఎం. కన్నపరాజు బదిలీ అయ్యారు. ఆయన పోలవరం జిల్లా రంపచోడవరం మహిళా పోలీస్ స్టేషన్ ఇన్‌స్పెక్టర్‌గా బాధ్యతలు చేపట్టనున్నారు.

# లిజన్ జాతీయ గౌరవ ఉత్సవ్ కార్యక్రమాన్ని ప్రారంభించిన ఐటిడిఏ పిఓ శుభమ్ నౌక్వాల్





**చింతూరు మే 18 ప్రజాజ్యోతి** కేంద్ర గిరిజన వ్యవహారాల మంత్రిత్వ శాఖ (మోట ) ఆధ్వర్యంలో దేశవ్యాప్తంగా నిర్వహిస్తున్న "జన్ జాతీయ గౌరవ ఉత్సవ్" కార్యక్రమాన్ని సోమవారం ఐటిడిఏ చింతూరు పరిధిలో ప్రాజెక్ట్ ఆఫీసర్ శుభమ్ నౌక్వాల్ ఘనంగా ప్రారంభించారు. ఈ కార్యక్రమం 18 మే 2026 నుండి 25 మే 2026 వరకు కొనసాగనుందని తెలిపారు . ప్రారంభ కార్యక్రమంలో వివిధ శాఖల అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు. ఈ సందర్భంగా గిరిజన ప్రాంతాలలో ప్రభుత్వ సంక్షేమ పథకాలపై అవగాహన పెంపొందించడం, గ్రామ స్థాయిలో సేవల అందుబాటును మెరుగుపరచడం, విద్య, ఆరోగ్యం, ఉపాధి, జీవనోపాధి అంశాలపై ప్రత్యేక కార్యక్రమాలు చేపట్టనున్నట్లు తెలిపారు. అదేవిధంగా, 19 మే 2026 నుండి 25 మే 2026 వరకు అన్ని ఏ ఎస్ కే గ్రామాలలో ప్రత్యేక ఆరోగ్య పరీక్షల కార్యక్రమాలు నిర్వహించనున్నట్లు వెల్లడించారు. ఈ కార్యక్రమంలో భాగంగా గ్రామస్థులకు సాధారణ ఆరోగ్య పరీక్షలతో పాటు సికిల్ సెల్ అనీమియా పరీక్షలు, క్షయ వ్యాధి (టీబీ ) నిర్ధారణ పరీక్షలు నిర్వహించబడతాయి. ప్రజలు ఈ అవకాశాన్ని వినియోగించుకొని ఆరోగ్య పరీక్షలు చేయించుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో భాగంగా నిర్వహించే "జనసున్వాయి" ద్వారా ప్రజల నుంచి వినతులు స్వీకరించి, వీలైనంత త్వరగా పరిష్కారం కల్పించేలా చర్యలు తీసుకోవాలని అధికారులకు సూచించారు. పాలసీ పరమైన అంశాలకు సంబంధించిన వినతులను ప్రభుత్వ దృష్టికి తీసుకెళ్లి తగిన చర్యలు చేపట్టనున్నట్లు తెలిపారు. ఈ సందర్భంగా ప్రాజెక్ట్ ఆఫీసర్ "సబ్‌సే దూర్ -- సబ్‌సే పహలే" అనే భావనను ప్రస్తావిస్తూ, ప్రభుత్వ సేవలు ప్రతి గిరిజన కుటుంబానికి ప్రాధాన్యతతో చేరేలా అధికారులు కృషి చేయాలని సూచించారు. ప్రజల సమస్యల పరిష్కారంలో అధికారులు మరింత బాధ్యతాయుతంగా వ్యవహరించాలని పేర్కొన్నారు. అధికారులకు ముఖ్య సూచనలు జారీ చేశారు. ప్రతి మండల స్థాయి అధికారి తమ పరిధిలో కార్యక్రమాలను సమర్థవంతంగా నిర్వహించాలి. గ్రామస్థాయిలో ప్రభుత్వ సంక్షేమ పథకాలపై పూర్తి అవగాహన కల్పించాలి. ఆధిప్రసారన్ పోర్టల్‌లో బ్లాక్ స్థాయి, గ్రామ స్థాయి అధికారుల నమోదు తక్షణమే పూర్తి చేయాలి. ప్రతి కార్యక్రమానికి సంబంధించిన ఫోటోలు, నివేదికలు నిర్ణీత సమయంలో అప్లోడ్ చేయాలి. ఆరోగ్యం, విద్య, పరిశుభ్రత, పోషణ, జీవనోపాధి అంశాలపై ప్రత్యేక దృష్టి సారించాలి. అధికారులు గ్రామ సందర్శనలు నిర్వహించి ప్రజల సమస్యలను తెలుసుకొని పరిష్కార చర్యలు చేపట్టాలి. ఆరోగ్య శాఖ సిబ్బంది అన్ని ఏ ఎస్ కే గ్రామాలలో ఆరోగ్య పరీక్షలను సమర్థవంతంగా నిర్వహించాలి. అధికారులు మాట్లాడుతూ, ఈ కార్యక్రమం ద్వారా గిరిజన ప్రాంతాలకు ప్రభుత్వ సేవలు మరింత చేరువ అవుతాయని తెలిపారు. అన్ని శాఖల అధికారులు సమన్వయంతో పనిచేసి కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఏపీవో ఐటిడిఏ చింతూరు శ్రీమతి రామతులసి , నాలుగు మండలాల ప్రత్యేక అధికారులు, మండల అభివృద్ధి అధికారులు, తహసీల్దార్లు, సంబంధిత శాఖల అధికారులు, కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.

# 10 మంది పేకాటరాయుళ్ల అరెస్ట్



**వారి వద్ద నుండి 25,200 రూపాయలు నగదు స్వాధీనం చేసుకున్నట్లు ఎస్ఐ లోకేష్ కుమార్ వెల్లడి..**

**కంబదూరు మే 18: (ప్రజా జ్యోతి) న్యూస్** కంబదూరు మండల పరిధిలోని జెల్లిపల్లి గ్రామ సమీపంలో పేకాట ఆడుతున్నట్లు రాబడి సమాచారం మేరకు తన సిబ్బందితో కలిసి దాడి చేసి 10 మంది నిందితులను అదుపులోకి తీసుకుని వారి వద్ద నుండి 25,200 రూపాయల నగదును స్వాధీనం చేసుకున్నట్లు స్థానిక ఎస్ఐ లోకేష్ కుమార్, సోమవారం మీడియాకు తెలిపారు. ఉన్నత అధికారుల ఆదేశాల మేరకు ఈ దాడులను చేపట్టామని ఆయన చెప్పారు. వీరిపై కేసు నమోదు చేసినట్లు తెలిపారు. మండల వ్యాప్తంగా ఎక్కడైనా సరే పేకాట, బిల్లాటా, మట్కా, ఆన్లైన్ బెట్టింగ్ వంటి అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడితే కఠిన చర్యలు తీసుకుంటామని తెలిపారు.

# పెంచిన పెట్రోల్ డీజిల్ గ్యాస్ ధరలను తగ్గించాలి




**బనగానపల్లె (పలుకూరు) ప్రజాజ్యోతి :మే=18** పలుకూరు గ్రామ శాఖ ఆధ్వర్యంలో నిరసన చేపట్టిన సిపిఐ పలుకూరు శాఖ కార్యదర్శి బాలయ్య సిపిఐ పలుకూరు శాఖ కార్యదర్శి బాలయ్య మాట్లాడుతూ. దేశవ్యాప్తంగా పెట్రోల్ డీజిల్ ధరలను నిరంతరం పెంచుతూ కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం ప్రజలపై తీవ్రమైన ఆర్థిక భారం మోపుతుందని పెట్రోల్ డీలర్ గ్యాస్ ధరలు పెంచుతున్న రాష్ట్ర ప్రభుత్వం ఇంతవరకు నోరు మెదకపోవడం చాలా దారుణమైన పెట్రోల్ డీజిల్ ధరలు పెరగడం వల్ల కేవలం వాహనదారులకే కాదు సామాన్య ప్రజల జీవితాంతం తీవ్ర ప్రభావానికి గురవుతుందని కేంద్ర ప్రభుత్వం అంతర్జాతీయ మార్కెట్లో ముడిచమూరు ధరలు తగ్గిన ప్రజలకు ఎలాంటి ఉపశమనం ఇవ్వకుండా ఎక్సైస్ సుంకాలు పెంచుతూ ప్రజలను పందికొక్కుల దోచుకుంటున్నారని ప్రజల శ్రమ దోపిడీని కార్పొరేట్ శక్తులకు లాభాలు చేకూర్చమే బిజెపి ప్రభుత్వ లక్ష్యంగా పెట్టుకుందని వారు అన్నారు పెట్రోల్ డీజిల్ ధరలు వెంటనే తగ్గించి ప్రజలపై ఆర్థిక భారాన్ని తగ్గియ్యాలని లేనిపక్షంలో ప్రత్యక్ష ఉద్యమాలు చేపడతామని వారులి. ఈ కార్యక్రమంలో సిపిఐ నాయకులు మనోజ్ మహేంద్ర జాన్ పాల్ మహీధర్ సిపిఐ నాయకులు తదితరులు పాల్గొన్నారు

# మైనర్ డ్రైవింగ్, రాష్ డ్రైవింగ్, లైసెన్స్ లేని వారిపై కఠిన చర్యలు

**గొల్లప్రోలు మెయిన్ రోడ్ లోఎస్సై నౌడ్ రామకృష్ణ ప్రత్యేక నిఘా**

**తస్మాత్ జాగ్రత్త కాకినాడ జిల్లా గొల్లప్రోలు (ప్రజా జ్యోతి)** గొల్లప్రోలు ప్రధాన రహదారిపై ట్రాఫిక్ ఇబ్బందులు లేకుండా చేయడం, రహదారి భద్రతను పెంపొందించడమే లక్ష్యంగా గొల్లప్రోలు సబ్ ఇన్స్పెక్టర్ (ఎస్ఐ) నౌడు రామకృష్ణ ఆధ్వర్యంలో పోలీసులు విస్తృత తనిఖీలు చేపట్టారు. నిరంతరం వాహనాల రాకపోకలతో రద్దీగా ఉండే మెయిన్ రోడ్డుపై ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా ట్రాఫిక్‌ను క్రమబద్ధీకరించడంలో ఎస్ఐ రామకృష్ణ తీసుకుంటున్న చొరవపై స్థానికులు హర్షం వ్యక్తం చేస్తున్నారు.

**అవగాహన కల్పిస్తూనే కేసుల నమోదు**

రహదారిపై ప్రయాణించే ప్రతి ఒక్కరూ భద్రతా నియమాలు పాటించాలని ఎస్ఐ స్పష్టం చేశారు. తనిఖీల్లో భాగంగా హెల్మెట్ లేకుండా ప్రయాణిస్తున్న వాహనదారులను నిలిపివేసి, హెల్మెట్ ప్రాధాన్యతను, ప్రాణ రక్షణలో దాని పాత్రను వివరించారు. కేవలం జరిమానాలతో సరిపెట్టకుండా, వాహనదారుల్లో మార్పు తీసుకురావడానికి కౌన్సిలింగ్ ఇస్తూనే, నిబంధనలు ఉల్లంఘించిన వారిపై చట్టప్రకారం కేసులు నమోదు చేశారు.

**నిబంధనలు అతిక్రమిస్తే కఠిన చర్యలు**



డ్రైవింగ్ లైసెన్స్ లేకుండా వాహనాలు నడపడం, బైక్‌లపై ముగ్గురు ప్రయాణించడం (ట్రిబుల్‌రైడింగ్), మరియు మైనర్ డ్రైవింగ్‌లపై ఎస్ఐ రామకృష్ణ తీవ్రంగా స్పందించారు. ప్రమాదాలకు కారణమవుతున్న ఇటువంటి ఉల్లంఘనలపై కఠినంగా వ్యవహరిస్తామని హెచ్చరించారు. మొదటిసారి పట్టుబడిన వారికి నిబంధనలపై పూర్తి అవగాహన కల్పించామని, ఇదే తప్పు మళ్లీ రిపీట్ అయితే మాత్రం రెండోసారి పట్టుబడినప్పుడు వాహనాలను సీజ్ చేయడంతో పాటు కఠినమైన చట్టపరమైన చర్యలు తీసుకుంటామని ఎస్ఐ గట్టిగా హెచ్చరించారు.

**ఎస్ఐ రామకృష్ణపై ప్రశంసల జల్లు**

పట్టణంలో శాంతిభద్రతల పరిరక్షణతో పాటు, ప్రజల ప్రాణాలకు రక్షణ కల్పించే విధంగా ట్రాఫిక్ వ్యవస్థను సక్రమ మార్గంలో పెట్టేందుకు నిరంతరం శ్రమిస్తున్న ఎస్ఐ నౌడు రామకృష్ణ పనితీరుపై సర్వత్రా ప్రశంసలు వ్యక్తమవుతున్నాయి. ముఖ్యంగా మైనర్ డ్రైవింగ్‌ను అరికట్టేందుకు ఆయన తీసుకుంటున్న ప్రత్యేక శ్రద్ధ వల్ల ప్రమాదాలు తగ్గుముఖం పడతాయని స్థానికులు, పెద్దలు కొనియాడుతున్నారు.
నిబంధనలు పాటించి పోలీసులకు సహకరించాలని
గొల్లప్రోలు ఎస్ఐ నౌడ్ రామకృష్ణ, కానిస్టేబుల్ అమ్మిరాజు, పోలీస్ సిబ్బంది ఈ సందర్భంగా ప్రజలను కోరారు.

## వైసీపీ నాయకుల అండదండలతో మైనింగ్ తవ్వకాలు.

**తవ్వకాలకు నిరసనగా స్థానిక ప్రజలు ధర్నా.ఆరోపణ.**



**అనంతగిరి మండలం. మే 18. ప్రజా జ్యోతి న్యూస్.రిపోర్టర్ శంకర్.** అల్లూరి సీతారామరాజు జిల్లా అనంతగిరి మండలం. వాలాసి పంచాయతీ పరిధి గిరిజన గ్రామాల్లో తవ్వకాలు చేపడుతున్న అక్రమ మైనింగ్ లో వైసీపీ పార్టీ నాయకుల అండదండలు ఉన్నాయని ఆరోపిస్తూ స్థానిక గిరిజనులు ధర్నా కార్యక్రమం చేపట్టారు. ముఖ్యంగా వైసీపీ పార్టీ నాయకుడు కుంభ రవిబాబు అనుచరులు అక్రమ మైనింగ్ తవ్వకాలకు ప్రోత్సహిస్తున్నారని స్థానిక గిరిజన నాయకులు వెంకట్. పెండిలి సోమన్న. చంపి లచ్చన్న. సోమన్న. శిల్ప సుబ్బన్న తదితరులు తీవ్రంగా ఆరోపించారు.

## సీఎంఆర్ఎఫ్ నుంచి ఎల్.ఓ.సి మంజూరు...!!



**జి.కొండూరు :( మే 18,ప్రజా జ్యోతి బ్యూరో భట్టిప్రోలు నాగేశ్వరరావు):**అనారోగ్యానికి గురై ఆపదలో ఉన్న పేద కుటుంబానికి ముఖ్యమంత్రి సహాయనిధి (జవీ=ఖీ) నుంచి ఆర్థిక సహాయం మంజూరైంది. మైలవరం ఎమ్మెల్యే వసంత వెంకట కృష్ణప్రసాదు గారి సిఫారసు మేరకు మంజూరైన ఎల్.ఓ.సిని స్థానిక కూటమి నాయకులు సోమవారం లబ్ధిదారురాలికి అందజేశారు. జి.కొండూరు మండలంలోని చెరువు మాధవరం గ్రామానికి చెందిన భూక్యా వరలక్ష్మి ఇటీవల అనారోగ్యానికి గురైంది. ఆమెకు చేయాల్సిన వైద్య చికిత్సలకు సంబంధించి ముఖ్యమంత్రి సహాయనిధి నుంచి ?1,24,200 (ఒక లక్ష ఇరవై నాలుగు వేల రెండు వందలు) మంజూరు చేయబడింది. ఈ నిధులు మెట్రో సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్‌లో చికిత్స కోసం ఉపయోగించబడతాయి. ఈ సందర్భంగా స్థానిక నాయకులు మాట్లాడుతూ సీఎంఆర్ఎఫ్ నుంచి రాజకీయాలకు, పార్టీలకతీతంగా ఆర్థిక చేయూతను అందిస్తున్నట్లు వెల్లడించారు. వైద్యచికిత్సలు పొంది వారంతా ఆరోగ్యకరంగా ఉండాలని ఆకాంక్షించారు. సీఎం చంద్రబాబు గారికి, కూటమి ప్రభుత్వానికి, ఎమ్మెల్యే వసంత కృష్ణప్రసాదు గారికి లబ్ధిదారులు కృతజ్ఞతలు తెలియజేశారు.

## అన్నమయ్య జిల్లా వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ ఎస్సీ సెల్ జిల్లా కార్యదర్శిగా జాల మహేష్



**రాయచో టి మే 18 ప్రజా జ్యోతి** అన్నమయ్య జిల్లా వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ ఎస్సీ సెల్ జిల్లా కార్యదర్శిగా జాల మహేష్ నియామకం పార్టీ శ్రేణుల్లో ఆనందాన్ని నింపింది. పార్టీ ఆవిర్భావం నాటి నుంచి మాజీ ఎమ్మెల్యే గడికోట శ్రీకాంత్ రెడ్డి అడుగుజాడల్లో నడుస్తూ, పార్టీ అధికారంలో ఉన్నా లేకున్నా అహర్నిశలు కష్టపడి పనిచేస్తున్న మహేష్‌కు ఈ పదవి రావడం సంతోషకరమని నాయకులు పేర్కొన్నారు. గౌరవ శ్రీకాంత్ రెడ్డి గారు నేర్పిన విలువలకు కట్టుబడి పార్టీ బలోపేతం కోసం నిరంతరం శ్రమిస్తున్న మహేష్ సేవలను పార్టీ గుర్తించి ఈ బాధ్యతలు అప్పగించిందని తెలిపారు. ఈ సందర్భంగా పలువురు వైఎస్సార్‌సీపీ నాయకులు, కార్యకర్తలు జాల. మహేష్‌కు అభినందనలు తెలుపుతూ, ఆయన మరింత సమర్థంగా పార్టీకి సేవలు అందించాలని ఆకాంక్షించారు.

## లా సెట్‌లో సత్తా చాటిన గూళ్యం గ్రామ యువతి కవిత..



**హాలహర్వి మండలం. ప్రజాజ్యోతి న్యూస్ మే, 18 :-** ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో సోమవారం విడుదలైన లా సెట్ ఫలితాల్లో కర్నూలు జిల్లా ఆలూరు నియోజకవర్గం, హాలహర్వి మండలంలోని గూళ్యం గ్రామానికి చెందిన సన్నమ్మగారి కురువ కవిత రాష్ట్ర స్థాయిలో 621 ర్యాంకు సాధించి ప్రతిభ చాటింది. సాధారణ గ్రామీణ కుటుంబం నుంచి వచ్చిన కవిత తన కష్టపడి చదివే తత్వంతో ఈ విజయాన్ని అందుకొని గ్రామ యువతకు ఆదర్శంగా నిలిచింది. కవిత తల్లిదండ్రులు కురువ లింగ మల్లప్ప, నాగమ్మ. ఆర్థిక పరిస్థితులు ఎంత కష్టంగా ఉన్నా, విద్యే భవిష్యత్తును మార్చగలదనే నమ్మకంతో కవిత నిరంతరం శ్రమించి ఈ విజయాన్ని సాధించింది. ఆమె సాధించిన ర్యాంకుపై కళాశాల అధ్యాపకులు, స్నేహితులు, గ్రామ పెద్దలు, గ్రామస్థులు హర్షం వ్యక్తం చేస్తూ అభినందనలు తెలిపారు. ఈ సందర్భంగా కవిత మాట్లాడుతూ, నా లక్ష్యం న్యాయమూర్తి కావడం. చిన్న గ్రామం నుంచి వచ్చినా పెద్ద లక్ష్యాలు పెట్టుకుంటే సాధించవచ్చని నిరూపించాలనుకుంటున్నాను. పట్టుదల, క్రమశిక్షణ ఉంటే ఏ విద్యార్థి అయినా విజయాన్ని అందుకోగలడు. నేను న్యాయమూర్తిగా ఎదిగి మా కుటుంబానికి, మా గ్రామానికి మంచి పేరు తీసుకురావాలని కోరుకుంటున్నాను అని తెలిపింది. గ్రామీణ ప్రాంతాల విద్యార్థులు కూడా సరైన లక్ష్యం, కష్టపడి చదివే తత్వం ఉంటే ఉన్నత స్థాయికి చేరుకోవచ్చని కవిత విజయం మరోసారి నిరూపించిందని గ్రామస్థులు పేర్కొన్నారు. ప్రస్తుతం ఆమె సాధించిన విజయం గూళ్యం గ్రామ యువతలో కొత్త ఉత్సాహాన్ని నింపుతోంది.

# తాడువాయి ఇళ్ల ప్లాట్లకు లాటరీ నిర్వహిస్తాం

**ఐటీడీఏ పీవో శుభమ్ నొక్వాల్**

**చింతూరు మే 18 ప్రజాజ్యోతి** పోలవరం ప్రాజెక్టు -- ఫేజ్ 1బి పరిధిలో చింతూరు గ్రామ గిరిజనేతర నిర్వాసితులకు తాడువాయి ఆర్ ౘ ఆర్ కాలనీలో ప్లాట్ల కేటాయింపునకు లాటరీ కార్యక్రమం నిర్వహిస్తామని ఐటీడీఏ పీవో శుభమ్ నొక్వాల్ ఒక ప్రకటనలో తెలిపారు. పోలవరం బహుళ ప్రయోజన సేద్యపునీటి ప్రాజెక్టు నిర్మాణం నేపథ్యంలో 41.15 కాంటూర్ స్థాయి పరిధిలో ప్రభావితమవుతున్న మండలంలోని చింతూరు గ్రామ ప్రజలకు సమగ్ర పునరావాసం కల్పించే దిశగా ప్రభుత్వం ప్రత్యేక చర్యలు చేపడుతోందని . ఈ క్రమంలో, గిరిజనేతర నిర్వాసిత కుటుంబాలకు మెరుగైన నివాస సదుపాయాలు, మౌలిక వసతులు, స్థిరమైన జీవన పరిస్థితులు కల్పించేందుకు ఐటిడిఏ చింతూరు ఆధ్వర్యంలో పునరావాస కార్యక్రమాలు వేగవంతంగా అమలు చేయబడు తున్నాయని తెలిపారు .ఈ నేపథ్యంలో, ఏలూరు జిల్లా జంగారెడ్డిగూడెం డివిజన్ పరిధిలోని తాడువాయి గ్రామంలో అభివృద్ధి చేస్తున్న ఆర్ ౘ ఆర్ కాలనీలో ప్లాట్ల కేటాయింపునకు సంబంధించి లాటరీ కార్యక్రమాన్ని 21.05.2026 తేదీన ఉదయం 11.00 గంటలకు డిప్యూటీ డీఎంహెచ్ఓ కార్యాలయం, చింతూరులో నిర్వహించనున్నట్లు ప్రాజెక్టు అధికారి, ఐటిడిఏ చింతూరు వెల్లడించారు. ఈ కార్యక్రమం పోలవరం ప్రాజెక్టు ఫేజ్ -- 1బి పరిధిలోని చింతూరు గ్రామ గిరిజనేతర నిర్వాసిత కుటుంబాల పునరావాస ప్రక్రియలో ఒక ముఖ్యమైన దశగా భావిస్తున్నట్లు తెలిపారు.చింతూరు గ్రామానికి సంబంధించిన పునరావాస ప్రక్రియలో భాగంగా రిహాబిలిటేషన్ ౘ రీసెటిల్‌మెంట్ అధికారి, చింతూరు విడుదల చేసిన డ్రాఫ్ట్ స్కీమ్స్ -- 1 మరియు 2 ఆధారంగా గ్రామ ప్రజల నుండి ఇప్పటికే ఆప్షన్ ఫారాలు స్వీకరించబడినట్లు పేర్కొన్నారు. ప్రజలు తమ కుటుంబ అవసరాలు, ఆర్థిక పరిస్థితులు, వ్యక్తిగత అభిరుచులను పరిగణనలోకి తీసుకొని ప్రభుత్వ నిర్మాణ గృహాలు లేదా స్వీయ నిర్మాణ గృహాల ఎంపికలను నమోదు చేసుకున్నట్లు తెలిపారు. ఈ లాటరీ కార్యక్రమం ద్వారా తాడువాయి ఆర్ ౘ ఆర్ కాలనీలో బ్లాకుల వారీగా ఎన్ని ప్రభుత్వ నిర్మాణ గృహాలు అవసరమవుతున్నాయన్నారు , ఎన్ని స్వీయ నిర్మాణ ప్లాట్లు అవసరమవుతున్నాయనే అంశాలపై స్పష్టత పొందడం ప్రధాన ఉద్దేశ్యమని అధికారులు తెలిపారు. ప్రస్తుతం బ్లాకుల వారీగా తుది కేటాయింపులు నిర్ణయించబడలేదని, ప్రజల నుండి స్వీకరించిన ఆప్షన్ ఫారాల ఆధారంగా అవసరాల అంచనా, వర్గీకరణ, ప్రణాళిక ప్రక్రియ చేపట్టనున్నట్లు వివరించారు. అదేవిధంగా, పునరావాస ౘ పునర్వ్యవస్థీకరణకు సంబంధించిన జి.ఓలో పేర్కొన్న 3వ షెడ్యూల్ ప్రకారం ఆర్ ౘ ఆర్ కాలనీలో కల్పించబడే మౌలిక వసతులు, ప్రజా సౌకర్యాల వివరాలను కూడా ఈ సందర్భంగా ప్రజలకు తెలియజేయనున్నట్లు తెలిపారు. తాగునీటి సదుపాయం, సీసీ రహదారులు, డ్రైనేజీ వ్యవస్థ, విద్యుత్ సరఫరా, వీధి దీపాలు, పాఠశాల భవనాలు, ఆంగన్‌వాడీ కేంద్రాలు, కమ్యూనిటీ హాల్, ఆరోగ్య కేంద్రం, ప్రార్థనా స్థలాలు, మార్కెట్ ప్రదేశాలు, ఇతర ప్రజావసర సదుపాయాలపై గ్రామ ప్రజలకు అవగాహన కల్పించనున్నట్లు పేర్కొన్నారు. ఈ లాటరీ ప్రక్రియను పూర్తిస్థాయిలో పారదర్శకంగా, నిష్పాక్షికంగా నిర్వహించేందుకు అధికారులు అన్ని ఏర్పాట్లు పూర్తి చేసినట్లు తెలిపారు. కార్యక్రమంలో రెవెన్యూ, ఆర్ ౘ ఆర్, ఇంజనీరింగ్, ఐటిడిఏ శాఖల అధికారులు పాల్గొననుండగా, నిర్వాసిత కుటుంబాల ప్రతినిధులు, గ్రామ పెద్దలు, ప్రజాప్రతినిధుల సమక్షంలో లాటరీ నిర్వహించబడుతుందన్నారు . ప్రజల్లో ఎటువంటి




అనుమానాలు లేకుండా, పారదర్శక విధానంలో ప్రతి దశను అమలు చేయనున్నట్లు అధికారులు స్పష్టం చేశారు.పోలవరం ప్రాజెక్టు కారణంగా ప్రభావితమవుతున్న కుటుంబాలకు కేవలం నివాస స్థలం మాత్రమే కాకుండా, అన్ని మౌలిక సదుపాయాలతో కూడిన సమగ్ర పునరావాస కాలనీని అందించడం ప్రభుత్వ లక్ష్యమని ప్రాజెక్టు అధికారి తెలిపారు. నిర్వాసిత కుటుంబాల జీవన ప్రమాణాలు మెరుగుపడే విధంగా సురక్షితమైన, సౌకర్యవంతమైన, స్థిరమైన పునరావాస వాతావరణాన్ని కల్పించేందుకు ప్రభుత్వం కట్టుబడి ఉందన్నారు. చింతూరు గ్రామ ప్రజలు ఈ లాటరీ కార్యక్రమానికి తప్పనిసరిగా హాజరై తమకు సంబంధించిన వివరాలను తెలుసుకొని అధికారులకు సహకరించాలని పి వో తెలిపారు

# శ్రీకాకుళం జిల్లా మెలియాపుట్టి మండలం నడసంద్ర గ్రామంలో పర్యటించిన ప్రత్యేక అధికారి.....



**లిమెలియాపుట్టి (ప్రతినిధి ) ప్రజా జ్యోతి మే 18** శ్రీకాకుళం జిల్లా మెలియాపుట్టి మండలం నడసంద్ర గ్రామంలో పర్యటించిన ప్రత్యేక అధికారి కింజరాపు గణేష్ (ఏఇ )హౌసింగ్. నడసంద్ర చుట్టుప్రక్కల పంచాయతీలైన వసుంధర, కోసమాల, గ్రామాలు స్మశాన వాటిక ఒకవైపే ఉండడం వలన స్మశానం వాటికకు వెళ్లే రహదారి మరియు నదిలోకి దిగే ప్రదేశంలో మెట్లు నిర్మించడం కొరకై ప్రత్యేక అధికారి దృష్టికి ప్రజలు తీసుకురాగా అందుకుగాను ప్రత్యేక అధికారి స్మశాన వాటికకు కావలసిన మెట్లు మరియు వెళ్లే రహదారిని పరిశీలించి నిర్మించేందుకు సానుకూలంగా స్పందించి ప్రభుత్వ దృష్టిలో పెట్టి కార్యాన్ని జరిపించేందుకు ప్రజలకు వివరణ ఇవ్వడం జరిగింది. అంతేకాక ఊర్లో జరుగుతున్న ఉపాధి హామీ పనులను కూడా పరిశీలించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ప్రత్యేక అధికారి కింజరాపు గణేష్, నడసంద్ర పంచాయతీ అభివృద్ధి అధికారి కోన వాసుదేవరావు, ఇంజనీరింగ్ డిపార్ట్మెంట్ అసిస్టెంట్ వెంకట్, రట్టిని పంచాయతీ అభివృద్ధి అధికారి సుహాసిని మహాపాత్రో, ఫీల్డ్ అసిస్టెంట్ టి. వరలక్ష్మి,మాజీ సర్పంచ్ పై. వెంకట్రావు, మాజీ వైస్ సర్పంచ్ సంతోష్ పాడి. గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

# మందుల దుకాణాలు బంద్ పై తహసీల్దార్ కి వినతిపత్రం అందజేత



**కాట్రేనికోన ప్రజాజ్యోతి** డా బి ఆర్ అంబేద్కర్ కొనసీమ జిల్లా ముమ్మిడివరం నియోజకవర్గం కాట్రేనికోన మండలం ఈ నెల 20వ తేదీన అనగా బుధవారం దేశ వ్యాప్తంగా మందులు షాపులు బంద్ నిర్వహిస్తున్నట్లు దానిలో భాగంగా,రాష్ట్ర యూనియన్ పిలుపు మేరకు కాట్రేనికోన మండలం లో కూడా బుధవారం మందుల దుకాణాలు బందు నిర్వహిస్తున్నట్లు, కాట్రేనికోన మండల యూనియన్ అధ్యక్షుడు వట్టూరి సూర్య నారాయణ మూర్తి (సూరిబాబు) ఆధ్వర్యంలో తహసీల్దార్ రవికిరణ్ కి సోమవారం వినతి పత్రం అందజేశారు. ఆ రోజు కస్టమర్లకు ఎటువంటి అసౌకర్యం లేకుండా కాట్రేనికోన గేటు సెంటర్లో గల శ్రీ శివ సాయి కృష్ణ మెడికల్ షాపు తెరిచి ఉంటుందని అయన తెలిపారు.కావున ఈ బంద్ కు అందరూ సహకరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో వట్టూరి మురలీకృష్ణ వింజమూరి శ్రీనివాస్,గంటి వరప్రసాద్,తాత పూడి గోపి,ఆణివిళ్ల మల్లి తదితరులు పాల్గొన్నారు.

# పెట్రోల్, డీజిల్ ధరలు పెంచి ప్రజల నడ్డి విరుస్తున్న కూటమి ప్రభుత్వం






**పెట్రోల్, డీజిల్, గ్యాస్, వంట నూనె ధరల పెంపుపై**

**వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో గుంతకల్లు పట్టణంలో మహా ధర్నా**

**గుంతకల్లు మే 18 (ప్రజా జ్యోతి):** ఎన్నికల ముందు ప్రజలకు మోసపూరిత హామీలు ఇచ్చి అధికారంలోకి వచ్చిన కూటమి ప్రభుత్వం ఇప్పుడు పెట్రోల్, డీజిల్, వంట గ్యాస్, వంట నూనె ధరలను విచ్చలవిడిగా పెంచి సామాన్య ప్రజల నడ్డి విరు స్తోందని వైస్సార్సీపీ అనంతపురం జిల్లా ఉపాధ్యక్షురాలు వై. నైరుతి రెడ్డి, వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ జిల్లా కార్యదర్శి చిన్న బాబు, వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకులు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. మాజీ ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి పిలుపుతో గుంతకల్లు నియోజకవర్గం సమన్వయకర్త,మాజీ శాసన సభ్యులు వై.వెంకటరామి రెడ్డి ఆదేశాల మేరకు గుంతకల్లు పట్టణంలోని వైవీఆర్ కార్యాలయం నుండి శ్రీ పొట్టి శ్రీరాములు సర్కిల్ వరకు భారీ నిరసన ర్యాలీ నిర్వహించి, అనంతరం మహా ధర్నా చేపట్టారు. ఈ సందర్భంగా వైస్సార్సీపీ అనంతపురం జిల్లా ఉపాధ్యక్షురాలు వై. నైరుతి రెడ్డి, వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ జిల్లా కార్యదర్శి చిన్న బాబు మాట్లాడుతూ"ప్రజల సంక్షేమా న్ని పూర్తిగా విస్మరించిన కూట మి ప్రభుత్వం ప్రతి ఇంటిపై ఆర్థిక భారాన్ని మోపుతోంది. పెట్రోల్, డీజిల్, గ్యాస్, వంట నూనె ధరల పెంపుతో రైతు, కార్మికుడు, ఉద్యోగి, మధ్య తరగతి కుటుంబం తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటోంది. ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలను తుంగలో తొక్కి, ఇప్పుడు ప్రజల జేబులు ఖాళీ చేసే పాలన కొనసాగుతోంది" అని మండిపడ్డారు. అలాగే, "ప్రజలను మోసం చేసి అధికారంలోకి వచ్చిన ఈ కూటమి ప్రభుత్వం ధరల నియంత్రణలో పూర్తిగా విఫల మైంది. పెరిగిన ధరలను వెంటనే తగ్గించకపోతే రాష్ట్ర వ్యాప్తంగా మరింత ఉధృతం గా ప్రజా ఉద్యమాలు చేపడతాం" అని హెచ్చరించా రు. ప్రజా వ్యతిరేక నిర్ణయాల తో రాష్ట్ర ప్రజల జీవనాన్ని దుర్భరంగా మార్చిన కూటమి ప్రభుత్వం వెంటనే పెంచిన ధరలను వెనక్కి తీసుకుని సామాన్యులకు ఉపశమనం కల్పించాలని డిమాండ్ చేశారు. అనంతరం ఆర్డీవోకు వినతి పత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షులు ఎం డి ఆర్. ఖలీల్, రాష్ట్ర నాయకులు జింకల రామాంజినేయులు, ఎస్ టి సెల్ రాష్ట్ర ఉపాధ్యక్షు లు గోవింద్ నాయక్, అనుబంధ విభాగాలఅధ్యక్షులు సుంకప్ప, బాబురావు, రంగనాయకులు, అబ్దుల్ బాసిత్,షేక్ మౌలా, తిక్కస్వామి, పవన్, మోతె మస్తాన్, రియాజ్, వంశీయాద వ్, పట్టణ,మండల నాయకు లు, కార్యకర్తలు, అభిమాను లు పెద్ద ఎత్తున పాల్గొని ప్రభుత్వానికి వ్యతిరేకంగా గట్టిగా నినాదాలు చేశారు.

# ప్రజల సమస్యల పరిష్కారానికి ఎమ్మెల్యే నరేంద్ర వర్మ ప్రజా దర్బార్

**బాపట్ల మే 18 (ప్రజా జ్యోతి జిల్లా ప్రతినిధి)**నియోజకవర్గ ప్రజల సమస్యలను నేరుగా తెలుసుకుని వేగంగా పరిష్కరించేందుకు వేగేశన నరేంద్ర వర్మ రాజు ప్రత్యేక దృష్టి సారిస్తున్నారు. ఈ క్రమంలో బాపట్ల మున్సిపల్ కార్యాలయ ప్రాంగణంలో



ఏర్పాటు చేసిన నియోజకవర్గ విజన్ యాక్షన్ ప్లాన్ యూనిట్ (పీ-4) కార్యాలయంలో సోమవారం నిర్వహించిన ప్రజా దర్బార్ కార్యక్రమానికి పెద్ద సంఖ్యలో ప్రజలు హాజరై తమ సమస్యలను ఎమ్మెల్యే దృష్టికి తీసుకువచ్చారు. గ్రామీణ, పట్టణ ప్రాంతాల నుంచి వచ్చిన ప్రజలు తాగునీటి సమస్యలు, డ్రైనేజీ, రహదారుల మరమ్మతులు, పెన్షన్లు, గృహ నిర్మాణాలు, విద్యుత్, రెవెన్యూ, ఆరోగ్య సేవలకు సంబంధించిన వివిధ సమస్యలను వినిపించారు. ప్రతి ఫిర్యాదును ఎమ్మెల్యే స్వయంగా పరిశీలిస్తూ, సంబంధిత శాఖల అధికారులతో ఫోన్‌లో మాట్లాడి తక్షణ చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. పరిష్కారం సాధ్యమైన అంశాలపై అక్కడికక్కడే మార్గదర్శకాలు ఇవ్వగా, మరికొన్ని సమస్యలను ప్రాధాన్యత ఆధారంగా పరిష్కరించేందుకు చర్యలు ప్రారంభించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ప్రజల సమస్యలు తెలుసుకోవడానికి ప్రజా దర్బార్ ఒక వేదిక మాత్రమే కాకుండా, ప్రజలకు ప్రభుత్వం మరింత చేరువయ్యే కార్యక్రమమని అన్నారు. సమస్యల పరిష్కారంలో జాప్యం లేకుండా అధికారులు సమన్వయంతో పనిచేయాలని సూచించారు. ప్రజలు కార్యాలయాల చుట్టూ తిరగకుండా, వారికి అవసరమైన సేవలు అందేలా వ్యవస్థను బలోపేతం చేస్తున్నామని తెలిపారు.ప్రజల నుంచి వచ్చే ప్రతి వినతి ప్రభుత్వానికి ఒక బాధ్యతగా భావిస్తున్నామని, నియోజకవర్గ అభివృద్ధితో పాటు ప్రజా సమస్యల పరిష్కారంపైనా సమాన ప్రాధాన్యత ఇస్తున్నామని ఎమ్మెల్యే పేర్కొన్నారు. ప్రజలకు అందుబాటులో ఉండే ప్రజాప్రతినిధిగా పనిచేయడం తన బాధ్యతగా భావిస్తున్నానని తెలిపారు.కార్యక్రమంలో మున్సిపల్ అధికారులు, వివిధ శాఖల సిబ్బంది, ప్రజాప్రతినిధులు, పార్టీ నాయకులు పాల్గొన్నారు.

# మెలియాపుట్టిలో ఘనంగా యేసు కృప సత్య సువార్త సభలు





**20,000 విరాళం అందించిన ఎమ్మెల్యే మామిడి గోవిందరావు**

**లిమెలియాపుట్టి (ప్రతినిదిపజా జ్యోతి)మ్రే 18** మెలియాపుట్టి మండల కేంద్రంలో ఆధ్యాత్మిక సందడి: సభకు హాజరై ప్రత్యేక ప్రార్థనలు చేసిన ఎమ్మెల్యే ఎంజీఆర్ పాతపట్నం నియోజకవర్గం, మెలియాపుట్టి మండల కేంద్రంలో "యేసు కృప ప్రార్థనా మందిరం సంఘం" ఆధ్వర్యంలో నిర్వహించిన క్రీస్తు కృపా సత్య సువార్త సభలో గౌరవ శాసనసభ్యులు మామిడి గోవిందరావు గారు పాల్గొన్నారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే గారు సభలో పాల్గొని ప్రత్యేక ప్రార్థనలు చేశారు.ఎమ్మెల్యే గారు మాట్లాడుతూ సమాజంలో శాంతి, కరుణ, సోదరభావాన్ని పెంపొందించడంలో ఆధ్యాత్మిక సభలు ఎంతో దోహదప డతాయని అన్నారు. యేసుక్రీస్తు చూపిన ప్రేమ, కరుణ, మానవతా మార్గం ప్రతి ఒక్కరికీ ఆదర్శనీయమని పేర్కొన్నారు. మెలియాపుట్టి మండల కేంద్రంలో ఇలాంటి భక్తి శ్రద్ధలతో కూడిన సువార్త సభలను నిర్వహించడం అభినందనీ యమ న్నారు. నియోజకవర్గ ప్రజలందరూ ఆయురా రోగ్యాలతో, సుఖసంతోషాలతో ఉండాలని, దైవాశీస్సులు ఎల్లప్పుడూ అందరిపై ఉండాలని ఆయన ఆకాంక్షించారు. ప్రజాసేవలో ఎల్లప్పుడూ ముందుంటూ, నియోజకవర్గ అభివృద్ధికి సర్వదా కృషి చేస్తానని ఈ సందర్భంగా ఎమ్మెల్యే గారు పునరుదా ఘటించారు.అనంతరం సభల నిర్వహణకు మరియు దైవకార్యానికి మద్దతుగా తన వంతు సహాయంగా 20,000/- (ఇరవై వేల రూపాయలు) నగదు విరాళాన్ని సంఘ నిర్వాహకులకు అందజేశారు.ఈ కార్యక్రమంలో మండల నాయకులు,దైవజనులు మరియు చుట్టుపక్కల ప్రాంతాల నుండి భారీ సంఖ్యలో తరలివచ్చిన భక్తులు పాల్గొన్నారు.

# ఆంధ్ర ఒరిస్సాబోర్డర్ చెక్ పోస్ట్ లో వాహనాల తనిఖీ.

**ప్రజా జ్యోతి రిపోర్టర్ :-యం. నరేష్. పాతపట్నం** శ్రీకాకుళం జిల్లా ఎస్పీ ఉమామహేశ్వర్ రెడ్డి ఆదేశాల మేరకు సీఐ ఎన్ సన్యాసినాయుడు ఆధ్వర్యంలో పాతపట్నం స్థానిక ఆంధ్ర ఒరిస్సా బోర్డర్ చెక్ పోస్ట్ లో ఎస్సై కే. మధుసూదనరావు తన సిబ్బందితో కలిసి సోమవారం వాహనాల తనిఖీ నిర్వహించారు. ఒరిస్సా నుంచి వచ్చే ప్రతి వాహనాన్ని క్షుణ్ణంగా పరిశీలించారు. మత్తు పదార్థాలు, పొగాకు, గంజాయి, వంటి ప్రభుత్వం నిషేధించబడిన పదార్థాల తరలింపు, విక్రయింపులపై ప్రత్యేక నిఘా ఉంచామని అందువలన ప్రతి వాహనాన్ని తనిఖీ చేసినట్లు తెలిపారు. వాహనాల నడిపేవారు సరైన పత్రాలు ఉండాలని, మద్యం సేవించి వాహనాలు నడిపే వారికి చట్టపరమైన చర్యలు తీసుకుంటామని ఎస్ఐ మధుసూదనరావు సూచించారు.





# సీనియర్స్ సిటిజన్స్ సంక్షేమ సంఘం కు నూతన కార్యవర్గం ఎన్నిక. అధ్యక్షునిగా యర్రంశెట్టి. వెంకటరత్నం







**పాలకొల్లు.. ప్రజాజ్యోతి రిపోర్టర్ కొట్టి రామం. మే 18 పాలకొల్లు.** సీనియర్స్ సిటిజన్స్ సంక్షేమ సంఘం కు నూతన కార్యవర్గం ఏకగ్రీవంగా ఎన్నికయ్యింది. స్థానిక పెన్షనర్స్ సంఘ భవనంలో సోమవారం జరిగిన సర్వ సభ్య సమావేశం లో ఎన్నికల సమన్వయకర్త గా జిల్లా ప్రధాన కార్యదర్శి చిట్టి వెంకయ్య గారు వ్యవహరించగా సభ్యులు నూతన కార్యవర్గం ను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. గౌరవ అధ్యక్షులుగా వంగా నరసింహారావు అధ్యక్షులుగా యర్రంశెట్టి వెంకట రత్నం. ప్రధాన కార్యదర్శి గా జి ఎస్ ఎన్ మూర్తి కోశాధికారి గా పి.సత్య ప్రతాప్ రాజు ఆర్గనైజింగ్ కార్యదర్శిగా దాట్ల రామకృష్ణంరాజు , ఉపాధ్యక్షులుగా అడ్డాల వాసుదేవరావు, కొండ్రెడ్డి సూర్యనారాయణ,కలిదిండి నరసింహ రాజు, కొల్లి నరసింహమూర్తి, కార్యదర్శులు గా కలిదిండి వేంకట పతివర్మ, పెనుగొండసూర్యనారాయణ, రాయి సూర్యనా రాయణ (సూరిబాబు) కంచి వివి సత్యనారాయణ సలహా మండలి సభ్యులు గా వేగేశ్న వెంకట తిరుపతి రాజు, అత్యం ఆదిశేషారావు ,మాఘంబాలకొండలరావు, ముత్యాల రామా రావు కార్యనిర్వాహక సభ్యులుగా సలాధి సత్యనారా యణ మూర్తి, ముక్కు లక్ష్మీ నరసింహం (బాబు) గెద్దాడ ఫణీంద్రుడు,మానెం ధన గణేశ్వరరావు, కంచర్ల వెంకట సూర్యనారాయణ ( గౌరి) గోడి నాగ మోహనరావు,పిల్లా బాలాజీ, యర్రమిల్లి నరసింహారావు యర్రా అజయ్ కుమార్,చిలుకూరి చిట్టి బుల్లెమ్మ లు ఎన్నికయ్యారు వీరిచే జిల్లా ప్రధాన కార్యదర్శి ప్రమాణస్వీకారం చేయించారు .తొలుత పాలకొల్లు శాఖ ప్రధాన కార్యదర్శి జి ఎస్ ఎన్ మూర్తి స్వాగతం ఉపన్యాసం లో ఇప్పటివరకు సంఘం యొక్క సంక్షేమ కార్యక్రమాలు వివరాలు తెలియజేశారు. సభాధ్యక్షులు వంగా నరసింహారావు మాట్లాడుతూ పట్టణానికి పరిమితమైన సంఘాన్ని నియోజక స్థాయికి విస్తరించే క్రమంలో ... సేవా లక్ష్యం కలిగిన నూతన కార్యవర్గాన్ని ఏకగ్రీవంగా ఎంపిక చేయ్యటం జరిగిందని తెలియజేశారు. అధ్యక్షులు గా ఏకగ్రీవంగా ఎన్నికైన యర్రంశెట్టి వెంకట రత్నం మాట్లాడుతూ ఇంట్లో పిల్లలు వృద్ధులైన తల్లిదండ్రులను శారీరకంగా, మానసికంగా, వేదింపులకు గురిచేస్తే కేంద్ర ప్రభుత్వం 2007 లో రూపొందించిన తల్లితండ్రుల సంరక్షణ,పోషణ చట్టం అమలు కొరకు రెవెన్యూ డివిజనల్ అధికారి ని న్యాయం చెయ్యమని కొరతామన్నారు..సలహామండలి ,కార్యవర్గం సమిష్టి కృషితో సంఘం నియోజకవర్గం స్థాయిలో అభివృద్ధి చెయ్యటానికి కృషిచేస్తానని అన్నారు. తనను అధ్యక్షునిగా ఎన్నుకున్నందుకు అయన కృతజ్ఞతలు తెలియజేసారు. జిల్లా ప్రధాన కార్యదర్శి కొటికలపూడి చిట్టీ వెంకయ్య మనఇంట్లోఉండేవయోవృద్ధులు మన ఇంటికి మార్గదర్శకులని భవిష్యత్ తరాలకు స్ఫూర్తిదాతలని అన్నారు. వారి నిస్వార్థ జీవితాన్ని మొత్తం కుటుంబానికి ధారపోసి శారీరకం గా , మానసికంగా బలహీనపడి కుటుంబ సభ్యుల ఆదరణ,ఆప్యాయతలు కరువై ఉండటమే కాకుండా అనారోగ్యం, ఒంటరితనం, ఆర్థిక సమస్యలు, సరైన భద్రత లేకపోవడం లాంటి సమస్యలు ఎదుర్కొంటున్నవారు ఉంటారన్నారు. నిరాదరణకు గురైన వయో వృద్ధుల భద్రత, బరోసా కొరకు మన సీనియర్స్

# ప్రజలు, పోలీస్ సిబ్బందికి మెరుగైన సదుపాయాలపై ఎస్పీ దృష్టి

**పీజీఆర్ఎస్‌కు వచ్చే ప్రజలు,**

**పోలీస్ సిబ్బందికి ఆధునిక వాటర్ డిస్పెన్సర్ల ఏర్పాటు**









**బాపట్ల మే 18 (ప్రజా జ్యోతి జిల్లా ప్రతినిధి)** బాపట్ల జిల్లా పోలీస్ శాఖ ప్రజా సమస్యల పరిష్కారానికి ప్రాధాన్యతనిస్తూ, అదే సమయంలో ప్రజలు మరియు పోలీస్ సిబ్బంది సంక్షేమంపైనా ప్రత్యేక దృష్టి సారిస్తోంది. ఈ నేపథ్యంలో జిల్లా పోలీస్ ప్రధాన కార్యాలయంలో సోమవారం నిర్వహించిన ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమంలో జిల్లా ఎస్పీ బి.ఉమామహేశ్వర్ ఐపీఎస్ ప్రజల అర్జీలను స్వయంగా స్వీకరించి, వాటిని చట్టపరిధిలో విచారించి నిర్ణీత గడువులోగా పరిష్కరిస్తామని భరోసా ఇచ్చారు.జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి వచ్చిన 45 మంది అర్జీదారులు కుటుంబ కలహాలు, అత్తారింటి వేధింపులు, ఆస్తి తగాదాలు, భూ వివాదాలు, ఆర్థిక మోసాలు తదితర సమస్యలను ఎస్పీ దృష్టికి తీసుకువచ్చారు. ప్రతి అర్జీని క్షుణ్ణంగా పరిశీలించిన ఎస్పీ సంబంధిత అధికారులతో మాట్లాడి వేగవంతమైన విచారణ చేపట్టి బాధితులకు న్యాయం జరిగేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. పరిష్కార చర్యలపై నివేదికలను జిల్లా పోలీస్ కార్యాలయానికి పంపాలని సూచించారు.ఇక ఎండల తీవ్రతను దృష్టిలో ఉంచుకుని పీజీఆర్ఎస్ కార్యక్రమాలకు, ఇతర అవసరాల కోసం జిల్లా పోలీస్ కార్యాలయానికి వచ్చే ప్రజలు, అలాగే విధుల్లో ఉండే పోలీస్ సిబ్బంది దాహార్తిని తీర్చేందుకు వోల్టాస్ కంపెనీకి చెందిన ఆధునిక వాటర్ డిస్పెన్సర్లను ఎస్పీ ప్రారంభించారు. మొత్తం మూడు వాటర్ డిస్పెన్సర్లను ఏర్పాటు చేసినట్లు తెలిపారు. వీటిలో రెండు ఏఆర్ కార్యాలయం, డీపీఓలో విధులు నిర్వహించే సిబ్బందికి, మరొకటి ప్రజల వినియోగానికి అందుబాటులో ఉంచినట్లు చెప్పారు.ప్రజలకు అవసరమైన మౌలిక సదుపాయాలు కల్పించడంలో భాగంగానే ఈ చర్యలు చేపట్టినట్లు ఎస్పీ పేర్కొన్నారు. పోలీస్ శాఖ ఎల్లప్పుడూ ప్రజల భద్రతతో పాటు సిబ్బంది సంక్షేమానికీ ప్రాధాన్యత ఇస్తుందని తెలిపారు.ప్రస్తుత వేసవి తీవ్రతను దృష్టిలో ఉంచుకుని ప్రజలు అప్రమత్తంగా ఉండాలని, బయటకు వెళ్లేవారు తప్పనిసరిగా తమ వెంట మంచినీటి బాటిల్ తీసుకెళ్లాలని సూచించారు. డీహైడ్రేషన్‌కు గురికాకుండా తరచూ నీరు, మజ్జిగ, నిమ్మరసం వంటి ద్రవాలు తీసుకోవాలని చెప్పారు.ఈ కార్యక్రమాల్లో సీసీఎస్ డీఎస్పీ పి.జగదీష్ నాయక్, ఎస్‌బీ ఇన్స్పెక్టర్ జి.నారాయణ, పీజీఆర్ఎస్ సెల్ ఇన్స్పెక్టర్ కె.శ్రీనివాసరావు, అడ్మిన్ ఆర్ఐ షేక్ మౌలుద్దీన్. పిజిఆర్ఎస్ ఎస్ ఐ రాజ్యలక్ష్మి తదితర పోలీస్ అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

# పీజీఆర్ఎస్ అర్జీల పరిష్కారంపై అధికారులకు జేసీ దిశానిర్దేశం







**బాపట్ల మే 18 (ప్రజా జ్యోతి జిల్లా ప్రతినిధి)** ప్రజల నుంచి వచ్చే సమస్యల పరిష్కారంలో అధికారులు మరింత బాధ్యతాయుతంగా వ్యవహరించాలని జిల్లా జాయింట్ కలెక్టర్ భావన వశిష్ట సూచించారు. స్థానిక కలెక్టరేట్‌లో సోమవారం నిర్వహించిన పీజీఆర్ఎస్ కార్యక్రమంలో ఆమె ప్రజల నుంచి అర్జీలు స్వీకరించి, సంబంధిత శాఖల అధికారులతో సమస్యలపై సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా జేసీ మాట్లాడుతూ ప్రజలు ప్రభుత్వంపై నమ్మకంతో తమ సమస్యలను పీజీఆర్ఎస్ ద్వారా తెలియజేస్తున్నారని, వాటి పరిష్కారంలో ఆలస్యం జరగకుండా అధికారులు క్షేత్రస్థాయిలో పరిశీలన చేపట్టాలని ఆదేశించారు. కార్యక్రమంలో మొత్తం 196 అర్జీలు అందినట్లు తెలిపారు. కొన్ని సమస్యలకు అక్కడికక్కడే పరిష్కార మార్గం చూపగా, మరికొన్ని అంశాలను విచారణకు పంపిస్తూ సంబంధిత శాఖల అధికారులకు దిశానిర్దేశం చేశారు.పీజీఆర్ఎస్ పరిష్కారాల్లో నాణ్యత ప్రమాణాలు పాటించాలని, ప్రతీ అర్జీపై సమగ్ర పరిశీలన అనంతరం చర్యలు తీసుకోవాలని జేసీ స్పష్టం చేశారు. ఇకపై ప్రతిరోజు, వారానికోసారి, నెలవారీగా పీజీఆర్ఎస్ అర్జీలపై ప్రత్యేక పర్యవేక్షణ, సమీక్ష సమావేశాలు నిర్వహిస్తామని తెలిపారు. మండల స్థాయి అధికారులు ప్రతి సోమవారం నిర్వహించే పీజీఆర్ఎస్ కార్యక్రమాలకు తప్పనిసరిగా హాజరుకావాలని, గైర్హాజరైతే చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.మండల స్థాయిలో పెండింగ్‌లో ఉన్న అర్జీలపై ఆమె ఆరా తీశారు. ముఖ్యంగా దేవాదాయ శాఖ, జలవనరుల శాఖలకు సంబంధించిన ఫిర్యాదుల పరిష్కారంపై సమీక్ష నిర్వహించారు. కర్లపాలెం మండలంలో వచ్చిన అర్జీలను ఆన్‌లైన్‌లో నమోదు చేయాలని సూచించారు. పీజీఆర్ఎస్ అర్జీల పరిష్కారంపై ప్రజల అభిప్రాయ సేకరణ కూడా చేపడతామని తెలిపారు. ప్రస్తుతం పెండింగ్‌లో ఉన్న అర్జీలపై ప్రత్యేక ఆడిట్ నిర్వహించాలని అధికారులను ఆదేశించారు. జనగణన ప్రక్రియ ఇంకా ప్రారంభం కాని ప్రాంతాల్లో వెంటనే చర్యలు తీసుకుని వేగవంతం చేయాలని సూచించిన జేసీ, జనగణనను సమర్థవంతంగా నిర్వహించాలని అధికారులకు దిశానిర్దేశం చేశారు. ఈ కార్యక్రమంలో డీఆర్వో జి. గంగాధర్ గౌడ్, జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ ఎస్. విజయమ్మ, డీపీవో యల్. ప్రభాకరావు, వివిధ శాఖల జిల్లా అధికారులు పాల్గొన్నారు.

## దేవస్థాన నిధుల మంజూరుకు ఎమ్మెల్యే ఏలూరికి అభినందనలు



**పర్చూరు మే 18 (ప్రజా జ్యోతి ప్రతినిధి)**ఇనగల్లు గ్రామంలోని శ్రీ వెంకటేశ్వర స్వామి దేవస్థానం నిర్మాణానికి శ్రీవాణి ట్రస్ట్ ద్వారా రూ.20 లక్షల నిధులు మంజూరు కావడంతో గ్రామంలో ఆనంద వాతావరణం నెలకొంది. ఈ నిధుల సాధనలో కీలకంగా వ్యవహరించిన ఏలూరి సాంబశివరావు ను గ్రామ నాయకులు, దేవస్థాన కమిటీ సభ్యులు శాలువాతో ఘనంగా సత్కరించారు. దేవాలయ నిర్మాణ పనులు వేగంగా పూర్తి కావడానికి ఈ నిధులు ఎంతో ఉపయోగపడతాయని గ్రామ పెద్దలు తెలిపారు. భక్తులకు మెరుగైన ఆధ్యాత్మిక వాతావరణం కల్పించేందుకు ఎమ్మెల్యే ప్రత్యేక శ్రద్ధ చూపుతున్నారని కొనియాడారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే ఏలూరి సాంబశివరావు మాట్లాడుతూ గ్రామాల్లో దేవాలయాల అభివృద్ధి ద్వారా ఆధ్యాత్మిక చైతన్యం పెంపొందుతుందని అన్నారు. భక్తులకు అవసరమైన సౌకర్యాల కల్పనతో పాటు ఆలయ నిర్మాణ పనులను నాణ్యతతో పూర్తి చేసేలా కృషి చేస్తామని తెలిపారు.కార్యక్రమంలో స్థానిక నాయకులు, దేవస్థాన కమిటీ సభ్యులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

## పెట్రోల్. డీజిల్ ధరల పెంపుపై అరకుమండల కేంద్రంలో వైయస్సార్ పార్టీ నాయకులు నిరసనర్యాలీ.



**అనంతగిరి మండలం. మే 18. ప్రజా జ్యోతి న్యూస్.రిపోర్టర్ శంకర్.** అల్లూరి సీతారామరాజు జిల్లా. అరకు నియోజకవర్గ. అరకు మండల కేంద్రంలో అరకు నియోజకవర్గం వైఎస్ఆర్ పార్టీ ఎమ్మెల్యే రేగ మత్స్యలింగం ఆధ్వర్యంలో పెట్రోల్.డీజిల్ ధరల పెంపుకు నిరసనగా పార్టీ నాయకులు కార్యకర్తలు నిరసన ర్యాలీ కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ పెంచిన ధరలను వెంటనే తగ్గించాలని లీటర్ పెట్రోలుకుమూడు రూపాయలు పెంచడం వల్ల వాహనదారులు తీవ్ర ఇబ్బందులు పడే పరిస్థితి ఏర్పడిందని. కేంద్ర.రాష్ట్ర ప్రభుత్వాలకు ప్రజలపై ఎంత సిద్ధ. శుద్ధి ఉందో తెలుస్తుందనిఆరోపించారు. ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు. అనంతరం అనంతగిరిమండల వైయస్సార్ పార్టీ అధ్యక్షుడు కోర్రా సూరి మాట్లాడుతూ సామాన్య ప్రజల నడ్డి విరిచడమే కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల ఉద్దేశమని పెట్రోల్.డీజిల్ ధరలతగ్గించే వరకు వైయస్సార్ పార్టీ పోరాడుతుందనిఅధ్యక్షుడు అన్నారు. నిరసన ర్యాలీ కార్యక్రమంలో అధ్యక్షుడు సూరి వాహనానికి తాడు బిగించి ర్యాలీ సమయంలో లాగుతున్న దృశ్యం చూపర్లను ఆకర్షించింది. రానున్న రోజులలో మరింత ధరలు పెరిగితే వాహనదారుల పరిస్థితి ఈ విధంగా ఉంటాదని గుర్తు చేశారు.

## వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ కడప జిల్లా బీసీ విభాగం ఎగ్జిక్యూటివ్ మెంబర్ గా భీముడు



**బద్వేల్ స్టాప్ రిపోర్టర్ మే 18 (ప్రజా జ్యోతి)** వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ కడప జిల్లా బీసీ విభాగం ఎగ్జిక్యూటివ్ మెంబర్‌గా బద్వేల్ మున్సిపాలిటీ పరిధిలోని తొట్టి గారి పల్లె గ్రామానికి చెందిన ప్రబల వీటి కరిముల్లా (భీముడు) నియమితులయ్యారు. వైఎస్సార్సీపీ అధినేత, మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి ఆదేశాల మేరకు ఈ నియా మకం జరిగింది. ఎమ్మెల్సీ డి.సి. గోవిందరెడ్డి,బద్వేల్ ఎమ్మెల్యే డాక్టర్ సుధా, మున్సిపల్ మాజీ చైర్మన్ వాకమళ్ల రాజగోపాల్ రెడ్డి మరియు పలువురు ముఖ్య నాయకుల సహకారంతో భీముడుకు ఈ బాధ్యతలు అప్పగించినట్లు పార్టీ వర్గాలు తెలిపాయి. కడప జిల్లా బీసీ విభాగం ఎగ్జిక్యూటివ్ మెంబర్‌గా నియమితులైన భీముడు సోమవారం బద్వేల్ ఎమ్మెల్యే డాక్టర్ సుధా గారిని మర్యాదపూర్వకంగా కలుసుకున్నారు. ఈ సందర్భంగా వారికి శాలువా కప్పి కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ సందర్భంగా భీముడు మాట్లాడుతూ... వైఎస్సార్సీపీలో తాము చేసిన సేవలను గుర్తించి, ఈ పదవిని అప్పగించడం ఎంతో సంతోషంగా ఉందన్నారు. తన నియామకానికి సహకరించిన ఎమ్మెల్సీ డి.సి. గోవిందరెడ్డి, ఎమ్మెల్యే సుధా, మాజీ మున్సిపల్ చైర్మన్ రాజగోపాల్ రెడ్డి మరియు ఇతర సీనియర్ నాయకులకు ఆయన ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో పార్టీ విజయమే లక్ష్యంగా తన వంతు కృషి చేస్తానన్నారు.

## బాధిత కుటుంబాలను పరామర్శించిన మాజీ స్పీకర్ తమ్మినేని



**ఆమదాలవలస, ప్రజాజ్యోతి న్యూస్:** ఇటీవల మృతి చెందిన పలు కుటుంబాలను మాజీ స్పీకర్ , రాష్ట్ర వైఎస్సార్సీపీ వ్యవహారాల కమిటీ సభ్యులు తమ్మినేని సీతారాం పరామర్శించారు. ముదాలవలస మండలం బెలమాం గ్రామంలో రాష్ట్ర ప్రచార విభాగం జాయింట్ సెక్రెటరీ బెండి గాంధీ చిన్నాయన బెండి సరోజ్ ఇటీవల మృతి చెందారు. వంజంగిపేట గ్రామంలో పొన్నాడ కూర్మినాయుడు , పాతపట్నం నియోజకవర్గం మెలి యాపుట్టి మండలం వసుంధర గ్రామంలో మాజీ పిఏసిఎస్ అధ్యక్షుడు సలాన బాలరాజు కుమార్తె దీప్తి ఇటీవల మృతి చెందారు. ఆయా కుటుంబాలను సోమవారం తమ్మినేని సీతారాం పరామర్శించారు. మృతికి గల కారణాలను అడిగి తెలుసుకున్నారు. ఆ కుటుంబాలను వాదార్చి తన ప్రగాఢ సానుభూతి తెలియజేశారు. ఈ కార్యక్రమంలో వైఎస్ఆర్ పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# ఈ నెల 20వ తేదీ ఆల్ ఇండియా సమ్మె సందర్భంగా చాగలమర్రిలో మెడికల్ షాపులు బంద్



యం ఆర్ ఓ కు వినతి పత్రం అందజేసిన చాగలమర్రి మెడికల్ షాపుల యజమాన్యులు.....



**చాగలమర్రి , మే 18 ( ప్రజాజ్యోతి న్యూస్ ) ;** నంద్యాల జిల్లా మండల కేంద్రమైన చాగలమర్రి పట్టణంలో మే 20వ తేదీ అఖిల భారత కెమిస్టుల సమాఖ్య ఆల్ ఇండియా సమ్మె సందర్భంగా చాగలమర్రి తాశీల్దారుకు వినతి పత్రం అందజేశారు. చాగలమర్రిలోని పలు మెడికల్ షాపుల బంద్ కు పిలుపునివ్వాలని కోరారు. ఈ సమ్మెకు అపోలో ఫార్మసీ , మెడ్ ప్లస్ షాపు వాళ్లు కూడా సమ్మెలో పాల్గొనాలని పిలుపునిచ్చారు. ఆన్లైన్లో మందుల అమ్మకాలను వ్యతిరేకిస్తూ బంద్కు పిలుపునిచ్చిన ఆల్ ఇండియా ఆర్గనైజేషన్ కెమిస్ట్ అండ్ డ్రగ్గిస్ట్. కోవిడ్ సమయంలో కేంద్రం ఇచ్చిన ఆదేశాలను రద్దు చేయాలని డిమాండ్. ఆన్లైన్లో నకిలీ, ప్రమాదకర మందులు సరఫరా చేస్తున్నారని ఆరోపణలు. ప్రజల ఆరోగ్యం దృష్టిలో పెట్టుకుని ఆన్లైన్ సేవలకు ఫుల్స్టాప్ పెట్టాలని డిమాండ్. మూతపడనున్న 12.40 లక్షలకు పైగా మెడికల్ షాపులు. మెడికల్ షాపుల నిర్వాహకులు మాట్లాడుతూ ఫోన్ చేస్తే అత్యవసర మందులు మాత్రమే ఇవ్వబడును అని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మెడికల్ షాపు నిర్వాహకులు తొమ్మండ్రు నాగేంద్ర కుమార్ , శివ , మల్లెం మురళి కృష్ణ , సురేంద్ర , షేక్ మహబూబ్ హుస్సేన్ ,బడిగెంచల రఘురామ్ , వెంకటరమణ , తదితరులు పాల్గొన్నారు.

# గ్రామస్థాయిలో ఎమ్మార్పీఎస్ బలోపేతానికి కార్యాచరణ



**బాపట్ల మే 18 (ప్రజా జ్యోతి జిల్లా ప్రతినిధి)** బాపట్ల జిల్లాలో ఎమ్మార్పీఎస్, ఎంఎస్పీ, ఎంఈఎఫ్ అనుబంధ సంఘాల జిల్లా కమిటీ సమావేశం ఎమ్మార్పీఎస్ జిల్లా అధ్యక్షుడు దుడ్డు వందనం మాదిగ అధ్యక్షతన నిర్వహించారు. పద్మశ్రీ మందకృష్ణ మాదిగ ఆదేశాల మేరకు జరిగిన ఈ సమావేశంలో గ్రామస్థాయిలో సంస్థ బలోపేతం, ఎస్సీ వర్గీకరణ ఫలాలపై విస్తృత చర్చ జరిగింది. ఈ సందర్భంగా ఎమ్మార్పీఎస్, ఎంఎస్పీ బాపట్ల జిల్లా ఇన్ఛార్జ్ మంద పెంచలయ్య మాదిగ మాట్లాడుతూ, మూడు దశాబ్దాల పాటు సాగిన ఉద్యమ ఫలితంగా వచ్చిన ఎస్సీ వర్గీకరణ అవకాశాలను మాదిగ యువత సద్వినియోగం చేసుకుని విద్య, ఉద్యోగ రంగాల్లో ముందుకు రావాలని పిలుపునిచ్చారు. ఎంఎస్పీ జిల్లా అధ్యక్షుడు బుడంగుంట్ల లక్ష్మీనరసయ్య మాదిగ మాట్లాడుతూ గ్రామస్థాయిలో ఎమ్మార్పీఎస్ను మరింత బలోపేతం చేయాలని, చదువు పట్ల అవగాహన కల్పించేందుకు కార్యకర్తలు కృషి చేయాలని సూచించారు. ఎమ్మార్పీఎస్ బాపట్ల నియోజకవర్గ అధ్యక్షుడు తగరపు రవి మాట్లాడుతూ జూలై 7న జరగనున్న ఎమ్మార్పీఎస్ 32వ ఆవిర్భావ దినోత్సవాన్ని ప్రతి మాదిగపల్లెలో ఘనంగా నిర్వహించాలని అన్నారు. గ్రామ కమిటీలు లేని ప్రాంతాల్లో కొత్త కమిటీలు ఏర్పాటు చేసి, రానున్న 40 రోజుల్లో జెండా దిమ్మలు నిర్మించాలని నిర్ణయించినట్లు తెలిపారు. త్వరలో నియోజకవర్గాల వారీగా సమావేశాలు నిర్వహించి క్షేత్రస్థాయి నాయకత్వాన్ని సమాయత్తం చేయనున్నట్లు వెల్లడించారు. కార్యక్రమంలో బాపట్ల పట్టణ ఎమ్మార్పీఎస్ అధ్యక్షుడు తాళ్లూరి రాజేష్, జిల్లా ఉపాధ్యక్షుడు నల్లూరి కిషోర్ మాదిగ, వేమూరు నియోజకవర్గ ఇన్ఛార్జ్ నన్నిపాముల నాగేశ్వరరావు, జిల్లా ప్రధాన కార్యదర్శి యాజలి గోపి, సీనియర్ నేత సుందరబాబుతో పాటు నాయకులు డేవిడ్, సన్నీ, దావీదు, నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

# పెంచిన పెట్రోల్, డీజిల్ ధరలు తక్షణమే తగ్గించాలి







**- సామాన్యుడిపై పెనుభారం మోపుతున్న కూటమి సర్కార్**

**- వైసిపి నియోజకవర్గ సమన్వయ కర్త చింతాడ రవికుమార్**

**ఆమదాలవలస, ప్రజాజ్యోతి న్యూస్:** పెంచిన పెట్రోల్, డీజిల్ ధరలను తక్షణమే తగ్గించాలని వైసిపి ఆమదాలవలస నియోజకవర్గం సమన్వయ కర్త చింతాడ రవికుమార్ డిమాండ్ చేశారు. ఈ మేరకు శ్రీకాకుళం జిల్లా ఆమదాలవలస పట్టణంలో వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో సోమవారం ఉదయం భారీ ఆందోళన ర్యాలీ నిర్వహించారు. వైఎస్సార్సీపీ అధినేత వైఎస్ జగన్ మోహన్ రెడ్డి ఆదేశాల మేరకు, రాష్ట్రవ్యాప్త నిరసనల్లో భాగంగా స్థానిక నియోజకవర్గ కేంద్రంలో వైఎస్సార్సీపీ పార్టీ శ్రేణులతో పెద్ద ఎత్తున ఎద్దుల బండి పై నిరసన వ్యక్తం చేశారు. ముందుగా వైయస్సార్ విగ్రహానికి పూలమాలు వేసి నివాళులర్పించారు. అనంతరం తాసిల్దార్ కార్యాలయం వరకు వచ్చి ప్లకార్డులు , వైసీపీ జెండాలు.. నినాదాలతో ర్యాలీ సాగింది. ఈ ర్యాలీలో కూటమి ప్రభుత్వానికి వ్యతిరేకంగా పెద్ద పెట్టున నినాదాలు చేశారు. ఈ సందర్భంగా చింతాడ రవికుమార్ మాట్లాడుతూ.. ఎన్నికల ముందు పెట్రోల్, డీజిల్ ధరలను తగ్గిస్తామని రంగురంగుల హామీలు ఇచ్చిన చంద్రబాబు ప్రభుత్వం, అధికారంలోకి రాగానే ఆ నిగ్గు తేల్చకుండా ధరలను భారీగా పెంచి సామాన్యుడి నడ్డి విరిచిందని ధ్వజమెత్తారు. దేశంలోనే అత్యధికంగా ఆంధ్రప్రదేశ్లో ఇంధన ధరలు ఉండటం దారుణమన్నారు. పెట్రోల్, డీజిల్ ధరల పెంపు వల్ల రవాణా ఛార్జీలు పెరిగి, నిత్యావసర వస్తువుల ధరలు ఆకాశాన్నంటుతున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. దీనివల్ల మధ్యతరగతి కుటుంబాలు, ఆటో కార్మికులు, రైతులు, చిన్న వ్యాపారులు తీవ్ర ఆర్థిక ఇబ్బందుల్లో కూరుకుపోతున్నారని మండిపడ్డారు. ఇప్పటికైనా ప్రభుత్వం కళ్లు తెరిచి పెంచిన ఇంధన ధరలను తగ్గించి, ప్రజలకు ఉపశమనం కలిగించాలని డిమాండ్ చేశారు. ర్యాలీ అనంతరం వైఎస్సార్సీపీ శ్రేణులు స్థానిక తాసిల్దార్ కార్యాలయానికి చేరుకుని తాసిల్దారు ను కలిసి వినతిపత్రం అందజేశారు. ఇప్పటికైనా ప్రభుత్వం స్పందించి పెట్రో ధరల భారాన్ని తగ్గించకుంటే, సామాన్య ప్రజలను భాగస్వామ్యం చేస్తూ మున్ముందు తమ ఆందోళనలను మరింత ఉధృతం చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో నాలుగు మండలాల వైఎస్సార్సీపీ నాయకులు , కార్యకర్తలు పాల్గొన్నారు.

## వ్యవసాయ, పశువైద్య విశ్వవిద్యాలయాలకు వెంటనే రెగ్యులర్ వైస్ ఛాన్సలర్లను నియమించాలి

**కౌలు రైతుల రాష్ట్ర కార్యవర్గ సభ్యులు, ఏ పి రైతు సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి వంగిమల్ల రంగారెడ్డి**



**రాయచోటి, మే-18 ప్రజా జ్యోతి** రాష్ట్రంలోని వ్యవసాయ, పశువైద్య, ఉద్యాన మరియు మత్స్య విశ్వవిద్యాలయాలకు వెంటనే రెగ్యులర్ వైస్ ఛాన్సలర్లను నియమించాలని కౌలు రైతుల రాష్ట్ర కార్యవర్గ సభ్యులు, ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి వంగిమల్ల రంగారెడ్డి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ మేరకు రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడుకు కలెక్టర్, ఆర్డిఒ, తహసీల్దార్ల ద్వారా విజ్ఞాపన సమర్పించినట్లు తెలిపారు. ఈ సందర్భంగా నిర్వహించిన విలేఖరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో వ్యవసాయ విద్య, పరిశోధన, విస్తరణ సేవలు, పశుసంపద అభివృద్ధి, ఉద్యానవన పురోగతి, మత్స్య సంపద వృద్ధి, గ్రామీణాభివృద్ధి, ఆహార భద్రత బలోపేతంలో ఈ విశ్వవిద్యా లయాలు కీలకపాత్ర పోషిస్తు న్నాయని పేర్కొన్నారు. వేలాది మంది విద్యార్థులు, పరిశో ధకులు, శాస్త్రవేత్తలు, రైతులకు ఈ సంస్థలు సేవలంది స్తున్నా యని తెలిపారు. ప్రస్తుతం పలు విశ్వవిద్యాలయాల్లో వైస్ ఛాన్స లర్ పదవులు ఖాళీగా ఉండడం లేదా ఇన్ఛార్జ్ వ్యవస్థతో కొనసాగించడంవల్ల విద్యా పరిపాలన, విధాన నిర్ణయాలు, నియామకాలు, పదోన్నతులు, పరిశోధన సమన్వయం, నిధుల సమీకరణ, అక్రిడిటేషన్, సంస్థాగత అభివృద్ధి, విద్యార్థుల సంక్షేమం వంటి అంశాలపై ప్రతికూల ప్రభావం పడుతోందని ఆందోళన వ్యక్తం చేశారు. విశ్వవిద్యాలయాల సమగ్ర అభివృద్ధి, పరిపాలనా స్థిరత్వం, విద్యా నాణ్యత, పారదర్శకతను కాపాడటానికి రెగ్యులర్ వైస్ ఛాన్సలర్ల నియామకం అత్యవసరమని పేర్కొన్నారు. సరైన ఎంపిక విధానం ద్వారా నియమితులయ్యే వైస్ ఛాన్సలర్లు సంస్థల విశ్వసనీయతను, సామర్థ్యాన్ని మరింత పెంపొందిస్తారని తెలిపారు. అందువల్ల రాష్ట్ర ప్రభుత్వం వెంటనే చర్యలు తీసుకుని వ్యవసాయ, పశువైద్య, ఉద్యాన మరియు మత్స్య విశ్వవిద్యాలయాలకు రెగ్యులర్ వైస్ ఛాన్సలర్లను నియమించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో రాయచోటి ఏరియా సిపిఐ కార్యదర్శి సిద్దిగల శ్రీనివాసులు, రైతు సంఘం రాయచోటి ఏరియా అధ్యక్షులు వి హరినాథ నాయుడు, కె వెంకటరమణ, రామాపురం మండల అధ్యక్ష కార్యదర్శులు నవీన్ కుమార్ రెడ్డి, షబ్బీర్ బాషా,ఆంజనేయులు తదితరులు పాల్గొనడం జరిగింది.

## అర్జీలను త్వరగా పరిష్కరించాలి

**- తహసీల్దార్ సంజీవ రెడ్డి**



**దువ్వూరు,మే18 (ప్రజా జ్యోతి)** ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమం ద్వారా స్వీకరించిన అర్జీలకు అర్జీదారులను వెంటనే పరిష్కరించాలని తహసిల్దార్ సంజీవరెడ్డి మండల అధికారులను ఆదేశించారు. సోమవారం తహసిల్దార్ కార్యాలయం నందు ప్రజా సమస్యల పరిష్కార వేదిక ద్వారా అర్జీల స్వీకరణ కార్యక్రమం చేశారు. ఈ కార్యక్రమానికి తహసీల్దార్ సంజీవరెడ్డి,వివిధ శాఖల మండల అధికారులు హాజరై ప్రజల నుండి ఫిర్యాదులను స్వీకరించారు. ఈ కార్యక్రమంలో ఎంఈఓ రమణయ్య ఆర్డబ్ల్యూఎస్ ఏఈ శివకుమార్,ఐసిడిఎస్ సూపర్వైజర్ వరలక్ష్మి ,ఉపాధి హామీ ఏపీవో లక్ష్మీ నారాయణ, మండల సర్వే యర్ మదన్ కుమార్ రెడ్డి,హౌసింగ్ వర్క్ ఇన్స్పెక్టర్ సత్యనారాయణ పాల్గొన్నారు.

## పెట్రోల్ ధరల పెంపుపై బాపట్లలో వైఎస్సార్సీపీ నిరసన ర్యాలీ



**బాపట్ల మే 18 (ప్రజా జ్యోతి జిల్లా ప్రతినిధి)** పెట్రోల్ ధరల పెంపును నిరసిస్తూ బాపట్లలో వైఎస్సార్సీపీ నాయకులు, కార్యకర్తలు భారీ ర్యాలీ నిర్వహించారు. ఎన్నికల సమయంలో ధరలు తగ్గిస్తామని హామీ ఇచ్చిన కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత ప్రజలపై భారం మోపుతోందని నాయకులు విమర్శించారు. మాజీ ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి, మాజీ ఉపసభాపతి కోన రఘుపతి పిలుపు మేరకు నిర్వహించిన ఈ నిరసన ర్యాలీ వైఎస్సార్సీపీ కార్యాలయం నుంచి ప్రారంభమై క్లాక్ టవర్, పాత బస్టాండ్ మీదుగా తహసీల్దార్ కార్యాలయం వరకు కొనసాగింది. ఈ సందర్భంగా కార్యకర్తలు ప్రభుత్వ వ్యతిరేక నినాదాలు చేస్తూ పెంచిన పెట్రోల్ ధరలను వెంటనే తగ్గించాలని డిమాండ్ చేశారు. ర్యాలీలో వైఎస్సార్సీపీ పట్టణ అధ్యక్షుడు కాగిత సుధీర్ బాబు రిక్షా తొక్కుతూ నిరసన తెలపగా, జిల్లా దివ్యాంగ విభాగం అధ్యక్షుడు చల్లారామయ్య వాహనాన్ని తాడుతో లాగుతూ పెరిగిన ధరల ప్రభావాన్ని వినూత్నంగా ప్రదర్శించారు. ఈ దృశ్యాలు స్థానికులను ఆకట్టుకున్నాయి. అనంతరం మాజీ మార్కెట్ యార్డ్ చైర్మన్ గవిని కృష్ణమూర్తి మాట్లాడుతూ ప్రజలకు ఇచ్చిన హామీలను ప్రభుత్వం అమలు చేయాలని, పెట్రోల్ ధరలను తగ్గించకపోతే ప్రజాగ్రహాన్ని ఎదుర్కోవాల్సి వస్తుందని హెచ్చరించారు. కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షుడు కోకి రాఘవరెడ్డి, ప్రచార కమిటీ అధ్యక్షుడు వడ్డె ముక్కల డేవిడ్, యువజన విభాగం జిల్లా అధ్యక్షుడు కోకిలగడ్డ చెంచయ్య, విద్యార్థి విభాగం అధ్యక్షుడు ఎల్లావుల సోహిత్తో పాటు పలువురు నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## నేడే జనవాణి కార్యక్రమం



**బుట్టాయగూడెం మే18(ప్రజాజ్యోతి):-** ప్రజా సమస్యల పరిష్కారానికి వేదికగా నిర్వహిస్తున్న జనవాణి కార్యక్రమం మంగళవారం బుట్టాయగూడెం మండల కేంద్రంలోని ఎంపిడిఓ కార్యాలయంలో ఉదయం 10 గంటల నుండి జరగనున్నట్లు పోలవరం శాసనసభ్యులు చిర్రి బాలరాజు తెలిపారు. సోమవారం ఎమ్మెల్యే బాలరాజు మాట్లాడుతూ ప్రజల సమస్యలను ప్రత్యక్షంగా తెలుసుకుని తక్షణ పరిష్కారానికి చర్యలు తీసుకునే లక్ష్యంతో ఈ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నామని అన్నారు. బుట్టాయగూడెం మండలంలోని అన్ని గ్రామ పంచాయతీల ప్రజలు తమ వ్యక్తిగత, సామాజిక,ప్రభుత్వ సంబంధిత సమస్యలను ఫిర్యాదు రూపంలో నేరుగా అందజేసి ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఎమ్మెల్యే చిర్రి బాలరాజు కోరారు.

## పెట్రోల్, డీజిల్ ధరల పెంపుపై ఉరవకొండ లో ఈరోజు వైయస్ఆర్ సీపీ నిరసన.




**మే 18 ప్రజాజ్యోతి న్యూస్ రాయలసీమ ఇంచార్జ్ శ్రీనివాస్ నాయుడు :-** దేశంలో అన్ని రాష్ట్రాల కంటే ఏపీలోనే పెట్రోల్, డీజిల్ రేట్లు. దాంతో ధరలు తగ్గించాలని డిమాండ్ చేస్తూ ఉరవకొండ తహసీల్దార్ కార్యాలయంలో వినతిపత్రాలు అందజేషాము. పెట్రోల్, డీజిల్ రేట్లు ఎప్పుడు తగ్గిస్తావు చంద్రబాబు నాయుడు గారు అని ఉరవకొండ మాజీ ఎమ్మెల్యే వై.విశ్వేశ్వర్ రెడ్డి నీలాదిసారు. టవర్ క్లాక్ నుంచి ట్రాక్టర్ ను తహసీల్దార్ కార్యక్రమం వరకు తోసుకుంటూ వెళ్లారు. ఈ కార్యక్రమం లో ఉరవకొండ జడ్పీటీసీ భర్త ఏసీ ఎర్రిస్వామి,ఎంపీపీ నరసింహులు,టౌన్ పట్టణ కన్వీనర్ ఈడిగ ప్రసాద్, మత్తులురు అశోక్, మురగిరిపల్లి ఓబన్న,కూడేరు వైస్ ఎంపీపీ దేవా,వైస్సార్ కాంగ్రెస్ పార్టీ ప్రచార కమిటీ అధ్యక్షులు శ్రీనివాస్ నాయుడు,మాజీ సర్పంచులు మీనుగా బసవరాజు,నాగరాజు, శ్రీరాములు, మేకల సిద్దార్థ మరియు వైసీపీ నాయకులు గశీదోడి మారేష్,కొడికి గోవింద్,జోగి వెంకటేష్, రైతులు సంగం నాయకులు పాల్గొన్నారు.

# 50 సంవత్సరాల ఏజ్ లిమిట్ పెట్టి కార్మికుల పొట్ట కొడుతున్న పద్మావతి ఏజెన్సీ టెండర్ రద్దు చేయాలి

**ప్రభుత్వ ఆసుపత్రిలో తొలగించిన పారిశుద్ధ్య కార్మికులను యదావిధిగా కొనసాగించాలి**

**కార్మికులకు ప్రతి నెలా వేతనాలు,పే స్లిప్పులు ఇవ్వాలి**

**ఐఖ్య పోరాటాలు ద్వారానే కార్మిక హక్కులు సాధించుకుందాం!!**

**ఏఐటీయూసీ రాష్ట్ర ఉప ప్రధాన కార్యదర్శి జె.రాజారెడ్డి**

**మదనపల్లి మే 18 ప్రజా జ్యోతి** మదనపల్లి ప్రభుత్వ ఆసుపత్రిలో 50 సంవత్సరాల ఏజ్ లిమిట్ పెట్టి కార్మికుల పొట్ట కొడుతున్న పద్మావతి ఏజెన్సీ టెండర్ రద్దు చేయాలని, తొలగించిన పారిశుద్ధ్య కార్మికులను యదావిధిగా కొనసాగించాలి ఏఐటీయూసీ రాష్ట్ర ఉప ప్రధాన కార్యదర్శి జె.రాజారెడ్డి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.మదనపల్లి ప్రభుత్వ ఆసుపత్రిలో తొలగించిన పారిశుద్ధ్య కార్మికులను యదావిధిగా విధుల్లోకి తీసుకోవాలని కోరుతూ సోమవారం స్థానిక ఎస్టీయు కార్యాలయంలో ఏఐటీయూసీ ఆధ్వర్యంలో రౌండ్ టేబుల్ సమావేశం ఏర్పాటు చేశారు.ఈ సందర్భంగా రాజారెడ్డి మాట్లాడుతూ రాయలసీమ జిల్లాల్లో ప్రభుత్వ ఆసుపత్రిలో పనిచేస్తున్న పారిశుద్ధ్య కార్మికులకు పద్మావతి ఏజెన్సీ యాజమాన్యం కార్మికుల హక్కులు హరిస్తూ అనేక సంవత్సరాలుగా పనిచేస్తున్న పారిశుద్ధ్య కార్మికులకు 50 సంవత్సరాల ఏజ్ లిమిట్ నిబంధనలు పెట్టి 50 సంవత్సరాలు పూర్తి అయ్యాయని సాకుతో రాయలసీమ జిల్లాల్లో అనేక మందిని తొలగించి కార్మిక కుటుంబాలను రోడ్డున పడేసిన పద్మావతి ఏజెన్సీ ని రద్దు చేయాలని ప్రభుత్వాన్ని కోరారు.కూటమి ప్రభుత్వ పాలనలో చిరుద్యోగులకు కాంట్రాక్టు కార్మికులకు రక్షణ లేకుండా పోయిందని అంతకుముందు ఉన్న ఏజెన్సీలు ఎవరు చేయలేని పని పద్మావతి ఏజెన్సీ 50 సంవత్సరాల ఏజ్ లిమిట్ పెట్టడం దుర్మార్గమని పద్మావతి ఏజెన్సీని కూటమి ప్రభుత్వం ప్రోత్సహిస్తున్నదని కారణంగా రాయలసీమ జిల్లాల్లో కార్మిక కుటుంబాలు వీధిన పడ్డాయని దీనికి బాధ్యత కూటమి నేతలే వహించాలని, ముఖ్యమంత్రి చంద్రబాబు లోకేష్ బాబు పవన్ కళ్యాణ్ చొరవ చూపి



ఆరోగ్యశాఖ మంత్రితో మాట్లాడి పద్మావతి ఏజెన్సీ ఏజ్ లిమిట్ తొలగించాలని ఆసుపత్రిలో అనేక సంవత్సరాలుగా పనిచేస్తున్న పారిశుద్ధ్య కార్మికులను తొలగించడం అత్యంత దుర్మార్గమైన చర్య అన్నారు. కార్మికుల ఐక్య పోరాటాల ద్వారానే కార్మిక హక్కులు సాధించుకుందామని తొలగించిన కార్మికులను యధావిధిగా విధుల్లోకి తీసుకునే అంతవరకు పోరాటాలు సాగిస్తామని తెలిపారు.సీపీఐ జిల్లా సహాయ కార్యదర్శి తోపు కృష్ణప్ప,సిఐటియు మదనపల్లి పట్టణ కార్యదర్శి ప్రబాకర్ మాట్లాడుతూ అనేక సంవత్సరాలుగా పనిచేస్తున్న పారిశుద్ధ్య కార్మికులకు ముందస్తు ఎలాంటి నోటీసు ఇవ్వకుండా అక్రమంగా, ఉన్నపలంగ తొలగించడం అన్యాయమని, ప్రభుత్వ శాఖల్లో పనిచేస్తున్న ఉద్యోగులు 62 సంవత్సరాల పాటు సర్వీసులో ఉండాలని చెపుతున్న పాలకులే పారిశుద్ధ్య కార్మికులను 50 సంవత్సరాల వరకు పనిచేయాలని అటువంటి కార్మిక ద్రోహి పద్మావతి ఏజెన్సీ యాజమాన్యం టెండర్ ఎలా ప్రోత్సాహించారని ఆరోపించారు.బహుజన సేన రాష్ట్ర అధ్యక్షుడు శ్రీచందు, వీసీకే పార్టీ రాష్ట్ర నాయకులు ముత్యాల మోహన్ కాంగ్రెస్ యువజన విభాగం జిల్లా అధ్యక్షుడు ఆనంద్, యువశక్తి ఫౌండేషన్ అధ్యక్షుడు గణేష్ మాట్లాడుతూ మదనపల్లి ప్రభుత్వ ఆసుపత్రిలో అనేక సంవత్సరాలుగా రోగులకు, ఆసుపత్రిని సుబ్రంచేస్తున్న పారిశుద్ధ్య కార్మికులకు పద్మావతి ఏజెన్సీ యాజమాన్యం అన్యాయం చేస్తోందని మదనపల్లి శాసనసభ్యులు చొరవ చూపి ప్రభుత్వంతో మాట్లాడి తొలగించిన పారిశుద్ధ్య కార్మికులను యదావిధిగా విధుల్లోకి తీసుకురావడానికి కృషి చేయాలని, కార్మికులకు న్యాయం జరిగే వరకు కార్మికులకు అండగా ఉంటామని తెలిపారు.ఈ కార్యక్రమంలో ఏఐటీయూసీ జిల్లా ప్రధాన కార్యదర్శి సాంబశివ, జిల్లా ఉపాధ్యక్షుడు వేణు గోపాల్ రెడ్డి,మదనపల్లి నియోజకవర్గ కార్యదర్శి ముభారక్,పట్టణ కార్యదర్శి తిరమల, పారిశుద్ధ్య కార్మికులు లక్ష్మి పార్వతి,లలిత, అలివేలు, మున్సిపల్ వర్కర్స్ యూనియన్ నాయకులు జానకి, రాధా, ఇంద్రాణి, భాస్కర్ తదితరులు పాల్గొన్నారు

# చుక్కా పగడాలమ్మ మృతికి మాజీ సభాపతి సంతాపం





**– పగడాలమ్మ కుటుంబాన్ని పరామర్శించిన తమ్మినేని సీతారాం**

**మెళియాపుట్టి, ప్రజాజ్యోతి న్యూస్:** మెళియాపుట్టి మండలం ముక్తాపురం గ్రామంలో పాతపట్నం మాజీ ఎమ్మెల్యే (1972--1978) స్వర్గీయ చుక్కా పగడాలమ్మ కుటుంబ సభ్యులను మాజీ శాసనసభ స్పీకర్ శ్రీకాకుళం వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ పార్లమెంటరీ సమన్వయకర్త తమ్మినేని సీతారాం పరామర్శించారు. తన ప్రగాఢ సానుభూతిని వ్యక్తం చేశారు.ఈ సందర్భంగా స్వర్గీయ పగడాలమ్మ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించిన తమ్మినేని,ఆమె రాజకీయ జీవితం,ప్రజాసేవా తత్వం, నిరాడంబర వ్యక్తిత్వాన్ని స్మరించుకున్నారు.పాతపట్నం నియోజకవర్గ అభివృద్ధి కోసం ఆమె చేసిన కృషి చిరస్మరణీయమని కొనియాడారు.ప్రజల సమస్యలను తన సమస్యలుగా భావిస్తూ సేవా దృక్పథంతో రాజకీయాల్లో కొనసాగిన నాయకురాలిగా ఆమె ప్రత్యేక గుర్తింపు పొందారని పేర్కొన్నారు.రాజకీయాలను పదవుల కోసం కాకుండా ప్రజాసేవకు సాధనంగా భావించిన అరుదైన నాయకుల్లో చుక్కా పగడాలమ్మ ఒకరని తమ్మినేని సీతారాం అన్నారు.అధికారంలో ఉన్న సమయంలో ప్రజలకు అందుబాటులో ఉంటూ,సామాన్య ప్రజల సంక్షేమానికే ప్రాధాన్యతనిచ్చారని గుర్తుచేశారు.ప్రజా సేవే పరమావధిగా భావించి నిస్వార్థ రాజకీయాలకు ఆమె నిలువెత్తు నిదర్శనమని పేర్కొన్నారు.ప్రస్తుతం రాజకీయాల్లో ఉన్న నాయకులు ఆమె జీవన విధానం,సేవాభావం, తన జీవనశైలిని ఆదర్శంగా తీసుకోవాల్సిన అవసరం ఉందన్నారు.ప్రజల ఆశీస్సులతో ప్రజాప్రతినిధిగా ఎదిగి, అనంతరం కూడా సాధారణ జీవితాన్ని గడపడం ఆమె మహోన్నత వ్యక్తిత్వానికి నిదర్శనమన్నారు. ఈ కార్యక్రమంలో పాతపట్నం నియోజకవర్గ వైయస్సార్ పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# పి జి ఆర్ ఎస్ అర్జీల పరిష్కారం పై ప్రత్యేక దృష్టి పెట్టాలి






**జిల్లా కలెక్టర్ నిశాంత్ కుమార్**

**మదనపల్లి, మే 18 ప్రజా జ్యోతి** మదనపల్లి కలెక్టరేట్లోని పిజిఆర్ఎస్ హాలులో సోమవారం అన్నమయ్య జిల్లా మదనపల్లి ప్రజా సమస్యల పరిష్కార వేదిక (పబ్లిక్ గ్రీవెన్స్ రీడ్రసెల్ సిస్టం, పిజిఆర్ఎస్) కార్యక్రమంలో భాగంగా జిల్లాలోని ఆయా మండలాల నుంచి వివిధ రకాల సమస్యలతో వచ్చిన అర్జీదారుల నుండి జిల్లా కలెక్టర్ నిశాంత్ కుమార్ అర్జీలను స్వీకరించారు.ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ తోపాటు జాయింట్ కలెక్టర్ శివ్ నారాయణ శర్మ, మదనపల్లి సబ్ కలెక్టర్ చల్లా కళ్యాణి, డిఆర్ఓ చంద్రశేఖర్ రెడ్డి,సర్వే శాఖ ఏడి భరత్ కుమార్ లు అర్జీలను స్వీకరించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ.. పి జి ఆర్ ఎస్ అర్జీల పరిష్కారం పై ప్రత్యేక దృష్టి పెట్టాలని జిల్లా కలెక్టర్ నిశాంత్ కుమార్ అధికారులను ఆదేశించారు. అర్జీలను వేగవంతంగా, నాణ్యతగాపరిష్కరించాలన్నారు. ఎలాంటి పెండింగ్ లేకుండా అర్జీలను పరిష్కరించాలని, గ్రీవెన్స్ పై ఎప్పటికప్పుడు మానిటర్ చేయాలని, ఇందులో ఎలాంటి అలసత్వం ఉండరాదన్నారు. సమస్యలను సత్వరమే పరిష్కరించేందుకు చర్యలు తీసుకోవాలని ఆయా శాఖల అధికారులను ఆదేశించారు. అర్జీలను గడువులోపు అత్యంత నాణ్యతగా పరిష్కరించాలని అధికారులను ఆదేశించారు. అనంతరం వివిధ సమస్యలతో వచ్చిన ప్రజల నుండి అర్జీలను స్వీకరించారు.ప్రజల నుండి అందిన కొన్ని విజ్ఞప్తులు పిటీఎం మండలం, గడ్డంవారి వీధిలో కాపురం ఉండు కె.వేమ నారాయణ తను మద్దయ్య గారి పల్లి రెవెన్యూ గ్రామంలో సర్వేనెంబర్ 469 లో 38.50 సెంట్ల భూమిని మరియు సర్వేనెంబర్ 472/2 లో 0.42 సెంట్ల భూమిని గతంలో కొనుగోలు చేయడం జరిగిందని సదరు భూమి ని ఆన్లైన్ చేసి వన్ బి ని మంజూరుచేయాల్సిందిగా కలెక్టర్ కు విన్నవించుకున్నారు. నిమ్మనపల్లి మండలం, వాచవేటి వారి పల్లి పంచాయతీ పరిధిలోని గొల్లపల్లి కు చెందిన బి. రెడ్డమ్మ ప్రభుత్వం ద్వారా వికలాంగ పింఛను మంజూరు చేయాలని జిల్లా కలెక్టర్ కు దరఖాస్తును సమర్పించారు.పెద్ద తిప్ప సముద్రం మండలం, ఉప్పర వారి పల్లి కు చెందిన సి. రాజన్న తనకు ఎలాంటి ఆస్తిపాస్తులు లేవని,కుటుంబం గడవడానికి చాలా కష్టంగా ఉందని తమకు ఎలాంటి ఆధారము లేదని ప్రభుత్వం ద్వారా వృద్ధాప్య పెన్షన్ ను మంజూరు చేయాలని దరఖాస్తును సమర్పించారు.ఈ కార్యక్రమంలో వివిధ రకాల సమస్యలపై మొత్తంగా 314 అర్జీలను దరఖాస్తుదారులు సమర్పించారు. ఈ సమస్యలన్నీ నిర్ణీత గడువులోగా పరిష్కరించాలని సంబంధిత అధికారులకు ఎండార్స్ చేస్తూ ఆదేశాలు జారీ చేశారు.ఈ కార్యక్రమంలో వివిధ శాఖల జిల్లా స్థాయి అధికారులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# సామాజిక బాధ్యతలో సంస్కృతిసంరక్ష ణలో ఎల్లప్పుడూ ముందంజలో చరసాల కుటుంబం



**రామాపురం మే 18 ప్రజా జ్యోతి** అన్నమయ్య జిల్లా రామపురం మండలం కల్పనాయని చెరువులో మన పెద్దల నమ్మకాలు, ఆచారాలు కేవలం నమ్మకాలు మాత్రమే కాదు అవి మన ఊరి సంస్కృతికి, జీవన రేఖలకు ప్రతీకలు.మన కల్పనాయుని చెరువు గ్రామ పెద్ద చెరువు ఉత్తర-ఉత్తర భాగంలో వెలిసిన ఆ విష్ణుమూర్తి మరియు ఆంజనేయ స్వామి వారల మహిమలు ఎంతో గొప్పవి. పూర్వం వర్షాభావ పరిస్థితులు ఏర్పడినప్పుడు కప్పకు పూజ చేసి, ఊరంతా ఊరేగించి ఇక్కడ దేవుడి ముందర వదిలేవారట ఆ కప్ప తూర్పు వైపు గానీ, ఈశాన్యం వైపు గానీ వెళ్తే తప్పకుండా వర్షం వస్తుందని మన పెద్దల నమ్మకం. ఎన్నో సందర్భాలలో ఇది నిజమైంది.మొన్నటి 2025లో కూడా ఈ ఆచారాన్ని గ్రామస్థులంతా భక్తితో నిర్వహించారు.తరతరాలుగా వస్తున్న మన పెద్దల విశ్వాసాలతో పాటుఇక్కడ గుంటికి, బండకు ప్రతిష్టించిన ఈ పవిత్ర దేవతా రూపాలను కాపాడుకోవడం,సంరక్షించుకోవడం మన అందరి బాధ్యత అందులో భాగంగానే, చరసాల కుటుంబం తరపున ఉడుతా భక్తిగా ఆ స్వామివార్ల దేవతా రూపాలకు ఆచ్చాదన (నీడ/షెడ్) ఏర్పాటు చేసే మహద్భాగ్యం మాకు లభించింది. ఈ దైవకార్యంలో భాగస్వామ్యమయ్యే అవకాశం ఇచ్చినందుకు ఆ భగవంతునికి శతకోటి వందనాలు సమర్పించుకుంటు న్నాము.ఈ సంస్కృతి, సాంప్రదాయాలు ఇలాగే నిలిచి ఉండాలని, ఆ దేవుని ఆశీస్సులు మన గ్రామంపై, ప్రజలపై ఎల్లప్పుడూ ఉండాలని మనస్ఫూర్తిగా కోరుకున్నారు.

# బుట్టాయగూడెం శివాలయంలో ఘనంగా అన్న సమారాధన

**ప్రతి సోమవారం నిరంతరాయంగా నిర్వహణ**

**ఆలయ కమిటీ సభ్యుల వెల్లడి**



**ఎటపాక, మే 18 (ప్రజాజ్యోతి):** ఎటపాక మండలం బుట్టాయగూడెంలోని శివాలయం సోమవారం భక్తుల కోలాహలంతో ఆధ్యాత్మిక శోభను సంతరించుకుంది. ఆలయంలో భక్తులకు ప్రతి సోమవారం అన్న సమారాధన కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు ఆలయ కమిటీ సభ్యులు ప్రకటించారు. ఈ సందర్భంగా సోమవారం ఉదయం ఆలయ ప్రాంగణంలో స్వామివారికి ప్రత్యేక పూజలు, అభిషేకాలు నిర్వహించారు. అనంతరం భక్తులకు భారీ ఎత్తున అన్నప్రసాద వితరణ చేపట్టారు. ఈ సందర్భంగా ఆలయ కమిటీ సభ్యులు మాట్లాడుతూ.. భక్తుల సహకారంతో ఇకపై ప్రతి సోమవారం నిరంతరంగా ఈ అన్న సమారాధన కార్యక్రమాన్ని కొనసాగిస్తామని పేర్కొన్నారు. స్వామివారిని దర్శించుకునేందుకు వచ్చే భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని ఈ సత్కార్యాన్ని విజయవంతం చేయాలని వారు కోరారు. ఆధ్యాత్మిక వాతావరణంలో జరిగిన ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు కుసుమరాజు సురేష్, కిలారు రాజశేఖర్, అరవ కామేశ్వరరావు, సరియం బోజ్జి, పులుసు కోటేశ్వరరావుతో పాటు గ్రామస్తులు, భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని తీర్థప్రసాదాలు స్వీకరించారు.

# ఎన్నికల హామీలను తుంగలో తొక్కిన కూటమి ప్రభుత్వం.

**మాజీ ఎమ్మెల్యే రెడ్డి శాంతి.**




**ప్రజాజ్యోతిరిపోర్టర్ :- యం. నరేష్. పాతపట్నం** చమురు ధరల పెంపుతో సామాన్యుడి నడ్డి విరుస్తున్న టీడీపీ కూటమి ప్రభుత్వం. రాష్ట్రంలో గతంలో ఎన్నడూ లేని విధంగా పెట్రోలు, డీజిల్ ధరలను పెంచుతూ చంద్రబాబు నాయుడు నేతృత్వంలోని కూటమి ప్రభుత్వం తీసుకున్న నిర్ణయం అత్యంత దుర్మాం ్గమైనదని వైఎస్ఆర్సీపీ రాష్ట్ర క్రమశిక్షణ కమిటీ సభ్యులు, మాజీ ఎమ్మెల్యే శ్రీమతి రెడ్డి శాంతి మండిపడ్డారు. ఎన్నికలకు ముందు తమ మేనిఫెస్టోలో పెట్రోలు, డీజిల్ ధరలను తగ్గిస్తాం, సామాన్యుడిపై భారం పడకుండా చూస్తాం అని అబద్ధపు హామీలు ఇచ్చి అధికారంలోకి వచ్చిన తెలుగుదేశం పార్టీ, ఇప్పుడు ఆ హామీలను పూర్తిగా విస్మరించింది. తగ్గించడం పక్కన పెడితే, దేశంలోనే ఎక్కడా లేని విధంగా ఆంధ్రప్రదేశ్లో అత్యధిక ధరలకు విక్రయిస్తూ ప్రజలను నిలువునా దోచుకుంటోంది.పెట్రో ధరల పెంపు కేవలం వాహనదారులకే పరిమితం కాదు. దీనివల్ల నిత్యావసర వస్తువుల రవాణా ఖర్చులు పెరిగి, సామాన్య ప్రజల ఇంటి బడ్జెట్ తలకిందులవుతోంది. ఇప్పటికే ధరల పెరుగుదలతో సతమతమవుతున్న పేద, మధ్యతరగతి ప్రజలపై ఇది ఒక పెను భారం అన్నారు. డీజిల్ ధరల పెంపు వల్ల సాగు ఖర్చులు పెరిగి రైతన్నలు కుదేలవుతున్నారు. మరోవైపు రవాణా రంగం తీవ్ర సంక్షోభంలో కూరుకుపోతోంది. లారీ యజమానులు, ఆటో డ్రైవర్లు తమ జీవనోపాధిని కోల్పోయే పరిస్థితి ఏర్పడింది.అధికారంలోకి వచ్చిన నాటి నుంచి ప్రజల ప్రయోజనాలను గాలికొదిలేసి, ఖజానా నింపుకోవడమే లక్ష్యంగా ప్రభుత్వం పనిచేస్తోందన్నారు. సూపర్ సిక్స్ అని ఊదరగొట్టిన కూటమి నేతలు, ఇప్పుడు ప్రజలపై సూపర్ భారాలు వేస్తున్నారని ఎద్దేవా చేశారు.

# ప్రజల సమస్యలను పరిష్కరించే దిశగా సిరిపురం తెజేశ్వరరావు.





**ప్రజాజ్యోతి రిపోర్టర్ :- యం. నరేష్. పాతపట్నం** ప్రజా సమస్యలను అధికారుల దృష్టికి తీసుకెళ్లి పరిష్కారం లభించేలా బిజెపి రాష్ట్ర అధ్యక్షులు పివిఎన్ మాధవ్ ఆదేశాల మేరకు, శ్రీకాకుళం జిల్లా భారతీయ జనతా పార్టీ అధ్యక్షులు సిరిపురం తేజేశ్వరరావు అధ్యక్షతన జనతా వారధి కార్యక్రమం. శ్రీకాకుళం జిల్లా ప్రజా పరిషత్ కార్యాలయం ఆవరణలో ప్రజా సమస్యలను స్వీకరించిన బీజేపీ నాయకులు, కార్యకర్తలు. బీజేపీ నాయకులు మాట్లాడుతూ జిల్లాలోని సమస్యలను,ప్రజలు ఎదుర్కొంటున్న ఇబ్బందులను అధికారులకు తెలియజేసి, ప్రజా సమస్యల పరిష్కారమే లక్ష్యంగా బిజెపి పనిచేస్తుందని తెలిపారు. అలాగే జిల్లా లో బీజేపీ నాయకుల సమస్యలే కాకుండా ప్రజా సమస్యలు అన్నిటిని బీజేపీ జనతా వారధి జిల్లా కమిటీ సభ్యులు, బీజేపీ నాయకులు, కార్యకర్తలు పనిచేస్తారు అని అన్నారు. ముఖ్యంగా ఈరోజు మా రాష్ట్ర పార్టీ సూచన మేరకు రాష్ట్రవ్యాప్తంగా చెరువు మట్టి తవ్వకాలపై నిబంధనలు కచ్చితంగా అమలు చేయుట, గత పాలనలో జరిగిన అక్రమాలపై సమగ్ర విచారణ చేపట్టుట, రైతులకు మరియు కుమ్మరి వృత్తిదారులకు చెరువు మట్టిని ఉచితంగా అందించుట కొరకు జిల్లా కలెక్టర్ కి వినతి పత్రం అందించడం జరిగింది అన్నారు. ఈ కార్యక్రమం లో జిల్లా బీజేపీ అధ్యక్షులు సిరిపురం తేజేశ్వరరావు ,రాష్ట్ర కార్యవర్గ సభ్యురాలు సెవ్వనా ఉమామహేశ్వరి, జిల్లా ప్రధాన కార్యదర్శి, జనతా వారది కన్వీనర్ చింతు పాపారావు, జనతా వారది కో కన్వీనర్లు నారాయణాశెట్టి కల్పన శ్రీనివాస్ , ఎర్రగుంట్ల జగన్ మోహన్, కిసాన్ మోర్చా రాష్ట్ర కార్యదర్శి అన్నెపు ఉమామహేశ్వరరావు, జిల్లా ఉపాధ్యక్షులు బైరి అప్పారావు,రాష్ట్ర కౌలు రైతుల కన్వీనర్ జి వి నగరాలు, జిల్లా కిసాన్ మోర్చా అధ్యక్షుడు కిల్లి లక్ష్మణరావు, పూర్వ జిల్లా ఉపాధ్యక్షులు కొర్రాయి బాలకృష్ణ యాదవ్,టెక్కలి మండల అధ్యక్షుడు జర్జన రాంజీ, మోర్చాల నాయకులు ఎచ్చెర్ల నాగరాజు, జగన్మోహన్,మండల ప్రధాన కార్యదర్శి సింగిడి వాసు, తదితరులు పాల్గున్నారు.

# వైఎస్సార్సీపీ రాష్ట్ర కార్యాలయం ఆదేశాల మేరకు పెరిగిన డీజిల్,పెట్రోల్ ధరలకు నిరసనగా భారీ ర్యాలీ






**బనగానపల్లె :మే=18 ప్రజాజ్యోతి** బనగానపల్లె పట్టణం వైఎస్సార్సీపీ కార్యాలయం నుంచి మండల తహశీల్దార్ కార్యాలయం వరకు పెద్ద ఎత్తున నిరసన కార్యక్రమాన్ని చేపట్టిన బనగానపల్లె మాజీ ఎమ్మెల్యే కాటసాని రామిరెడ్డి పెరిగిన డీజల్,పెట్రోల్ కు నిరసనగా ఆటో ను తాళ్ళతో లాగి నిరసన తెలిపిన బనగానపల్లె మాజీ ఎమ్మెల్యే కాటసాని రామిరెడ్డి వైఎస్సార్సీపీ నాయకులు మండల తహశీల్దార్ కు వినతి పత్రాన్ని అందించి పిర్యాదు చేసిన మాజీ ఎమ్మెల్యే కాటసాని రామిరెడ్డి ,అవుకు మండల వైఎస్సార్సీపీ కన్వీనర్ కాటసాని తిరుపాల్ రెడ్డి అధికారంకోసం ఏ ఛార్జీలు పెంచమని హామీ ఇచ్చిన నాటి కూటమి ప్రభుత్వం అధికారం చెప్పిన కూటమి ప్రభుత్వం లో పెంచిన కరెంట్, డీజిల్,పెట్రోల్ ప్రజల పై కూటమి ప్రభుత్వం బాదుడే బాదుడే ప్రజల పక్షాన పెద్ద ఎత్తున వైఎస్సార్సీపీ పోరాటాలు చేస్తాం పాల్గొన్న జిల్లా యువజన అధ్యక్షుడు గుండం నాగేశ్వర్ రెడ్డి, వైఎస్సార్సీపీ నాయకులు చల్లా విక్రాంత్ రెడ్డి, గుండం నాగేశ్వర్ రెడ్డి,సిద్ధం రెడ్డి రామ్మోహన్ రెడ్డి,కునుకుంట్ల రామన్న,అంబటి రవిరెడ్డి, బండి బ్రహ్మానందరెడ్డి, సుబ్బు తల్లం, వాయునంద గౌడ్,సురా కిషోర్,మాజీ వార్డు మెంబర్ సురేష్,సన్నల జనార్ధన్ రెడ్డి, నీలి శ్రీనివాసులు,మాజీ సర్పంచ్ మోహన్,చినరాజుపాలెం తండా ఈశ్వర్ నాయక్, చిక్కెపల్లి ప్రసాద్ రెడ్డి,నందవరం తులసి రెడ్డి, కైప ప్రతాప్ రెడ్డి,చిక్కెపల్లి రామకృష్ణ రెడ్డి,గువ్వల రామకృష్ణారె డ్డి,కలుగొట్ల రాజేంద్రనాథ్ రెడ్డి,రాంభూపాల్ రెడ్డి,జస్వంత్ రెడ్డి, ధనకొండ నాగేశ్వర్ రెడ్డి, గుల్లదుర్తి సునీల్ కుమార్ రెడ్డి, మండల భాస్కర్ రెడ్డి,వేంకటేశ్వర రెడ్డి,మాజీ సర్పంచ్ మధు సూదన్ రెడ్డి,భీమిరెడ్డి ప్రతాప్ రెడ్డి,గుంజలపాడు రామసుబ్బా రెడ్డి, రేవనూరు హరినాథ్ రెడ్డి, జోళదొరాశి సుబ్బరాయుడు, భీమునిపాడు వీర రెడ్డి, కంపమల్ల వెంకటేశ్వర రెడ్డి,ఐఎ శేషిరెడ్డి వల్లంపాడు రామిరెడ్డి, టంగుటూరు వంగాల సురేష్ కుమార్ రెడ్డి,వైఎస్సార్సీపీ నాయకులు,కార్యకర్తలు పెద్దఎత్తున పాల్గోన్నారు

## సబ్ జైల్ ఆకస్మిక తనిఖీ చేసిన లీగల్ సెక్రెటరీ కె.హరిబాబు.





**ప్రజాజ్యోతిరిపోర్టర్ :-యం. నరేష్. పాతపట్నం** జిల్లా న్యాయ సర్వీసెస్ అథారిటీ సెక్రటరీ కే హరిబాబు సోమవారం పాతపట్నం సబ్ జైలును ఆకస్మికంగా సందర్శించారు.సబ్ జైల్ లో ఉన్న ఖైదీలతోనే నేరుగా మాట్లాడారు. న్యాయవాదులను పెట్టుకోలేని వారికి ప్రభుత్వం లీగల్ సర్వీసెస్ అథారిటీ ద్వారా అడ్వకేట్ ను ఇస్తామని తెలిపారు. న్యాయపరమైన సలహాల కోసం ప్రభుత్వ న్యాయవాదులను మన ప్రభుత్వం వారు కల్పిస్తారని, ఈ అవకాశాన్ని ఉపయోగించుకోవాలని సూచించారు. అనంతరం సబ్ జైలు లోని రికార్డులను పరిశీలించారు. ఖైదీల బ్యారక్ లను, వారి పరిసరాలను, వాష్ రూమ్లను, నిత్యవసరాలు భద్రపరిచే స్టోర్ రూములను దగ్గరుండి పరిశీలించి ఆరోగ్యవంతమైన పౌష్టికాహారాన్ని అందించే విధంగా ఉండాలని సబ్ జైలు సూపరిండెంట్ ఎం సన్యాసిరావు ను సూచించారు. ఆయనతోపాటు సబ్ జైల్ సూపర్ండెంట్ ఎం సన్యాసిరావు, లీగల్ అడ్వకేట్ జి పాల్గొన్న రావు, సిబ్బంది పాల్గొన్నారు.

## ఆరోగ్య సమస్యలతో బాధపడుతున్న తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు వెంకటరమణ. పుష్పానందములను పరామర్శించిన తెలుగుదేశం పార్టీ అరకు ఇంచార్జ్ దొర.



**అనంతగిరి మండలం. మే 18. ప్రజా జ్యోతి న్యూస్.రిపోర్టర్ శంకర్.** అల్లూరి సీతారామ రాజు జిల్లా. అనంతగిరి మండలం. కాశీపట్నం పంచాయతీ. కాశీపట్నం గ్రామానికి చెందిన సీనియర్ తెలుగుదేశం పార్టీ నాయకుడు పుష్పానందం. చిలకలగేడ్డ గ్రామపంచాయతీ పరిధి జిలుగులుపాడు గ్రామానికి చెందిన తెలుగుదేశం పార్టీ నాయకుడు వెంకటరమణ లుగత కొన్నినెలలుగా ఆరోగ్యసమస్యలతో బాధపడుతున్న నేపథ్యంలో తెలుగుదేశం పార్టీ అరకు ఇంచార్జ్ శివేరి దోన్నుదొర సోమవారం నాడు స్వయంగా కలిసి పరామర్శించారు. దొర వెంట అరకు పార్లమెంట్ ఉపాధ్యక్షు రవీంద్ర. అనంతగిరి మండల జనసేన పార్టీ అధ్యక్షుడు మురళి. అరకు నియోజకవర్గం తెలుగుదేశం పార్టీ యూత్ అధ్యక్షుడు సివేరిఅజయ్ దొర. అనంతగిరి మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడు భీమరాజు. మండల ఆర్గనైజింగ్ సెక్రటరీ గంగులు. మండల క్లస్టర్ ఇంచార్జ్ బిడ్డ మహేష్. పార్టీ నాయకుడు ఈశ్వరరావు. భీంపోలు పంచాయతీ మాజీ సర్పంచ్ శివ. చిలకలగేడ్డగ్రామ కమిటీ అధ్యక్షుడు పైడిరాజు. సీనియర్ నాయకుడు జమ్మన్న దొర. మండల ఐ.టీ.డీ.పీ సెక్రెటరీ పంచాల రాము. పార్టీ నాయకులు. కార్యకర్తలు పాల్గొన్నారు.

## పోలీస్ (పిజిఆర్ యస్)ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమానికి 114 ఫిర్యాదులు

**ఫిర్యాదులను స్వయంగా స్వీకరించి బాధితులకు చట్ట పరిధిలో న్యాయం చేస్తామని భరోసా**



**నంద్యాల:మే=18ప్రజాజ్యోతి** నంద్యాల జిల్లా పోలీస్ కార్యాలయంలో నేడు నిర్వహించిన (పిజిఆర్ యస్) ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమంలో జిల్లా ఎస్పీ శ్రీ సునీల్ షోరాణ్ ఐపిఎస్ అర్జీదారుల నుండి 114 ఫిర్యాదులను స్వయంగా స్వీకరించారు. ఈ కార్యక్రమానికి జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి వచ్చిన అర్జీదారులతో ఎస్పీ స్వయంగా మాట్లాడి వారి సమస్యలను క్షుణ్ణంగా తెలుసుకొని పూర్తిస్థాయిలో విచారణ జరిపి చట్ట పరిధిలో పరిష్కరించేందుకు కృషి చేస్తామని భరోసా కల్పించారు. అనంతరం చట్టపరిధిలో చట్టపరంగా ఉన్న సమస్యలను తక్షణమే పరిష్కరించాలని, ఫిర్యాదులపై నిర్లక్ష్యం వహించకుండా మరియు ఫిర్యాదులను పునరావడం కాకుండా నిర్ణీత గడువు లోపల పరిష్కారం చూపించాలని సంబంధిత అధికారులను ఆదేశించడం జరిగింది.

## రిటైర్డ్ ఎల్ఐసి ఏవో పరిగెల భాస్కర్ ను ఘనంగా సన్మానించిన దళిత క్రైస్తవులు



**మే 18 ( ప్రజా జ్యోతి నందవరం ప్రతినిధి )** నందవరం మండల పరిధిలో టి.సోమల గూడూరు గ్రామం నందు ఎల్ఐసి అడ్మినిస్ట్రేషన్ ఆఫీసర్ గా ఇటీవలే పదవి విరమణ పొందిన పరిగెల భాస్కర్ ను దళిత క్రైస్తవ యువకులు పెద్ద ఎత్తున ఆత్మీయ సన్మాన కార్యక్రమం ఏర్పాటు చేసి శాలువాలతో, పూలమాలలతో సత్కరించి ఘనంగా సన్మానించారు. అడ్వకేట్ పి.భోజరాజు అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిలుగా గ్రామ ఎం.బి.చర్చి పాస్టర్ రెవరెండ్ మిఖాయేల్ హాజరయ్యారు. అనంతరం జరిగిన సన్మాన సభలో డా.బి.ఆర్. అంబేద్కర్ భవన సాధన కమిటి చైర్మన్ కదిరికోట ఆదెన్న, ఎమ్మార్పీఎస్ రాష్ట్ర కార్యదర్శి జి. ఆనంద్ చైతన్య మాదిగ, ఏపీ ఎన్జీవోస్ జిల్లా వైస్ ప్రెసిడెంట్ యం.సురేష్ వరప్రసాద్, మాజీ మార్కెట్ యార్డ్ డైరెక్టర్ కొమ్మినేని భోజరాజు తదితరులు మాట్లాడారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఎల్ఐసి పాలసీదారులకు మెరుగైన సేవలు అందించిన పరిగెల భాస్కర్ సేవలను కొనియాడి ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు పరిగెల ప్రకాష్, బండారి కోర్నీలు, టి.సోమల గూడూరు గ్రామ పెద్దలు జయన్న, పెద్దయ్య, దినకర్, రూబేను, దేవరాజు, ఇమ్మానుయేలు, యువనాథ తదితరులు, సంఘ సభ్యులు, విశ్వాసులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## బద్దెన కళా పీఠం అధ్యక్షులు ను పరామర్శించిన : నల్లేరు



**గోపవరం మే 18 (ప్రజా జ్యోతి న్యూస్)** బద్వేల్ మండలము తిప్పనపల్లి గ్రామ వాస్తవ్యులు, బద్దెన కళా పీఠం అధ్యక్షులు గంగాసాని సాంబశివారెడ్డి కి మూడు రోజుల క్రితం చాపాడు సమీపంలో జరిగిన రోడ్డు ప్రమాదంలో గాయపడి, కడపలోని విద్యాసాగర్ రెడ్డి హాస్పిటల్లో చికిత్స పొందుతున్నారు. ఈ విషయం తెలుసుకున్న బద్వేల్ నియోజకవర్గ వైఎస్ఆర్సిపి అదనపు సమన్వయకర్త నల్లేరు విశ్వనాథ రెడ్డి ఆసుపత్రికి వెళ్లి గంగాసాని సాంబశివారెడ్డి ని పరామర్శించి, వారి ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా నల్లేరు విశ్వనాథ రెడ్డి మాట్లాడుతూ. గంగాసాని సాంబశివారెడ్డి త్వరగా కోలుకుని మళ్లీ తన దైనందిన కార్యక్రమాలలో చురుకుగా పాల్గొనాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో వైఎస్ఆర్సిపి ముఖ్య నాయకులు, తదితరులు పాల్గొనడం జరిగినది.

## మార్లమడికిలో 'పల్లె నిద్ర': సైబర్ నేరాలు, సామాజిక అంశాలపై ఎస్సై అవగాహన



**హోళగుంద,మే 18, ప్రజా జ్యోతి న్యూస్ -** మండల పరిధిలోని మార్లమడికి గ్రామంలో పోలీస్ శాఖ ఆధ్వర్యంలో 'పల్లె నిద్ర' కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామంలో ఏర్పాటు చేసిన గ్రామసభలో హోళగుంద సబ్ ఇన్స్పెక్టర్ (ఎస్సై) దిలీప్ కుమార్ గురజాల పాల్గొని, ప్రజలకు పలు కీలక అంశాలపై విస్తృత అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఎస్సై దిలీప్ కుమార్ గురజాల ప్రస్తుత డిజిటల్ యుగంలో పెరుగుతున్న సైబర్ నేరాల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని ఎస్సై సూచించారు. గుర్తుతెలియని వ్యక్తులకు ఓటీపీలు, బ్యాంక్ వివరాలు చెప్పకూడదని, నకిలీ ఐవీఆర్ఎస్ కాల్స్, మోసపూరిత లింకుల పట్ల జాగ్రత్తగా ఉండాలని వివరించారు. ఒకవేళ ఎవరైనా సైబర్ మోసానికి గురైతే, వెంటనే 1930 టోల్ ఫ్రీ నెంబర్కు ఫోన్ చేసి ఫిర్యాదు చేయాలని పిలుపునిచ్చారు. అదేవిధంగా బాల్య వివాహాలు చట్టరీత్యా నేరమని, ఆడపిల్లలను ఉన్నత చదువులు చదివించాలని కోరారు. వాహనాలు నడిపేటప్పుడు ప్రతి ఒక్కరూ ట్రాఫిక్ నిబంధనలు పాటించాలని, హెల్మెట్ ధరించడం ప్రాణ రక్షణని తెలిపారు. యువత మత్తు పదార్థాల (డ్రగ్స్, గంజాయి) బారిన పడి తమ బంగారు భవిష్యత్తును నాశనం చేసుకోవద్దని, వ్యసనాలకు దూరంగా ఉండాలని హెచ్చరించారు. గ్రామస్తుల సమస్యలను అడిగి తెలుసుకుంటూ, పోలీసు శాఖ ఎల్లప్పుడూ ప్రజల రక్షణ కోసం అందుబాటులో ఉంటుందని ఎస్సై భరోసా ఇచ్చారు. ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు, మహిళలు, యువకులు మరియు పోలీస్ సిబ్బంది పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## పర్యావరణ పరిరక్షణకు సరికొత్తఅడుగు ఎమ్మెల్యే ఎంజీ ఆర్.





**ప్రజాజ్యోతిరిపోర్టర్ :- యం.నరేష్.** పాతపట్నంలో ప్లాస్టిక్ రహిత విప్లవం షెడ్లో ఆధునిక మిషనరీని ప్రారంభించిన ఎమ్మెల్యే మామిడి గోవిందరావు స్వచ్ఛ పాతపట్నమే మన లక్ష్యం: ప్లాస్టిక్ వేస్ట్ సెగ్రిగేషన్ యూనిట్ ప్రారంభోత్సవంలో ఎమ్మెల్యే పిలుపు పర్యావరణ పరిరక్షణకు సరికొత్త అడుగు. ప్లాస్టిక్ రహిత సమాజం కోసం ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలి - ఎమ్మెల్యే మామిడి గోవిందరావు పాతపట్నం నియోజకవర్గ కేంద్రంలో గ్రామ పంచాయతీ పరిధిలోని ఘన వ్యర్థాల నిర్వహణ కేంద్రం షెడ్ వద్ద ప్లాస్టిక్ వ్యర్థాలను వేరు చేసే ఆధునిక మిషనరీని శాసనసభ్యులు మామిడి గోవిందరావు ప్రారంభించారు. ఈ సందర్భంగా మిషనరీ పనితీరును స్వయంగా పరిశీలించారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ "మన పాతపట్నం నియోజకవర్గాన్ని పచ్చదనం-పరిశుభ్రతకు కేరాఫ్ అడ్రస్గా మార్చడమే మన ప్రభుత్వ ముఖ్య లక్ష్యం. పర్యావరణానికి ఎంతో ముప్పుగా మారిన ప్లాస్టిక్ వ్యర్థాలను శాస్త్రీయ పద్ధతిలో నిర్మూలించేందుకు ఈ ఆధునిక మిషనరీ ఎంతగానో ఉపయోగపడుతుంది. ఈ యంత్రం ద్వారా ప్లాస్టిక్ వ్యర్థాలను సులభంగా వేరు చేసి, రీసైక్లింగ్కు పంపడం ద్వారా పంచాయతీకి అదనపు ఆదాయం సమకూరడమే కాకుండా, గ్రామంలో పారిశుధ్యం మెరుగుపడుతుంది. కేవలం ప్రభుత్వ సంకల్పం వల్లనే మార్పు రాదు; ప్రతి ఒక్కరూ తమ ఇళ్లలోనే తడి, పొడి వ్యర్థాలతో పాటు ప్లాస్టిక్ వ్యర్థాలను విడివిడిగా పంచాయతీ సిబ్బందికి అందించాలి. ప్లాస్టిక్ రహిత పాతపట్నం నిర్మాణంలో ప్రజలు, స్వచ్ఛంద సంస్థలు, అధికారులు సమన్వయంతో ముందుకెళ్లాలి. భవిష్యత్తు తరాలకు స్వచ్ఛమైన పర్యావరణాన్ని అందించేందుకు ఇటువంటి ఆధునిక సాంకేతిక పరిజ్ఞానాన్ని నియోజకవర్గ వ్యాప్తంగా మరిన్ని పంచాయతీల్లో విస్తరిస్తాం." ఈ కార్యక్రమంలో మండల అధికారులు,మండల నాయకులు,పారిశుధ్య సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

# హోళగుంద మండలంలో వైసీపీ పార్టీకి బిగ్ షాక్...!

## టిడిపి ఇంచార్జ్ వైకుంఠం జ్యోతి సమక్షంలో టిడిపి పార్టీలో చేరిన వైసీపీ నాయకులు





**హోళగుంద, మే 18, ప్రజా జ్యోతి న్యూస్–** నియోజకవర్గంలో తెలుగుదేశం పార్టీ వైపు ప్రజా ప్రభంజనం స్పష్టంగా కనిపిస్తోంది.రాష్ట్రాభివృద్ధి కేవలం నారా చంద్రబాబు నాయుడు నాయకత్వంతోనే సాధ్యమని నమ్ముతూ నియోజకవర్గంలో టీడీపీలోకి చేరికల పర్వం ఊపందుకుంది. సోమవారం హోళగుంద మండలంలోని సులువాయి గ్రామానికి చెందిన వైఎస్సార్సీపీ పార్టీకి చెందిన ముఖ్య నాయకులతో పాటు, దాదాపు 50 కుటుంబాలు వైసీపీ పార్టీకి గుడ్ బై చెప్పి తెలుగుదేశం పార్టీలో చేరాయి.సులువాయి గ్రామం నుండి భారీ సంఖ్యలో తరలివచ్చిన నాయకులకు, గ్రామస్తులకు వైకుంఠం జ్యోతి టిడిపి పార్టీ కండువాలు కప్పి పార్టీలోకి సాదరంగా ఆహ్వానించారు. ఈ సందర్భంగా తెదేపా ఇంచార్జ్ వైకుంఠం జ్యోతి మాట్లాడుతూ... టీడీపీ జాతీయ అధ్యక్షుడు నారా చంద్రబాబు నాయుడు దూరదృష్టితో కూడిన నాయకత్వంపై, అలాగే నియోజకవర్గంలో తాము నిరంతరం ప్రజాక్షేత్రంలో ఉంటూ చేస్తున్న శ్రమపై నమ్మకంతోనే ఇంతమంది పార్టీలో చేరుతున్నారని ఆనందం వ్యక్తం చేశారు.పార్టీ నమ్మి వచ్చిన ప్రతి ఒక్కరినీ కంటికి రెప్పలా కాపాడుకుంటామని,ఆలూరు నియోజకవర్గ సమగ్ర అభివృద్ధికి, ప్రజా సమస్యల పరిష్కారానికి మనమంతా ఒకే కుటుంబంగా కలిసికట్టుగా ముందుకు సాగుదాం అని వైకుంఠం జ్యోతి ఈ సందర్భంగా పిలుపునిచ్చారు.రాష్ట్రంలో టీడీపీ ప్రభుత్వంలోనే అన్ని వర్గాల ప్రజలకు న్యాయం జరుగుతుందని, నియోజకవర్గంలో వైకుంఠం జ్యోతి నాయకత్వంలో ప్రతి గ్రామంలోనూ పార్టీ బలపడుతోందని ఈ సందర్భంగా టీడీపీలో చేరిన నాయకులు అభిప్రాయపడ్డారు.సులువాయి గ్రామం నుండి వైఎస్సార్సీపీ ముఖ్య నేతలు టీడీపీ పార్టీలో చేరడంతో హోళగుంద మండలంలో వైసీపీ పార్టీకి గట్టి ఎదురుదెబ్బ తగిలినట్లయింది.ఈ భారీ చేరికల కార్యక్రమంతో ఆలూరు నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ శ్రేణుల్లో కొత్త ఉత్సాహం నెలకొంది. కార్యక్రమంలో మండల, గ్రామ స్థాయి టీడీపీ నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# ఆదివాసి రేలా ఉత్సవాలను జయప్రదం చేయాలని పిలుపు



**కూనవరం, మే 18 (ప్రజాజ్యోతి)** పోలవరం జిల్లా కూనవరం మండలం దుగుట్ట, కన్నాపురం గ్రామాలలో జరగనున్న ఆదివాసి రేలా ఉత్సవాలను విజయవంతం చేయాలని ఆదివాసి గిరిజన సంఘం నాయకులు పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా సంఘం జిల్లా నాయకుడు బాబు బోర్రయ్య మాట్లాడుతూ ఏజెన్సీ ప్రాంతంలో గతంలో తునికాకు సేకరణ రెండో పంటగా ఉండేదని, కానీ ప్రస్తుతం అది కనుమరుగైందని ఆవేదన వ్యక్తం చేశారు.అప్రభుత్వాలు తునికాకు టెండర్ల విషయంలో నిర్లక్ష్య ధోరణి ప్రదర్శిస్తున్నాయని ఆయన ఆరోపించారు. ఈ నెల మే 26న మొదటి టెండర్, జూన్ 10న చివరి టెండర్ పిలుపు జీవో విడుదల కావడం వల్ల ఇకపై ఏజెన్సీ ప్రాంతాల్లో తునికాకు సేకరణ ఉండదనే విషయం స్పష్టమైందన్నారు. యూపీఏ ప్రభుత్వ కాలంలో వామపక్ష ఎంపీల పోరాటంతో ఉపాధి హామీ చట్టం అమలులోకి వచ్చిందని గుర్తుచేసిన ఆయన, గతంలో గడపారాలు, టెంట్లు, మజ్జిగ, మెడికల్ కిట్లు వంటి సౌకర్యాలు అందించడంతో పాటు సమ్మర్ అలవెన్సులు కూడా ఇచ్చేవారని చెప్పారు. అయితే ప్రస్తుతం అవి ఇవ్వకపోగా పని భారం పెరిగిందని, వేతనాలు మాత్రం పెరగలేదని ఉపాధి హామీ కూలీలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారని తెలిపారు. రెండు పూటల ఫేస్ ఆఫ్ కారణంగా ఎండలో రోజంతా పనిచేయాల్సిన పరిస్థితి ఏర్పడిందన్నారు. ఆదివాసుల హక్కులు, చట్టాలు ప్రభుత్వాలు అమలు చేయాలంటే అందరూ ఏకమై మే 24, 25, 26 తేదీలలో జరగనున్న మూడు రోజుల రేలా ఉత్సవాలను విజయవంతం చేయాలని సంఘం పిలుపునిచ్చింది. ఈ సమావేశంలో గిరిజన సంఘం నాయకులు మాడెం బాబురావు, వ్యవసాయ కార్మిక సంఘం నాయకులు మేకల నాగేశ్వరరావు, గ్రామస్తులు సోందే దాసు, సోందే వినోద్, కనితి బాలరాజు, కనితి చంద్రమ్మ, సోందే రాములమ్మ, సాందే గాంధీ, కన్నాపురం గ్రామస్తులు కనుముల దేవ, మూయ కుడియం తదితరులు పాల్గొన్నారు.

# ప్రపంచ రక్తపోటు దినోత్సవం

**వైద్యాధికారి: డాక్టర్ ముఖేష్:**




**నంద్యాల( శిరివెళ్ల)ప్రజాజ్యోతి** ఆళ్లగడ్డ నియోజకవర్గంలోని శిరివెళ్ల మండలంలో సోమవారం నాడు స్థానిక ఆసుపత్రి నందు డాక్టర్ ముఖేష్ ఆరోగ్య సిబ్బందికి గ్రామ ప్రజలకు ప్రపంచ రక్తపోటు దినోత్సవం సందర్భంగా అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రస్తుత ఆధునిక కాలంలో మారుతున్న జీవనశైలి మానసిక ఒత్తిడి కారణంగా మానవాళిని పీడిస్తున్న ప్రధాన ఆరోగ్య సమస్యల లో రక్తపోటు లేదా బిపి మొదటి వరుసలో ఉంటుందని తెలిపారు. దీనిపై అవగాహన కల్పించడానికి ప్రతి సంవత్సరము మే 17వ తేదీన ప్రపంచ రక్తపోటు దినం నిర్వహిస్తామని గుండె శరీరము అంతటా రక్తాన్ని పంప్ చేసేటప్పుడు రక్తనాళాల గోడల పై పడే ఒత్తిడిని రక్తపోటు అంటామని ఆరోగ్యకరమైన వ్యక్తిలో రక్తపోటు 120/80 ఉంటుందని తెలిపారు. పై రీడింగ్ 140 దాటిన లేదా కింది రీడింగ్ 90 దాటిన దానిని రక్త పోటుగా పరిగణిస్తామని తెలిపారు.అధిక రక్త పోటును వైద్యులు సైలెంట్ కిల్లర్ లేదా నిశ్శబ్ద హంతకుడు అని పిలుస్తారని ఎందుకంటే చాలా మందిలో బిపి తీవ్రస్థాయికి చేరేవరకు ఎలాంటి స్పష్టమైన లక్షణాలు కనిపించని తెలిపారు లోపల మాత్రం ఇది గుండె మెదడు, కిడ్నీలు, కళ్ళు లాంటి ముఖ్యమైన అవయవాలను తీవ్రంగా దెబ్బతిస్తుంది అని తెలిపారు.సరైన సమయంలో గుర్తించకపోతే గుండెపోటు లేదా పక్షవాతం వచ్చే ప్రమాదం ఉందని తెలిపారు .రక్త పోటు ప్రధాన కారణాలు ఆహారంలో ఉప్పు ఎక్కువగా తీసుకోవడం జంక్ ఫుడ్స్ ప్రాసెస్ చేసిన ఆహారం తినడం శారీరక శ్రమ లేకపోవడం రోజంతా కూర్చొని పనిచేయడం వ్యాయామం చేయకపోవడం వల్ల ఊబకాయం పెరిగి బిపి వస్తుందని మానసిక ఒత్తిడి ఉద్యోగ వ్యక్తిగత జీవితాల్లో పెరిగిపోతున్న విపరీతమైన ఒత్తిడి వలన కూడా బీపీ సంభవించవచ్చు అని తెలిపారు ధూమపానం మద్యపానం అలవాటు రక్తనాళాలను బలహీన పరుస్తాయని తెలిపారు ఈ దినం ముఖ్య ఉద్దేశం ప్రజలు రక్తపోటును క్రమబద్ధంగా తనిఖీ చేసుకొనేలా ప్రోత్సహించడమని తెలిపారు. ఉప్పు తగ్గించడం సమతుల ఆహారం తీసుకోవడం పొటాషియం ఎక్కువగా ఉండే అరటిపళ్ళు బిపిని నియంత్రించడంలో సహాయపడతాయని తెలిపారు. శరీర బరువు ఎత్తు తగినట్లు ఉండేట్లు చూసుకోవాలని తెలిపారు ఒత్తిడి నివారణకు ధ్యానము ప్రాణాయామము మేలన్నారు. తగినంత నిద్ర మానసిక ఒత్తిడిని తగ్గించుకోవాలని తెలిపారు.రక్తపోటు ఒకసారి వస్తే పూర్తిగా నయం కాకపోవచ్చు అని మన జీవనశైలిలో చిన్న చిన్న మార్పులు చేసుకోవడం ద్వారా మరియు వైద్యుల సలహా మేరకు క్రమం తప్పకుండా మందులు వాడడం వలన దీనిని పూర్తిగా అదుపులో ఉంచుకోవచ్చు అని తెలిపారు ప్రతి ఒక్కరు 30 ఏళ్లు దాటిన తర్వాత కనీసం ఒకసారైనా బీపీ పరీక్ష చేయించుకోవాలని తెలిపారు.ప్రపంచ రక్తపోటు దినం సందర్భంగ మన ఆరోగ్యం పట్ల అవగాహన పెంచుకుంటూ ఆరోగ్యకరమైన సమాజ నిర్మాణానికి తోడ్పడదామని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో సిహెచ్ఓ రామ్మోహన్ రెడ్డి సబ్ యూనిట్ అధికారి వెంకటేశ్వర్ రెడ్డి మౌలాలి పిహెచ్ఎన్ సరస్వతి సూపర్వైజర్ రవికిషోర్ ఎమ్ ఎల్ హెచ్ పి సౌజన్య బాలనాగమ్మ ఆశా కార్యకర్తలు ప్రజలు పాల్గొన్నారు

## ప్రైవేట్ టీచర్లను బోధనకు పెట్టారా.. అడ్మిషన్ల కోసం వీధుల్లో తిరగడానికి పెట్టారా..

**ఎస్ఎఫ్ఐ మండల్ కార్యదర్శి లతీఫ్**



**నంద్యాల( ఆళ్లగడ్డ)దప్రజాజ్యోతి ఆళ్లగడ్డ:**కార్పొరేట్ ప్రైవేట్ విద్యాసంస్థలు విద్యను పూర్తిగా వ్యాపారంగా మార్చి ఉపాధ్యాయులను బానిసల్లా ఉపయోగిస్తున్నాయని ఎస్ఎఫ్ఐ మండల్ కార్యదర్శి లతీఫ్ తీవ్రంగా ఖండించారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, విద్యార్థులకు పాఠాలు చెప్పా ల్సిన టీచర్లను అడ్మిషన్లు, ఫీజులు, టార్గెట్ల కోసం ఇంటింటికీ తిప్పడం దారుణమన్నారు. టీచర్లు చదువు చెప్పాలా..? లేక అడ్మిషన్ల కోసం ప్రచారం చేయాలా..? అని ప్రశ్నించారు. కొన్ని కార్పొరేట్ ప్రైవేట్ పాఠశాలలు, కళాశాలలు టీచర్లకు నెలకు ఇన్ని అడ్మిషన్లు తేవాలంటూ టార్గెట్లు విధిస్తూ, పూర్తి చేయకపోతే జీతాలు నిలిపివేయడం, ఉద్యోగాల నుంచి తొలగిస్తామని బెదిరించడం అత్యంత దౌర్జన్యమన్నారు. ఉదయం నుంచి రాత్రి వరకు పనిచేయించి కనీస గౌరవం కూడా ఇవ్వకపోవడం అమానుషమన్నారు. తల్లిదండ్రుల నుంచి లక్షల రూపాయలు ఫీజుల పేరుతో దోచుకుంటూ, మరోవైపు టీచర్లను మానసికంగా చిత్రహింసలకు గురిచేస్తున్నా రని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఇవన్నీ కళ్లముందు జరుగుతున్నా విద్యాశాఖ అధికారులు ప్రేక్షకపాత్ర వహించడం సిగ్గుచేటన్నారు. యాజమాన్యాలతో కుమ్మక్కై టీచర్ల సమస్యలను పట్టించుకోకుండా వ్యవహరించడం బాధాకరమ న్నారు. వెంటనే ప్రభుత్వం, విద్యాశాఖ అధికారులు స్పందించి ప్రైవేట్ విద్యాసంస్థల దోపిడీపై కఠిన చర్యలు తీసుకోకపోతే ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో జిల్లా వ్యాప్తంగా ఆందోళనలు, ముట్టడులు నిర్వహిస్తామని హెచ్చరించారు.

## రక్తపోటు నియంత్రణతో ఆరోగ్యకరమైన జీవితం



**ప్రజా జ్యోతి, చెన్నూరు, మే 18** ప్రతి ఒక్కరూ రక్త పోటు నియంత్రించుకున్నట్లయితే ఆరోగ్యకరమైన, ఆనందమైన జీవితాన్ని పొందవచ్చు పిహెచ్ డాక్టర్ డాక్టర్ వినయ్ కుమార్ రెడ్డి అన్నారు. సోమవారం ప్రపంచ రక్తపోటు దినోత్సవం సందర్భంగా స్థానిక పోలీస్ స్టేషన్లో సి ఐ సిహెచ్ . చాంద్ భాషా ఆధ్వర్యంలో డిపి షుగర్ ,పరీక్షలు నిర్వహించి చికిత్స అందించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఈనెల 17 నుంచి 23 వరకు అన్ని ప్రభుత్వ కార్యాలయం అధికారులకు సిబ్బందికి బీపీ షుగర్ పరీక్షలు వారికి చికిత్స నిర్వహించడం జరుగుతుందని అన్నారు. స్థానిక పోలీస్ స్టేషన్ నందు వైద్య పరీక్షలు నిర్వహించడం జరిగిందని వారన్నారు. ప్రతి ఒక్కరూ ఆరోగ్యకరమైన ఆహారం తీసుకోవడంతో పాటు మంచి అలవాట్లు, ఒత్తిడి లేని జీవితాన్ని పొందవచ్చు అని అన్నారు క్రమం తప్పకుండా రక్తపోటు నియంత్రించుకోవాలని, మీ ఆరోగ్యం మీ చేతిలో ఉందని అన్నారు. రక్తపోటు నిశ్శబ్ద శత్రువు అని కలిసికట్టుగా ఎదుర్కోవాల్సిన అవసరం ఉందని అన్నారు ఈ కార్యక్రమంలో వైద్య సిబ్బంది పాల్గొన్నారు

## కూనవరంలో 'స్వచ్ఛ ఆంధ్ర పరిశుభ్రమైన ఆంధ్రప్రదేశ్' కార్యక్రమం



**కూనవరం, మే 18 (ప్రజాజ్యోతి):** కూనవరం పంచాయతీలో రాష్ట్ర ప్రభుత్వం మరియు స్వచ్ఛ ఆంధ్ర కార్పొరేషన్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న "స్వచ్ఛ ఆంధ్ర -- పరిశుభ్రమైన ఆంధ్రప్రదేశ్" సమగ్ర పారిశుద్ధ్య కార్యక్రమం సోమవారం నిర్వహించారు. ఈ కార్యక్రమం ద్వారా పర్యావరణ పరిరక్షణ, వ్యర్థాల నిర్వహణ, పరిశుభ్రత జీవన ప్రమాణాలను మెరుగుపరచడం లక్ష్యంగా స్వచ్ఛ రథం ప్రతి సోమవారం గ్రామంలో ఇంటింటికి చేరుకుంటోంది. ఇంటింటి నుంచి ప్లాస్టిక్, కాగితాలు, స్క్రాప్ వంటి గృహ వ్యర్థాలను సేకరించి, వాటి బదులుగా ప్రజలకు నిత్యావసర కిరాణా సరుకులు అందజేయడం జరుగుతోంది. గ్రామ ప్రజల్లో పరిశుభ్రతపై అవగాహన పెంచడం, వ్యర్థాలను సరైన విధంగా నిర్వహించడం ఈ కార్యక్రమం ప్రధాన ఉద్దేశం.ఈ స్వచ్ఛ రథం కార్యక్రమాన్ని ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ప్రవేశపెట్టారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ ఎంపీడీవో జగన్నాథం,కూనవరం మండల అధ్యక్షులు ఎడవల్లి భాస్కరరావు, ఉపాధ్యక్షులు చెలికాని ఉమా, గ్రామ శాఖ అధ్యక్షులు ఎచ్చు రవి తదితరులు పాల్గొన్నారు.

## స్థానిక సంస్థల ఎన్నికల్లో పార్టీ గెలుపే లక్షంగా పని చేయాలి



**కోవెలకుంట్ల:=18 ప్రజాజ్యోతి** కోవెలకుంట్ల మండలం పదాధికారుల సమావేశం మండల అధ్యక్షుడు లోకేశ్వర రెడ్డి అధ్యక్షతన జిల్లా అధ్యక్షుడు అభిరుచి మధు ముఖ్య అతిథిగా మండలంలో పార్టీ పని తీరు, పార్టీ నిర్మాణం, బలోపేతం గురించి స్థానిక సంస్థల ఎన్నికల్లో పార్టీ గెలుపే లక్ష్యంగా పని చేయాలని సూచించారు.ఈకార్యక్రమంలో బిజేపి అబిమానులు నాయకులు కర్యకర్తలు పాల్గోన్నారు

## పెరిగిన డీజల్ పెట్రోల్ ధరల నిరసనగా భారీ ర్యాలీ





**నంద్యాల (ఆళ్లగడ్డ) ప్రజాజ్యోతి :మే=18** వైఎస్ఆర్సిపి అధ్యక్షులు శ్రీ వైయస్ జగన్మోహన్ రెడ్డి గారి ఆదేశాల మేరకు " రాష్ట్రంలో పెరిగినటువంటి పెట్రోల్ డీజిల్ ధరల పెంపును" నిరసిస్తూ ఆళ్లగడ్డ పట్టణంలో వైఎస్ఆర్సిపి నాయకులు మరియు కార్యకర్తలతో ర్యాలీ నిర్వహించి అనంతరం ఆళ్లగడ్డ తహసీల్దార్ వారికి వినతి పత్రం అందజేసిన మాజీ శాసనసభ్యులు శ్రీ గంగుల బిజేంద్రారెడ్డి ఈ కార్యక్రమంలో వైసీపీ నాయకులు కార్యకర్తలు వైఎస్ఆర్ అబిమానులు పాల్గోన్నారు

## కర్నూలు. ఆదోనిలో సురేష్ కిడ్నాప్

**నంద్యాల:(ఆదోని )మే=18ప్రజాజ్యోతి**అప్పు చెల్లించలేదని, సురేష్‌ను కిడ్నాప్ చేసిన వ్యాపారి కుబేరనాథ్ ఫోన్ లొకేషన్ ఆధారంగా, సురేష్‌ను రక్షించిన పోలీసులు వ్యాపారి కుబేరనాథ్‌తో పాటు, మరొకరిని అరెస్ట్ చేసిన పోలీసులు

## తాడిపత్రి పట్టణ పార్టీ సమితి ఆధ్వర్యంలో మోడీ ప్రభుత్వం పెంచిన పెట్రోల్, డీజిల్, సిఎన్జి గ్యాస్ ధరల పెంపును ఉపాసంహరించుకోవాలని పుట్లూరు రోడ్ సర్కిల్ లో ఆటో తాళ్లతో లాగి నీరసతెలిపారు



**నంద్యాల:మే=18 ప్రజాజ్యోతి** తాడిపత్రి సిపిఐ నాయకులు, రంగయ్య, పట్టణ కార్యదర్శి చిరంజీవి యాదవ్ మాట్లాడుతూ! కేంద్రంలోని నరేంద్ర మోడీ ప్రభుత్వం పెట్రోల్, డీజిల్, సిఎన్జి గ్యాస్ ధరలను పెంచడాన్ని సిపిఐ పార్టీ గా తీవ్రంగా ఎతిరేకిస్తూ తక్షణమే పెంచిన ధరలను ఉపసంహరించాలని డిమాండ్చేస్తున్నాం.పెట్రోల్ పై రూ.3.29, డీజిల్ పై రూ.3.14, కిలో సిఎన్జి గ్యాస్ పై రూ.2 లు పెంచుతూ, తక్షణమే అమల్లోకి వచ్చేలా ప్రకటించింది. ఇటీవల కాలంలో లేని విధంగా ఈ ధరలను విపరీతంగా పెంచింది. 5 రాష్ట్రాల ఎన్నికల అనంతరం పెట్రోల్, డీజిల్, సిఎన్జి గ్యాస్ ధరల భారం ప్రజలపై మోపటం దుర్మార్గం. నిన్నటిదాకా సోషల్ మీడియాలో బిజెపి కార్యకర్తలు "ఇతర దేశాల్లో డీజిల్ పెట్రోల్ ధరలు పెంచుతూ ఉంటే, భారతదేశంలో నరేంద్ర మోడీ పెంచకుండా పరిపాలిస్తున్నారంటూ" మోడీ ఫోటోలతో ఊకదంపుడు ప్రచారం చేశారు. కానీ ఇప్పుడు ఆయా రేట్లను విపరీతంగా పెంచి ప్రజల నడ్డి విరిచారు. 5 రాష్ట్రాల అసెంబ్లీ ఎన్నికల ప్రక్రియ ముగిసిన వెంటనే దేశంలో మోడీ సర్కార్ కచ్చితంగా పెట్రోల్, డీజిల్, గ్యాస్ ధరల భారాలను ప్రజలపై మోపుతుందని సిపిఐతో సహా ప్రతిపక్ష పార్టీలన్నీ ముందే చెప్పాయి. నరేంద్ర మోడీ ప్రభుత్వం అనుసరిస్తున్న ఆర్థిక, విదేశాంగ విధానాల ఫలితంగా ప్రజలపై భారాలు పడుతున్నాయి. అమెరికా అధ్యక్షుడు ట్రంప్ తీసుకునే అనాలోచిత నిర్ణయాలకు మోడీ లొంగిపోయారు. ట్రంప్ ఆదేశాలను పాటిస్తూ భారతదేశ ప్రతిష్టను మంటగలిపారు. ఇరాన్, రష్యాల వద్దనుండి ఆయిల్ కొనొద్దంటూ ట్రంప్ చేసిన ఒత్తిళ్లకు తలొగ్గి ఆయిల్ కొనటం మానేశారు. ఒకవైపు ఆయిల్ కొరత ఉండగా, మరోవైపు ధరలను విపరీతంగా పెంచి ప్రజలపై భారం మోపారు. నరేంద్ర మోడీ ప్రభుత్వ అనాలోచిత చర్యలను తీవ్రంగా ఖండిస్తున్నాం. ప్రజలు, ప్రజాతంత్ర వాదులంతా మోడీ ప్రభుత్వ చర్యలను పెద్ద ఎత్తున ఖండించాలని కోరుతున్నాం. దేశ ప్రజలంతా పెట్రోల్, డీజిల్, సిఎన్జి గ్యాస్ ధరల పెంపుపై ఎక్కడికక్కడ నిరసన తెలపాలని సీపీఐ పార్టీ తరుపున కోర్చునంపాల్గొనవారు.టౌన్ సహాయ కార్యదర్శి శ్రీరాములు,మండల కార్యదర్శి నగరంగాయ్య.రతన్మయ.రమణ సీనా .రంగస్వామి అబ్రహాం .నాయక్ .నారాయణరెడ్డి .వీరనారాయణ బాబయ్య.గంగరాజు తదితరులు పాల్గొన్నారు

Printed by Sree Seshasai Enterprises Published by Vaddi Srinivas Reddy on behalf of Sai Krishna Publications, printed at # 3-88, Chandra Theater, Main Road, Gosala, Krishna District - 521151 Andhra Pradesh and published at D.No. 6-121, 1st Floor, Sphurthy Building, Gosala Village, Urdu School Street, Vijayawada, Krishna District-521151 Andhra Pradesh. Editor Vaddi Srinivas Reddy- 94402 31967 . PRGI No. APTEL/26/A0119,